
# ఆంధ్రసచిత్రవారపత్రిక

21-5-76
60 పైసలు



# మీ ఇల్లు కలకాలం ఉండాలి. కె.సి.పి. సిమెంటుతో దృఢంగా నిర్మించండి.



ఇల్లు కట్టేటప్పుడు ఏమరుపాటు కూడదు.
నాణ్యతకు, దృఢత్వానికి పేరొందిన కె.సి.పి.
సిమెంటునే వాడండి.

బొగ్గు, బూడిద, తదితర మిశ్రమము
లేమీ లేవు. కడు నాణ్యమైన మంచి పోర్టులండ్
సిమెంటు. కంటికింపైన రంగు.

గమనించండి KCP నాణ్యతకు మారు పేరు.

కె.సి.పి. సిమెంటు–దేశ సౌభాగ్యానికి దేవాలయాలను (ఇరిగేషన్, పవర్ ప్రాజెక్టులు) నిర్మిస్తోంది.

తయారీ:
రామకృష్ణా సిమెంట్స్, మాచెర్ల

## కె.సి.పి. లిమిటెడ్,

సిమెంట్ సేల్స్ డివిజన్,
38, మౌంట్ రోడ్డు,
మద్రాసు-600 006.

SISTA'S KCP-1/76 TEL

మీ అభిమాన 'నవల'కు అపురూప చిత్ర కల్పన!





సురేష్ మూవీస్

# సెక్రటరీ


ఈస్ట్‌మన్ కలర్

నిర్మాత: డి. రామానాయుడు దర్శకత్వం: కె. ఎస్. ప్రకాశరావు

ఆంధ్ర: నవయుగ సీడెడ్: చక్రవర్తి పిక్చర్స్ నైజాం: విజయా సురేష్ పిక్చర్స్

NVKR

లోకం పోకడ – మోహన్




**ఆంధ్రసచిత్రవారపత్రిక**

వ్యవస్థాపకులు .
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938–1972]

శుక్రవారం : 21–5–'76
నలనామ సం. వైశాఖ బ. అష్టమి
సంపుటము . 69 సంచిక 37

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

★

సంవత్సరచందా – రు. 33–80
ఆరుమాసాల చందా – రు. 16–90
విడి ప్రతి వెల 60 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ–520003.

## విషయ సూచిక

పరీక్షకు నిలిచిందే
ప్రేమ

పోటీలో గెలిచిందే
భామ








యం.యస్.రెడ్డి సమర్పించు

సుందరం మూవీస్



ఈస్ట్‌మన్ కలర్

రచన: మల్లెమాల * నిర్మాత: మోహన్ రెడ్డి * దర్శకత్వం: కె.యస్.ఆర్.దాస్

# ఉత్తరాలు

## అట్టమీద బొమ్మ

పద్మశ్రీ నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు ముఖచిత్రంతో వెలువడిన ఈవారం (30 4.46) పత్రిక మనోహరంగా ఉంది. సామాన్యుని పణుగు టులో తరాలు : అంతరాలు చాల బాగుంది. సినిమా విశేషాలలో శ్రీనివాస్‌గారు త్రిమూర్తి ప్రొడక్షన్స్‌వారి చిత్రంయొక్క రెండవ షెడ్యూలు షూటింగు ఏప్రిల్ 17 నుండి 13 రోజులపాటు జరిగిందని వ్రాశారు. అసలు పత్రిక 20 తారీఖునకే వచ్చింది.

ఎస్. ఎస్. శాస్త్రి, (సామర్లకోట.)

## నో టీ సు లు

30-4-76 సంచికలో నా కథ 'నోటీసులు'పై శాఖా కేశవరావు (చీపురుపల్లి) గారి విమర్శ చదివాను విమర్శ సహేతుకంగానే కని పించినప్పటికి అర్థం చేసుకోటంలో ఒక్క అడుగు వెనకనున్నారేమోననిపిస్తోంది. రెండు మూగ జీవాలు తమ బిడ్డ తమలా 'మూగ' కాదని తెలుసుకున్నపుడు అనుక్షణం తమ జీవితశాపాన్ని, గుర్తుకు తెచ్చుకుని వ్యధ చెందేవారు పొందే ఆనందం, ఎడారిలో జలపాతంలా విరజిమ్మదూ ? దాన్నెలా ప్రకటించటం ? 'నోటీసులు' చాలా చిన్నకథ, బాబు ఉయ్యాల్లో ఆడుకుంటూ ఏవో మాటలు అన్నాడని, వాటిని పెదాల కదలికద్వారా తమణ అత్త అని అర్థంచేసుకుని కేకలు వేశా ఐని, ఏదో పనిమీద వచ్చిన సుభాషిణికి అక్కడ జరుగుతున్న సంఘటనను రమణ సైగలద్వారా తెలుసుకుని ఆనందభాష్పాలు రాల్చిందనీ, ఏవేవో రాయవచ్చు. అలా రాయటంవల్ల వాస్తవికతకన్నా సాగదీసటమే అవుతుంది. అది కేవలం ఆ చిన్న కథ 'ముగింపు' మాత్రమే.

కె. వి. యల్. నరసింహశాస్త్రి (రచయిత)
(విస్సన్న పేట)

## యువతరం

"మంచి సినిమాలు రావాలి" అని "నేటి సినిమాలు కుటుంబంతో చూడలేము" అని యువతరం శీర్షికలో అందరూ మాటలు చెప్పు తున్నారు కాని చేతలలో చూపుటలేదు. అని ప్రతాప్‌కుమారుగారు 16.4.76వ తేది పత్రికలో తెలియజేశారు. అయితే యువతరం శీర్షికలోని వారినందరిని కలుసుకుని వారు చేతలలో చూపు తున్నారో లేదో ఆయన తెలుసుకొంటున్నారా? ఇలా యువతరం శీర్షికలోని వారిని అలా కించపరచుట అంత సమంజసంగాదేమో. కొంచెం ఆలోచించండి

మద్దాలి రమేష్‌బాబు (బి. ఏ.) గుడివాడ ●



# కాకి శకునం

సి. వి. రమణి

***రంగనాథం నిద్రలేస్తున్నప్పుడే కాకి అరిచిందో, కాకి అరుపు వినే రంగనాథం కళ్ళు తెరిచాడో ఖచ్చితంగా అంచనావేసి చెప్పటం కష్టంగాని, మొత్తానికి ఆ రెండూ ఇంచుమించుగా ఒకే సమయంలో జరిగాయనుకోటం సమంజసం అదేదో కాకతాళీయం అంటారే అట్లాగే.***

లేచీ లేవటంలోనే ఈ పీడ ఎక్కడిదిరా అని డీలా పడిపోయి, తెప్పరిల్లి తేరుకొన్న రంగనాథానికి, ఆ కాకిమీద చెప్పరాని కసి పుట్టుకొచ్చింది. చేతికందిన మట్టిబెడ్డను బలమంతా చేర్చి దానిమీదకు విసిరాడు. ఆ కొమ్మ నుండి ఈ కొమ్మకు, ఈ కొమ్మ నుండి ఆ కొమ్మకు ఎగురుతూ గొంతు చించుకొంటూ అక్కడక్కడే తారట్లాడింది గాని, ఆ చెట్టును మాత్రం వదలిపోలేదా కాకి, రంగనాథానికి చిర్రెత్తుకొచ్చింది అంతకు మించిన జుగుప్స, అసహ్యంతో కంపించిపోయాడు మంచంమీద నుండి లేచి గడపకు [illegible] తీసికొని, గురిజూసి ఆ పిట్టమీద విసిరాడు. అంత ఊపు గాయి అది [illegible] తగిలి [illegible] తిరి గొచ్చి రంగనాథం నెత్తికి తగిలింది 'అబ్బా' అని ముద్దిగ [illegible] తడిమి చూసు కున్నాడు [illegible] వెలికంటలేదు గాని, [illegible] 'లంగుళంమేర పొంగు [illegible]. ఎదురింటి డాబా మీదను చేరిన పిల్లలు, రంగనాథం శ్రద్ధతో కాకితో [illegible] చూస్తున్నట్లుగా భావించి చప్పట్లు కొట్టారు ముగముగాడిపోయాడు రంగనాథం. ఆ సందులో ప్రక్క చెట్టు మీదను చేరిన ఆ కాకి ఇంకా గొంతు చించు కొంటూనే ఉంది [illegible]. దానిమీదకు కర్ర విసురుదామని [illegible]లో రంగనాథం ఊగి పోయాడుగాని ఎదురింటిమీది పిల్లలు ఆట పట్టిస్తారేమోనని ఆగిపోయాడు. ఆ కాకి చేతికందితే దాని ఈకలు పుసపుస విరచేసే వాడే. ఆ కాకి [illegible] ఏకంగా ఛీత్కరించి లోనికెళ్ళాడు [illegible].

పోయినేడాది ఇదే విధంగా తాను నిద్ర లేస్తుంటేనే గొంతు చించుకొంటూ గోడవ చేసింది కాకి, 'ఉష్' అంటూ దాన్ని తరిమే వాడు మరికాసేపటికి పురిటికంటూ దిగిన రెండో కూతురు కాళింది పుట్టింట్లోనే వుండిపోయింది. ఇప్పుడు మళ్లీ లేస్తుంటేనే కాకిగోల...! ఏం ఘోరం జరుగుతుందోనని క్షణకాలం కంపించి పోయాడు. రంగనాథం ఉలుకు పలుకులేకుండా కాలకృత్యాలు నెర వేర్చాడు. ఏ చప్పుడైనా, ఎవరు మాట్లాడినా కదలబారిపోయాడు.

"కాఫీ తీసుకోనాన్నా."

కొరకొరలాడుతూ చూశాడు కూతురు వైపు రంగనాథం.

"అక్కడ పెట్టివెళ్లు" అరిచినట్లే అన్నాడు రంగనాథం. అయోమయంగా తండ్రివైపు చూసి వెనుదిరిగింది కాళింది ధుమ ధుమ లాడుతూనే భోజనం ముగించాడు. ఆఫీసుకు బయలుదేరబోతుంటే "ఇదిగో మిమ్మల్నే" అంటూ గడపదాకా వచ్చింది భార్య శాంతమ్మ.

"ఇప్పుడేం చెప్పకు" కసురుకొంటూ కదిలిపోయాడు రంగనాథం.

"ఈ మనిషెప్పుడూ ఇంతే" నిట్టూరుస్తూ వుండిపోయింది శాంతమ్మ.

రోడ్డుమీద నడుస్తుంటే జనమంతా కాకులు బారుల్లానే కన్పించారు రంగనాథానికి. వాళ్ల మాటలన్నీ కాకుల కూతల్లాగానే విన్పించాయి. కుతకుత లాడిపోయాడు రంగనాథం.

వరహాలును జూసిన రంగనాథం పైప్రాణాలు పైనే పోయాయి. ఆ వున్న కొద్ది ప్రాణాలైనా జారిపోకుండా కాపాడుకోవాలని కావిర్లాడి పోయాడు. సాధ్యమైనంత వరకూ వరహాలు దృష్టినుండి తప్పించుకోవాలని ప్రాకులాడిపోతూ ప్రక్కనేవున్న టీ కొట్టులోకి దూరబడ్డాడు రంగనాథం. ఉదయమే భోంచేసి టీ త్రాగటం అలవాటు లేక పోగా, అట్లా త్రాగేవాళ్లని కొరకొర జూసే రంగనాథానికి, టీకి ఆర్డరివ్వక తప్పిందిగాదు. ఆ వచ్చిన టీని గటుకు గటుకుమంటూ లాగకా తప్పిందిగాదు.

"ఏమయ్యా రంగనాథం. పొద్దున్నే టీ పట్టిస్తున్నావ్, మెతుకు మింగుడు పడ లేదా యేంటి ?" వెనుగ్గా భుజంమీద చేయి వేసి పరామర్శించాడు వరహాలు.

రంగనాథానికి, గుటక వేసే టీ కొర మాలింది. కడుపులోకి జారింది తిరిగి పైకి తన్నుకొచ్చింది. నీటి చెమ్మతో నిండిన కళ్లతో వరహాల్ని చూస్తూ వుండిపోయాడు రంగనాథం.

"కాస్త నెమ్మదిగా తాగవయ్యా; బయట నీ గుర్రం పారిపోదులే" వరహాలు సముదాయింపు వాక్యంగూడా సమ్మెటపోటులాగానే తగిలింది రంగనాథానికి. భూతమంత కాకి తన భయంకర రెక్కలతో విసురుతున్నట్లుగా అన్పించింది.

"తాగుతా...తాగుతా"

"ఏమిటయ్యా తాగేది"

"అదే; ఈ టీని నెమ్మదిగా తాగుతా" నసిగాడు రంగనాథం. రంగనాథం మనసును పురుగు తొలుస్తున్నది. మనసులో మందు గుండు పేల్తున్నది. ఈ వరహాలుగాడు ఆఫీసు కెళ్లేముందరే ఎదురయ్యాడు, యముడిలా. బిక్క చచ్చిపోయిన రంగనాథానికి బుసకొట్టే కాలసర్పంలానే కన్పించాడు వరహాలు వరహాలు కళ్ళు పాము కళ్లలానే మెరుస్తున్నాయి. అవి పెదాలుగావు, చుట్ట చుట్టుకొన్న పాం పిల్లలు. వరహాలు విడిచె గాలిలో తనలాటి కొన్ని వేలమంది నిరాశలు, నిట్టూర్పులూను. గాసుగెద్దు బ్రతుకుల ఆర్తనాదాలే వరహాలుకు మురళీగానాలు. బక్కచిక్కిన ప్రాణాల ఆక్రందనలే వరహాలుకు పూలబాణాలు. వాళ్ళ షోభలు, సమస్యలు, దర్రిదం, దౌర్భాగ్యం ఇవన్నీ వరాలు, వసంతాలూను వరహాలుకు. అటుపది, ఇటుపదీ కొంపలు కొనగలిగినంత కూడబెట్టాడు ఈ వడ్డీ డబ్బుల మీదనే. అయినా తనలాటి వాళ్లను కబళించాలనే కక్కుర్తి చావలేదు వరహాలుకు. ఆలోచనల్లో తల్లడిల్లిపోయాడు రంగనాథం. తప్పదు. ఈ ఉదయమే వీడు తన పీకలమీద కూర్చొంటాడు. ఇంటిదగ్గరైతే కాళ్ళావేళ్ళా బడ్డా, కడుపు చించుకొన్నా చూసేవాడుండడు ఇక్కడ తన గతి అధోగతే. వీడి పంజాదెబ్బకు తను బలిగాక తప్పదు.

"ఏంటయ్యా ఆ చూపు. చల్లారిపోతుంది ఆ టీ తాగు" తెప్పరిల్లిన రంగనాథం ఆముదం తాగినట్లు తాగాడు టీని. ఎప్పుడు తెప్పించుకొన్నాడో ఏమో వరహాలు గూడా తనలాటి వాళ్ల జీవితాల్ని తాగినంత ఆశగా, ఆత్రంగా తాగేస్తున్నాడు టీని.

"ఈ నెల తప్పకుండా సర్దుతాను. అను

## రుచి

డా॥ సి నారాయణరెడ్డి

అబ్బా !<br>
ఈ ఖారం తినలేను<br>
ఎంతచేదు; వేపచేదు.<br>
అదుగో !<br>
ఆ పాట తాగేస్తాను<br>
ఎంత తీపి; తేనె తీపి.

పాపలాంటి<br>
పాలమీగడ చూపులాంటి<br>
పసివాడా !<br>
రుచి అంటే తీపి కాదు;<br>
రోధించకు వేపచేదు.

నిన్ను మింగే తీపికన్న<br>
నీవు మింగే చేదు మిన్న.

కోని ఇబ్బందులొచ్చి మీ బాకీ ఆపాల్సొచ్చింది" కొండ కొమ్మ నుండి లోయలోకి జారిపోతున్న వాడిలా మూలిగాడు రంగనాథం.

"సర్లేవయ్యా; ఇప్పుడెవడడిగాను నిన్ను. ఇద్దువుగానిలే నెమ్మదిగా" వరహాలు శాంతంగానే అన్నా, వడదెబ్బ తగిలినట్లే వుంది రంగనాథానికి. ఏమైనా అక్కడనుండి త్వరగా తప్పుకోటమే మంచిదన్పించింది. ఏ క్షణాన ఏం ముంచుకొస్తుందో.

"టైమవుతుంది. లేద్దామా?" నసిగాడు రంగనాథం. బిల్లు రంగనాథం చెల్లించ బోతుంటే, అడ్డుకొని ఇద్దరి డబ్బులూ వరహాలే యిచ్చాడు. మరోసారి అయోమయంతో బావురుమన్నాడు రంగనాథం. వల్లో చిక్కిన పురుగును కుశలప్రశ్నలేసి, అలదువ్వి సాలీడు సాగనంపినట్లుగా వుంది తనయెడ వరహాలు ప్రవర్తన రంగనాథానికి.

"చూడు రంగనాథం; ఏదైనా అవసరం గిట్టా వస్తే కబురు చేయి. వెనకాముందూ చూడకు. నెమ్మదిగా సర్దుదువుగానిలే." వరహాలు సముదాయింపుతో మరోసారి తికమక పడ్డాడు రంగనాథం. "అట్టాగే... అట్టాగే" అని పరుగెత్తినట్లు కదలి పోయాడు.

ఆఫీసులో అడుగుబెట్టిన రంగనాథానికి గుండెదడ కొద్దిగా తగ్గుముఖం పట్టింది. చేతితోనే ముఖానికి పట్టిన చెమట తుడుచు

కొన్నాడు ము చుకొచ్చే మృత్యువులాటి వరహాల్నుండి పొద్దునే ఎంత ఉపద్రవం తప్పి పోయింది తనకు. ఆ కాకిముండ అరుపే ఇందుక్కారణం. మరోసారి కనిపించిన ఆ కాకి ఘద కారాలు మిరియాలు నూరాడు.

“అదేటయ్యగారు; ఆ కాగితాల్ని అట్టా వలిపేస్తుండారు” వ్వాను వీరయ్య వేలు కులో కాకి మెడగా భావించి ఫైల్లో కాగితాల్ని వుండగా చుట్టివేస్తున్న రంగనాధం మరోసారి బిక్కచచ్చిపోయాడు తన పరధ్యాన్నానికి

“ఏటట్టా వుండారు; ఏదైనా నలతాగిట్టా సేసిందా?”

“ఆఁ, అవు వుసు, కొస్త తలనొప్పిగా వుంది ”

“అవురుతాంజనం రాయకపోయారా!”

“ఈ పీడ వదిలే బాగుండు” అని మనసులో గొణుక్కొని తలొంచి కాగితాల్లో చూపు గుచ్చి వుండి పోయాడు రంగనాధం. ఒక్కక్షణం రంగనాధంవైపు వరకాయించి చూసి వెళ్లిపోయాడు వీరయ్య

ఎప్పుడే ఆపద ముంచుకొస్తుందో, ఏ అఘాయిత్యం జరుగుతుందోనని కలవరపడుతూనే ఆఫీసులో కాలం గడిపాడు రంగనాధం. కాగితాలు చూస్తుంటే అక్షరాలకు బదులు కాకి కళ్లే కన్పించసాగాయి. ఫాన్ తిరుగుతుంటే కాకి రెక్కల విసురుగానే తోచి కంపించిపోసాగాడు. సాయంత్రం వరకూ నిప్పుల పెనంమీద వున్నట్లుగానే పెటపెటలాడి పోయాడు రంగనాధం ఈలోపు కొన్ని వందలసార్లన్నా ఆ కాకిమీద విరుచుకుపడ్డాడు మనసులో.

ఆ రోజు తన ఆఫీసు కార్యకలాపాలకు అంతం జెప్పే సమయం సమీపిస్తుండటంతో రంగనాధానికి గుండెలు కుదుట పడుతున్నాయి. ఊపిరి తిరిగి అందుతున్నది. ఆ రోజున తన ఉద్యోగానికెటువంటి ఆపదా ముంచుకు రానందుకు మనసులో ఇష్టదైవానికి మొక్కుకుంటున్న తరుణంలోనే మళ్ళీ వీరయ్య రాక రంగనాధానికి చిరాగ్గలిగించింది. వెధవ పరామర్శలూ వీడూను. పడితే వదలడు.

“అయ్యా; పెద్దయ్యగారు రమ్మంటున్నారు.”

రంగనాధం ప్రాణాలు కడబడ్డాయి. పెద్దయ్యగారు రమ్మంటున్నారంటే తనకేదో మూడింటన్నమాటే అయింది. అనుకొన్నంతా అయింది. ఆ కాకిముండ అరుపు ప్రభావం ఇప్పుడు చూపిస్తున్నది తనమీద. పెద్దయ్యగారి గదిలో అడుగుపెట్టి నవ్వు ముఖంతో రావటమనేది తన అనుభవంలో లేదు. ఆ మాటకొస్తే ఈ ఆఫీసులో ఎవరి అనుభవంలోను లేదు.

## ఇంటింటి చిట్కాలు

★ అరటిదవ్వ తరిగేటప్పుడు దానిని పలుచని మజ్జిగనీళ్లలో తరిగితే తెల్లగ స్వచ్ఛంగా ఉంటుంది.

★ కంద కొంచెం దురదకంద అయితే దానిని బియ్యం కడుగు నీళ్లలో కడిగితే దాని దురద పోతుంది.

★ మినుపరొట్టె త్వరగా కాలాలంటే మినుప రొట్టె కాలవేసిన గిన్నెలో ఒక చిన్న ప్లేటు కప్పి పడేస్తే త్వరగా కాలుతుంది.

★ పొట్లకాయ మెత్తగ చక్కగ వేగాలంటే దానిని ఉప్పునీటిలో తరిగి గట్టిగా పిడిచి వేయించేస్తే సరిపోతుంది.

★ వేపుడు ముక్కలు తక్కువ నూనెలో వేచి ఎక్కువనూనెలో వేచినట్లు కనబడాలంటే ముందు కొంచెం నూనెతో వేచి దించే ముందు రెండుస్పూన్ల నూనెవేసి దించాలి.

★ దోసకాయను ఉప్పునీటిలో తరిగితే మామూలు నీటిలో తరిగిన దానికన్న బాగుంటుంది.

★ పప్పు మెత్తగాను బాగుగాను ఉడకాలంటే అందులో ఒక స్పూను నూనెవేసి ఉడక పెడితే బాగుంటుంది.

★ కూరలు పప్పులు త్వరగా ఉడకాలంటే దానిపై బేసన్‌లోకాని లోతైన ప్లేట్లో కాని నీళ్లుపోసి మూత పెట్టాలి.

★ అగ్గిపెట్టెలు నిలువ ఉండాలన్నా వానా కాలంలో కూడ త్వరగా వెలగాలన్నా వాటిని పప్పుల డబ్బాల్లోకాని బియ్యం డబ్బాల్లోకాని ఉంచాలి.

★ అప్పడాలు తెల్లగా, గుల్లగా విచ్చుకొనే టట్లు ఉండాలంటే మినుపపప్పుతోపాటు కేజి ఒక్కంటికి 50 గ్రాముల సగ్గు బియ్యం కలిపి మిల్లాడించాలి.

— పేరి విజయలక్ష్మి, (విజయనగరం.)

"ఎందుకుట పిలుస్తున్నది?"

"నాకేం తెలుస్తది బాబూ."

"నీబొంద; నిన్నడగటం నాదే బుద్ధి తక్కువ" వీరయ్య మీద మనసులో గొణు క్కుంటూనే, సగం చచ్చిపోయి ఆఫీసర్ గదిలో అడుగు పెట్టాడు రంగనాథం. ఆ ఆఫీసరొక బల్లిలాగ, తనొక పురుగులాగా, ఆయనొకపులిలాగ, తానొకఎరలాగా భావించి అంతలా కుతలమైపోయాడు రంగనాదం 'కాకిముండా నీ పంతంనెరవేర్చుకొన్నావ్. నాపతనాన్ని చూడబోతున్నావ్' మనసులోనే బావురుమన్నాడు.

ఫైల్లో గుచ్చిన చూపును పైకి గుంజాడు ఆఫీసర్. మవునంగా, దీనంగా నిలబడివున్న రంగనాథాన్ని పరిశీలించాడు.

"మిస్టర్ రంగనాథం. కంగ్రాచులేషన్స్"

దేబె ముఖంతో చూస్తుండిపోయాడు రంగనాథం. ఉరివేయబడే ముందు, ఆ నిర్భాగ్యుని మెడ నునుపుదనాన్ని మెచ్చు కొంటున్నట్లుగా వుంది ఆఫీసర్ అభినందన రంగనాథానికి.

"అదేనోయి, నీ ప్రమోషన్ విషయం. నాలుగైదు రోజుల్లో ఆర్డర్స్ వస్తాయి. విష్ యు బెస్ట్ ఆఫ్ లక్."

తానున్న గుంజాటన స్థితినుండి కొద్ది కొద్దిగా బయటపడ్డాడు రంగనాథం. మొఖానికి పట్టిన చెమట తుడుచుకొన్నాడు.

"థాంక్స్ సర్" గొంతు పెగల్చుకొన్నాడు రంగనాథం.

"ఈ కొత్త బాధ్యతను గూడా సంతృప్తిగా నిభాయించుకు రాగలవనే నమ్మకం నీ మీద నాకుంది. ఈ అవకాశం నీ కొస్తున్నందుకు సంతోషంగానూ వుంది. ఆఫీసు వ్యవహారాల్లో నీవు చూపిస్తున్న శ్రద్ధ, ఆసక్తి నిన్నింకా పెద్దవాణ్ణి జేస్తాయి. అప్పుడు మరీ సంతోషిస్తాను"

"మెనీ మెనీ థాంక్స్ సర్" బయట పడ్డాడు రంగనాథం.

ఈ ఉదయం నుండీ తానూహిస్తున్నది వేరు. జరుగుతున్నది వేరు. ఏమో, నోటి వరకూ వచ్చినట్లేవచ్చి జారిపోయిన వెన్ని లేవు? ఈ ప్రమోషన్ విషయమూ అనుభ వానికొచ్చేవరకూ, ఆశలు పెంచుకోగూడదు. ఈ కాకి శకునం క్షణంలో తన్నూ, తన భవిష్యత్తునూ బండలపాలు చేయొచ్చు. దేవుడా; రక్షించు; రక్షించు; ఈరోజు ఇంకే ఉపద్రవం రాకుండా కాపాడు. ఆ కాకిముండ అరుపుకు ఏ శక్తీ లేకుండా చేయి. మనసులో వేడుకొన్నాడు రంగనాథం.

ఆఫీసు నుండి ఇంటికొచ్చిన రంగనాథం ఒంటిపిల్లిలానే వుండిపోయాడు. మాట పలుకూ లేకుండా గదిలో ఓ మూల మవున జపంలో లీనమయ్యాడు. పరామర్శించటానికి వచ్చిన భార్యను 'నన్ను ఒంటరిగా వుండనీ' అంటూ కసిరికొట్టాడు.

రాత్రయింది. ఏదో రెండు మెతుకుల గతికి మంచం మీదకు జేరాడు రంగనాథం. అతని మనసు కొంచెం శాంతించింది ఏ దుర్వార్త వినకుండా ఈరోజు గడిచి పోతున్నందుకు, ప్రమోషన్ వంటి శుభ వార్త విన్నందుకు లోలోన సంబరం తన్ను కొస్తూనేవుంది. ఈ రాత్రి గూడా గడిచి పోతే రేపు తన ప్రమోషన్ సంగతి ఇంటిల్లి పాదికీ చెప్పాలి. పండగే చేసుకోవాలి. అప్పులో ఉప్పుగా, ఇంటిదానికీ కాళిందికీ మంచి చీరెలు కొనిపెట్టాలి.

రంగనాథం ఆలోచన్లకి అంతరాయంగా వీధి తలుపు చప్పుడైంది. కాళింది వెళ్లి తలుపు తీయటం, బయట వ్యక్తి తలొంచుకొని సంకోచిస్తూ లోనికి రావటం రంగనాథం చూస్తూనే వున్నాడు. రంగనాథం నరాలు భగ్గుమన్నాయి. మనసులో మానిన పుండు తిరిగి సలపటం పెట్టింది. తాననుకొంటున్న శకునం రానేవచ్చింది. శని ప్రభావం చూపించబోతున్నది. చివ్వున మంచం మీద నుండి లేచాడు. ఉద్రేకంతో ఊగిపోతూ అన్నాడు రంగనాథం.

"ఏం నాయనా, సంవత్సరం క్రితం దాన్ని నా గుండెమీద కెక్కించింది చాలక, ఇప్పుడు నీవూ తయారయ్యావా ఇక్కడే తిష్ట వేయ టానికి వీల్లేదు. ఏంతమాత్రం వీల్లేదు. నిన్ను భరించటం నావల్లకాదు. నీ దారి నువ్వు జూసుకో"

"మీరుండండి కాస్త.అబ్బాయివచ్చి క్షణం కాలేదు. నువ్వు లోపలికి రా బాబూ."

"నువ్వు నోరుమూసుకొని లోనికి పోతావా లేదా?" భార్యమీద నిప్పులు గక్కారు రంగ నాథం, లోన గుమ్మం మాటుగా నిలబడి సంవత్సరం తర్వాత తిరిగి కన్పించిన భర్తను కళ్లింత చేసుకొని చూస్తూ వుండిపోయింది కాళింది.

"నీకే చెప్పేది. దాన్ని భరించటమే నా శక్తికి మించిందైపోతున్నది నీకు ఏ విధ

# కాకి శకునం

గానూ నే నాశ్రయమీయలేను. నాదీ ఒంటి రెక్కమీద గడిచే కుటుంబమే" రంగనాథంలో ఆ ఉద్రేకం ఇంకా తగ్గలేదు.

వంచినతల అప్పటికి ఎత్తగలిగాడు ప్రభాకరం. "నేనిక్కడ వుండిపోవటానికి రాలెదు. మామయ్యా. నేజేసింది వింత సిగ్గుమాలిన పనో తెల్సికొని వచ్చాను.మీరనుమతిస్తే ఇప్పుడే కాళిందిని తీసికొని వెళ్లిపోతాను."

"మా నాయనే; మా నాయనే"శాంతమ్మ మనసు సంతోష సాగరమైంది. బరువెక్కిన కాళింది గుండెలూ తేటతేటగా తేరుకొన్నాయి పాలిపోయిన ముఖంలో కొత్తకళ చిమ్ముకొచ్చింది. తృప్తిగా, ఆనందంగా భర్తను చూస్తూ వుండిపోయింది.

"ఇంకా ఇక్కడే నిలబడ్డావేమే, అబ్బాయి స్నానానికి నీళ్లూ అవీ చూడు. నువ్వా లోపలికెళ్లు బాబూ" శాంతమ్మ మాటలు వింటూనే కాళింది వెనుకగా ప్రభాకరం లోనికెళ్లారు.

"చాల్లే సంబడం; ముందూ వెనకా లేకుండా" భర్తమీద విసుక్కొంటూ అక్కడే చతికిలపడింది శాంతమ్మ సంతృప్తిగా.

రంగనాథం మరోసారి తికమక పడ్డాడు. ఏదో ఉపద్రవమంటూ అనవసరంగా తాను కలవరపడిపోయి అందర్నీ హడలగొట్టినందుకు తననితాను తిట్టిపోసుకొన్నాడు. తా ననుకొన్న ఉప్పెన ఏదీ ముంచుకు రాకపోవటమటుంచి ఒకదానివెంట ఒకటి అన్నీ శుభవార్తలే ఈ రోజు. ఎన్నాళ్లనుండో ఎదురు చూస్తున్న ప్రమోషన్ విషయం ఈనాడే తెలియటం, కాళింది కాపురం తిరిగి కుదుటపడటం అన్నీ మంచి శకునాలే. ఇది చెప్పటానికేనన్నమాట ఉదయం ఆ కాకిముండ అట్లా గొంతు చించుకొంది. తానెంత పొరపడ్డాడు. రంగనాథానికి ఆనందంగానూ, అంతకు మించిన పరవశంగానూ వుంది.

ఆనాటినుండీ అదే చెట్టుక్రింద పడుకోటం, కాకి అరుపుకోసం ఆత్రంగా ఎదురు చూస్తూ నిద్ర లేవటం రంగనాథానికి ఒక అలవాటైపోయింది.

# ప్రశ్నావళి

**కె. రామలక్ష్మి**

**కె. ఎస్. ఆర్. — సికింద్రాబాద్**

భారత రాజ్యాంగం అన్ని హక్కులూ అన్ని సమానత్వాలూ యిచ్చేశాక కూడా హక్కులు సమానత్వం అంటారెందుకు మీ స్త్రీలు?

అన్నీ ఉండీ అల్లుడి నోట్లో శని అన్నట్లు మాకు అన్నీ కాగితం మీద ఉన్నాయి. ప్రస్తుతం అమలులోకి కూడా వస్తే బాగుంటుందేమోనని...

**బి. ఆర్. ఆర్. — కాకినాడ**

సంసారానికి నిర్వచనం ఏమిటి?

పూర్వపు అర్థమా? ఇప్పటి అర్థమా?

పూర్వంలో చచ్చినట్లు ఈదవలసినది సంసారం. ఇప్పుడు కోరుకున్నట్లు చేసుకునేది సంసారం.

ప్రతి మాట వరుసకి అంటూ అస్తమానూ మీ ఆడవాళ్లు జీవితం అంటూ ఉంటారు. జీవితం అంటే ఏమిటి?

వూపిరాగి అంతా చచ్చిపోయినట్లు నిర్ధారణ చేసేదాకా సాగించవలసినది!

**ఎస్. వి. యల్. — హైదరాబాదు**

అంతర్జాతీయ మహిళాసంవత్సరానికి తెలుగు సినిమారంగం అమూల్యమయిన కానుకగా ఇచ్చిన స్వర్గం నరకం. మీరేమంటారు?

మిగిలినవేం పాపం చేసుకున్నాయట! నన్నడిగితే యీ ఐదూ చాలు. ఎదురులేనిమనిషి స్వర్గం నరకం, పిచ్చిమారాజు,సోగ్గాడు యవ్వనం కాటేసింది. వీటిలో ఆడదాన్ని ఎంత 'ఉన్నతంగా' చూపాలో అంత ఉన్నతంగానూ చూపారుకదూ?!

**జి. వి. ఎస్. ఎమ్. — హైదరాబాదు**

చలనచిత్రరంగంలో స్త్రీకి గౌరవం లేదని నా అభిప్రాయం. మీరేమంటారు కె. రా. గారూ?

తెర వెనుక ఎలాగా లేదు. తెరమీద ఇదివరకు కాస్త ఉండేది. ఇప్పుడు అదీలేదు. మీతో ఏకీభవిస్తున్నాను మూర్తిగారూ.

**డి. ఎస్. ఎమ్. — విశాఖపట్నం**

మంచికీ చెడుకీ పోరాటం ఎప్పుడూ ఉన్నదే కదండీ, అలాగే, ఈ స్త్రీ పురుష పోరాటం కూడాను. మంచికి గెలుపు తప్పదు. అందుకే మొగవాడిదే పైచేయి. ఒప్పుకోండి.

స్త్రీ పురుష జాతులు మంచి చెడులకు చిహ్నాలు అని ఒప్పుకోవడం సిల్లీ. వాళ్లు కనీసం నాణానికి బొమ్మా బొరుసూ కూడా కారు! నాణానికి ఒకే పక్క. వారి మధ్య పోరాటం అనరు. అభిప్రాయభేదం అనాలి.

**వి. వి. — సికింద్రాబాదు**

జీవితం భారంగా దినదిన గండంగా సాగుతున్నప్పుడు ఆత్మహత్య చేసుకోవడం తప్పా?

ఆత్మహత్య ఓటమిని ఒప్పుకోవడమే కద. తప్పా? ఒప్పా? అన్న ప్రశ్నకి జవాబులేదు. చచ్చిపోయినవాడికి అది ఎంత ఒప్పుగా కనిపిస్తుందో అతన్ని నమ్ముకుని బ్రతుకుతున్న వాళ్ళకి అంత తప్పుగా తోచవచ్చు. ఇలాంటి 'సంకట' సమస్యలకెప్పుడూ సమాధానం ఎవరి స్వార్థాన్ని బట్టి వాళ్లు ఇస్తుంటారు!

**పి. ఆర్. కె. ఎస్. ఆర్. — విజయనగరం.**

దొంగలు ఎవరు? దొరలు ఎవరు?

దొరికిపోయిన వాళ్లు దొంగలు. దొరకని వాళ్లు ఎప్పుడూ దొరలుగానే చెలామణి అవుతారు.

మీ రచయిత్రుల సభలు మళ్లీ ఎప్పుడు? మగవాళ్లు రావచ్చా?

ఎప్పుడో ఉంటాయి అంటున్నారు ఖమ్మంలో. మీరు రావాలని ఉంటే రండి మీలాంటి వాళ్లు చాలామంది వస్తారు చూడాలని. (ఎవరినో కాదండీ బాబూ, తాను రాసి తమ భార్యల పేర, చెల్లెళ్ల పేర, కొండొకచో కోడళ్ల పేర అచ్చువేస్తారు కదా, ఆ అచ్చుల పేరు అమాంతం రచయిత్రులమంటూ సభలకి దిస్తారు. వాళ్లెలా నెట్టుకొస్తున్నారన్నది చూడ్డం కోసం వీళ్లు వస్తారు.)

**డి. ఎస్. ఆర్. — విజయవాడ**

మీరీ మధ్య మా విజయవాడ వచ్చారని మిమ్మల్ని చూశాననీ నా స్నేహితుడు అంటున్నాడు. నిజమేనా?

మా విజయవాడ అంటున్నారు ఎప్పుడు కొనేశారో చెప్పారేకాదు ... మీ విజయవాడ వచ్చిపోయే సవాలక్షమందిలో నేనూ ఉండీ ఉండవచ్చు.

**ఆర్. వి. — కర్నూలు**

కారంకారంగా ఉండే మీ జవాబులు చదివినప్పుడు మీరు గుంటూరు కారివికారం ఎక్కువగా తింటారేమోననుకుంటాను. మీది గుంటూరు జిల్లా కదూ?

కాదు పుట్టుక తూ. గో. జి. పెరుగుట తమిళనాడు. పుట్టు బుద్ధి పిచి కోరుతనం. పెరుగు బుద్ధి బ్రతకనేర్వడం రెండు విధాలా లాభం పొందాను.

**జి. ఎస్. ఆర్. — గొల్లప్రోలు**

స్త్రీకి నిర్వచనం ?

అనిర్వచనీయ కనుకనే ఆడది అన్నారు.

---

## మాటల్మాటలు

—మిరియాల రామకృష్ణ

మాటలు
కొందరు వాడే ఈటెలు
కొందరు దాచే మూటలు
కొందరు మీటే మీటలు
మాటలు
కొందరికి బ్రతుకు బాటలు
కొందరికి కులాసా ఆటలు
కొందరికి ముత్యాల పేటలు
మాటలు
కొందరు పలికితే పాటలు
కొందరు కోపిస్తే చేటలు
కొందరు కడితే కోటలు
మాటలు
ప్రేమల పందిళ్ళకు రాటలు
కోర్కెల నెమిళ్లకు తోటలు
ఊహల సెలయేళ్లకు ఊటలు !

---

## అట్టూబాకి

— పర్లి శ్రీ నాగరాజు

కావలసిన వస్తువులు :—

జీడీపప్పు...1కప్పు, బాదంపప్పు...1కప్పు, సారపప్పు...50 గ్రా, దోసగింజలు 50 గ్రా, చక్కెర ... $\frac{1}{4}$ కి.లో, నెయ్యి... తగినంత.

చేయవలసిన విధానము :—

జీడిపప్పును పైనచెప్పిన ఒకకప్పు కొలతలో సగం ($\frac{1}{2}$కప్పు) పప్పును మెత్తగా పొడిచేసి వుంచుకొనవలెను. మిగతా $\frac{1}{2}$కప్పు జీడిపప్పును చిన్నచిన్న ముక్కలుగా చేసి వుంచుకొనవలెను. స్టౌమీద గిన్నె పెట్టి, రెండు స్పూనుల నెయ్యి వేసి కాగాక $\frac{1}{2}$కప్పు జీడిపప్పు ముక్కలను దోరగా వేయించి వుంచుకొనవలెను. ఈ మాదిరిగానే బాదంపప్పు, సారపప్పు, దోసగింజలు, ద్రాక్ష విడివిడిగా నేతిలో వేయించి వుంచుకోవలెను. పంచదార ఒకగిన్నెలో పోసి సెగపై వుడికించవలెను. ఈలోపుగా ఒక వెడల్పాటి స్టీలు పళ్ళెమునకు నెయ్యి రాసి వుంచుకొనవలెను. పాకం కొంచెం గట్టిపడగానే అంటే బిళ్ళ పాకం రాగానే జీడిపప్పు పొడివేసి బాగా కలిపేలా కలిపి వెంటనే మిగిలిన పప్పులు, బాదంపప్పు, సారపప్పు, ద్రాక్షయివన్నీ వేసి గరిటెతో బాగా కలియబెట్టి నెయ్యిరాసిన పళ్ళెంలో ఈపాకం పోసి చదునుచేసి కొద్దిగా చల్లారాక కావలసిన ఆకారాలలో "అట్టూబాకి" ముక్కలు చేసుకోవచ్చును. నిల్వ వుంటాయివి.



వడ్లమన్నాటి లక్ష్మీప్రసన్న

*(గత సంచిక తరువాయి)*

**త**న మనసులోని వ్యతిరేక భావాలన్నిటినీ అణిచి పెట్టి... అసహ్యాన్ని... అలసత్వాన్ని దూరంగా నెట్టి... అత్తగారు చెప్పిన పనులన్నీ చేసుకుపోతున్నా... ప్రతి చిన్న విషయానికి ఆమె ఏదోరకంగా తప్పుపట్టటం .. తిట్టటం భరింపరానిదిగా తయారయింది విశాలకు.

"బజ్జీ వంకాయతో బజ్జీ చేస్తే ...! కూరెందుకు చెయ్యలేదే పాడుమొహందానా!" అని తిడుతుంది. కూరలో కాస్త ఉప్పు తక్కువయితే "నీ బాబు సొమ్మేమన్నా పోతుందా? అని చివాట్లు పెడుతుంది. పచ్చడిలో కారం ఎక్కువగా ఉంటే ... "నోరు మండిపోతోందే ముదనష్టందానా! నామీద మంటగా ఉంటే అది తీర్చుకోటానికి నీకే మార్గం దొరికిందంటే" అని రంకెలు వేస్తుంది.

"అన్నం బాగున్నా సరే! ఇలా చిమిడిపోయిందే నీ ముఖంలా" అని విసుక్కుంది.

లంగా కొంచెం చీరకిందుగా జారితే (పాదాల దగ్గర) "ఏం పిచ్చి వేషాలుగా ఉందా!" అంటూ బొబ్బలు పెడుతుంది. సాయంసమయం సంధ్యాకాంత అందాలు చూస్తూ వాకిట్లోనిల్చుంటే... "సంసార స్త్రీలు ... సంసార పక్షంగానే ఉండాలి వీధిలో నిల్చుని వచ్చేపోయే వాళ్ళ మొఖాల వైపు చూస్తూ పాని వేషాలు వెయ్యకూడదు. ఒళ్ళు దగ్గిర పెట్టుకుని మసలు" అంటుంది. కూర్చుంటే తప్పు! లేస్తే తప్పు! ఊ అంటే తప్పు! ఆ అంటే తప్పు! విశాల కన్నీళ్లు ధారగా కారని రోజు లేదా యింట్లో. కాని అత్తగారి మితిమీరిన అతిసాధింపుకు విశాలలో ఓర్పు పూర్తిగా నశించిపోయింది పిల్లినిగూడా గదిలో పెట్టి ... తలుపులు మూసి కొడితే ... అది కళ్ళు పీకుతుందట. ఆ పరిస్థితికి తీసుకొచ్చింది విశాలను నరసమ్మ. కాని భర్తలో మాటవరసకన్నా చెప్పకుండా ఏమీ చెయ్యదలచుకోలేదు విశాల. సూచనప్రాయంగా తనసుభవిస్తున్న చెరంతా భర్తకు వివరించింది కన్నీళ్లతో. కాని అత్త విషయంలో అతడేమీ చేయలేని అశక్తుడని అమెకు భర్త జవాబే తెలియజెప్పింది. "చూడు విశాలా! మా అమ్మ అసలే గయ్యాళి! నేను కల్పించుకుంటే నన్నూనీలానే చూస్తుంది. ఆమెనేం చెయ్యలేను నేను. ఆమెతో సర్దుకుపోవడమే నీకూనాకూ సుఖం" అతని దివ్యమైన సలహాకు మనసులోనే ఏవగించుకుంది విశాల.

ఓరోజు బట్టలుతికి ... అత్తచీర గోడనున్న మేకుకుకట్టి ఆరవేద్దామని పయత్నిస్తుంటే ... ఆ లాగుడుకు చీర కొంచెం చిరిగింది తన ప్రతిపనికి ఏదో వంక వెదుకుదామనే దృష్టితో గమనిస్తున్న అత్త కళ్ల పడనే పడిందది. ఇంకేముంది? కొంపమునిగిపోయినట్లుగా..."బంగారంలాంటి నా చీర... నామీద ద్వేషంకొద్దీ చింపేస్తావటే? ఉండుండు! నీ పని చెపుతా! ఇన్నాళ్ల నుంచీ ఎలాగో సహించానుగానీ.. ఇకనేమా తం ఉపేక్షించేదిలేదు!" అంటూ విశాల జుట్టు పట్టుకుని బరబరా లోనికీడ్చుకొచ్చింది నరసమ్మ. మరోక్షణంలో మెడవంచి పిడిగుద్దులు వేసేదే నరసమ్మ కాని ఒక్క విదిలింపు విదిలించింది విశాల. ఉద్రేకంతో వణికిపోతూ ... కళ్ళు చింతనిప్పులా చేసుకొని ... "అత్తగారూ! ఇన్నాళ్లూ మీమీద పెద్దరికముంచి మీరేం తిట్టినా సహించాను. నా లోటు లేకపోయినా కానీ మీరీనాడు నామీద ఓ చిన్న విషయానికి చెయ్యి చేసుకోటానికి గూడా సిద్ధపడ్డారు. ఇంక మీ పెద్దరికం లేదు ... చొప్పకటూ లేదు. జాగ్రత్త! నాకు తిక్కరేగిందంటే మీ తల ముక్కలుముక్కలు చెయ్యగల" నంది విశాల.

> ***జరిగినకథ: 2*** అల్లారుముద్దుగా పెంచుకున్న కూతురు విశాలను సాంబమూర్తికిచ్చి పెళ్లి చేస్తారు సరస్వతమ్మ, వెంకట్రామయ్యలు. విశాల అత్తగారు నరసమ్మ. పులిలాంటి అత్తగారిముందు తనో మేకపిల్లని తెలుసు కుంటుంది విశాల.

ఊహించని ఈ ప్రతిఘటనకు అవాక్కయిపోయి శిలాప్రతిమలా నిలబడింది నరసమ్మ! ఏమనుకుందో ఏమో... తలవంచుకుని వెళ్ళిపోయింది. ఆ రాత్రి ఈ విషయాన్ని భర్తతో చెబుదామా అనుకుని ఆ ప్రయత్నాన్నెందుకనో విరమించుకుంది విశాల. "చూద్దాం! అత్తెలాగూ కొడుకుతో చెప్పకుంటుందిగా?" అనుకుంది. కాని నాలుగయిదు రోజుల వరకూ ఈసంఘటన ప్రస్తావనకే రాలేదాయింట్లో... అన్నిటికన్నా ఆశ్చర్యమేమంటే .. ఎప్పుడూ ఏదో ఒకదానిమీద సాధిస్తూ తిడుతుండే అత్త విశాలనేమీ అంటంలేదు మునీశ్వరుడిలా ప్రవర్తిస్తోంది. "పోనీలే! అత్త మనస్సు మారింది అదే సంతోషం! మొన్నేదో ఆవేశంలో తను వళ్లుమరచిపోయి అలా మాట్లాడింది. అందం ఉండీ... ఆస్తి తెచ్చిన తను ఈ బాధలనెందుకు భరించాలి" అన్న విప్లవ భావమే తననలా విచక్షణారహితురాలిగా చేసింది... ఇకముందెప్పుడూ అత్తతో తనలా ప్రవర్తించదు తామిద్దరూ ఎంతో సఖ్యతగా ఉంటారు అనుకుని తృప్తిగా నిట్టూర్చింది విశాల. మరో వారంరోజులు ప్రశాంతంగా గడిచిపోయాయి

ఓరోజు ... పక్కింటికి పేరంటానికెళ్ళి వచ్చిన విశాల లోనికడుగు పెడుతూనే "విశాలా! ఇలారా!" అన్న గర్జన విని అదిరిపడిపోయి... అచట కనిపించిన దృశ్యంచూసి గడగడ వణికిపోయింది.

ఎదురుగా భర్త సాంబమూర్తి! ఆవేశంతో! నిలువెల్లా వణికి పోతున్నాడు. అతని కళ్ళు జ్యోతుల్లా ఎర్రగా వున్నాయి. రక్తమంతా ముఖంలో గూడుకట్టుకుందా? అన్నట్లుగా వుందతని ముఖం. అత్తగారు కూర్చుంది నెత్తిమీద చేతులు పెట్టుకుని. ఆమె ముఖం మీద కన్నీళ్లు చారికలు కట్టి వున్నాయి. కట్టుకున్న తెల్లచీర అక్కడక్కడా చీలికలై ఉంది. జుట్టురేగి ఉంది ... వంటినిండా అక్కడక్కడా రక్కులు, గిల్లులు. విస్మయంతో కూడిన తన పరిశీలన పూర్తిగాకమునుపే ఎదురు తన దగ్గరికి వచ్చాడు సాంబమూర్తి. "ఏమే! ఎంత పొగరే నీకు! అంత పెద్దదాన్ని మాఅమ్మను పట్టుకుని ఇష్టమొచ్చినట్లు కొడతావా! అంత వొళ్ళు

కొవ్వెక్కిందన్నమాట!'' అంటూ... వాచి రెండు చెంపకాయలు కొట్టాడు సాంబమూర్తి విశాల కొక్కసారిగా తల దిమ్మెత్తిపోయింది కళ్ళు చీకట్లు కమ్మాయి తనేమవుతోందో.. ఎలా వుందో. తెలియని అచేతన స్థితిలో ఉండిపోయింది కొన్ని క్షణాలు. హఠాత్తుగా ఊహించలేని విధంగా ఆ సంఘటనకు కొయ్యబారి పోవటంతో.. దుఃఖం పెగిలిరాలేదు గొంతుకనెవరో పట్టకారుతో పట్టుకునినొక్కుతున్నట్లనిపించింది తూలి పడబోయి తమాయించుకుని గుమ్మాన్ని పట్టుకొని నిలదొక్కుకుంది. అప్పటికే చేతిలోవున్న వసగిలు అరటిపండు తాంబూలం కిందపడ్డాయి బుగ్గల మీదుగా జారే కన్నీళ్లను పమిటకొంగుతో తుడుచుకుంటూ ''మీరు .. మీరు నన్ను కొట్టారా...! మీరు!''అంది. దుఃఖోద్వేగంతో ఆమె ఉఛ్వాస నిశ్వాసాలు అధికమయ్యాయి. రోషంతో ఆమె ముక్కుపుటా లదురుతున్నాయి

''కొట్టటమేకాదు పాతేసేవాణ్ణి'' ఉద్రేకమింకా పూర్తిగా చల్లారలేదు సాంబమూర్తిలో

''ఎందుకు నేను చేసిన తప్పేమిటి?''

విశాల కళ్ళు వర్షిస్తున్నాయి

''ఏమిటో నీకు తెలిదా?'' గర్జించాడతను

ఈలోపుగా నరసమ్మ అందుకుంది. ముక్కు చీదుతూ ''ఎంత నంగనాచి బుంగ మూతివే తల్లీ!! మధ్యాహ్నం వాడు బయటికి వెళ్లిపోయిన తర్వాత కాసిని పెసలిసురుదాం... సాయంరావే తల్లీ నాకని...నేను పిలిస్తే...'' పెసలు విసరటంగాదు నీ తలకాయ విరుస్తా! అంటూ మారెమ్మలా నామీద కలియబడి నన్ను గిచ్చి...రక్కి... కొట్టి.. తిట్టి... చంపెయ్యబోలేదూ?

వెధవముండా! నీకునేను చాకిరీ చెయ్యాలా? నువ్వు నాకు చెయ్యాలి గానీ ..'' అంటూ నా తెల్లచీర నీ యిష్టమొచ్చినట్లు చింపెయ్యలేదూ? అబ్బాయిని రానీ చెపుతానంటే ''మీ అబ్బాయేం చేస్తాడు? తల్లిమాట వినే చవట!'' అంటూ వాడిని నానా దుర్భాషలాడలేదూ? ఇంతాచేసి ఏమీ ఎరగనట్టు పేరంటానికెళ్లివస్తే సరిపోతుందనుకున్నావా? ఆయుర్దాయం ఉండబట్టిగానీ ... లేకపోతే ఈ పాటికి నా శవంమీద పడి ఏడుస్తూ ఉండేవాడీ పిచ్చినాన్న!'' అంటూ సన్నగా రాగాలు తీయసాగింది నరసమ్మ.

''అత్తగారూ...అత్తగారూ... మోసం... దానిలోగూడా ఇంత పచ్చి మోసమా...!?'' అంటూ సాంబమూర్తివైపు తిరిగింది విశాల.

''ఏమండీ! మీరిది నమ్మారన్నమాట! ఇదంతా శుద్ధ అబద్ధమండీ పచ్చి అబద్ధం! అసలత్తగారి వంటిమీద నేను చెయ్యి వెయ్యలేదు! నాకేపాపమూ తెలియదు!''

''నోర్మూయ్! అబద్ధం చెప్పాల్సిన ఖర్మ అన్నేళ్లొచ్చినావిడకేం పట్టింది? కొన్నాళ్లుగా ఆవిడ ... రోజూ నువ్వామెను తిడుతున్నావని మొత్తుకుంటున్నా. ఉపేక్షించి ఊరుకున్నాను. చెయ్యిగూడా చేసుకుంటే ఊరుకునే చవటను మాత్రం కాను! ఇంకోసారిలా జరిగిందో''... అంటూ అడుగులు చప్పుడు చేసుకుంటూ... భుజంమీద కండువా దులుపుకుంటూ వెళ్లిపోయాడతను–బయటికి

అతనటు వెళ్లగానే నరసమ్మ విశాలను చూసి పగలబడి నవ్వింది. ''ఎదురు తిరుగుతావటే ముండకానా! ఎదురు తిరుగుతావు గదూ! ఇప్పుడు తిరగవే ... పగలాడీ! మజా తెలుస్తుంది!'' అంటూ. అంటే అత్తగారు తనమీద ఇలా కక్ష తీర్చుకుందన్నమాట పన్నాగంపన్ని! విశాల మనసు ఒక్కసారి బాధతో మూలిగింది, ఒక్కుదుటున మంచం మీద పడి దిండులో తలదూర్చి వెక్కి వెక్కి ఏడ్చింది ఆమె కేమి అపకారం చేసిందని... ఇలా కాల్చుకుతింటోందత్తగారు? ఎందుకామెకు తనమీదింత బద్ధ విరోధం? తల వంచుకున్నా నిలవేసి అకారణంగా తిడుతుంటే అపహాస్యంగా చూస్తూ ఊరుకోవాల్సిందేనా? పథకంపన్ని భర్తచేత అమాను



షంగా కొట్టిస్తుంటే... భరిస్తూ... గుడ్ల నీరు గ్రక్కుకోవలసిందేనా? భగవాన్! ఏమిటీ దారుణం? అత్తింటికిరావటం స్త్రీపాలిట మహా పాపమా? అదిఆమెకు ఘోరశాపమా? ఇవన్నీ విశాలమనను పశ్నించే ప్రశ్నలు ...! ఆమెకు జవాబు దొరకని ప్రశ్నలు! ఆర్కాతి తిండితినక పోయినా అడిగినవారెవరూ లేరు విశాలనా యింట్లో.

*  *  *

రెండురోజుల తరువాత ఏదోపనిమీద అక్కడికొచ్చిన వెంకట్రామయ్యగారు.. కూతురెలాఉందో చూసివద్దామని వియ్యపురాలింటికివచ్చారు బంధుప్రేమంతా ఒలకబోసుకుంటూ ఆహ్వానించింది నరసమ్మ! కాఫీ టిఫిన్‌లతో ముంచెత్తింది! పాపమాయనకేం తెల్సు? ఈవిషపు నవ్వువెనుక కూతురు జీవితం కాలిపోతోందని!! తండ్రివచ్చినా "అమ్మకులాసాగా ఉందానాన్నా! నువ్వు బాగున్నావా?" అనిమాత్రం ... అడగ్గలిగింది విశాల. "ఆఁ!" అంటూసమాధాన మిచ్చిన వెంకట్రామయ్యగారు కూతుర్ని పరికించి చూసి నిర్తిప్తులైపోయారు. ఎక్కడాకళా కాంతులులేవు విశాలముఖంలో. ఒకనాటి అందం...చందం... చిలిపితనం మచ్చుకైనా కనిపించటంలేదు. బాధలగాథల్ని బరువుగా మోస్తూ... తప్పనిసరిగా జీవితబాటలో అడుగువేస్తున్నట్లుంది. కాని వియ్యపురాలి ముందు ఏమడుగుతాడు కూతుర్ని? ఇంతలో దేవుడిచ్చిన వరంలా ... "మా దొరగారి అమ్మగారు మిమ్మల్నోమారు అరుజెంటుగా పిలుసుకు రమ్మన్నారు!" అంటూ ఓపనిమనిషి కబురుతెచ్చింది నరసమ్మకు. "ఉండండి! ఇప్పుడేవస్తా! ఇల్లుజాగ్రత్త విశాలా" అంటూ హడావుడిగా వెళ్ళింది నరసమ్మ ఆవచ్చిన పనిమనిషితో.

నరసమ్మటువెళ్ళిన కాసేపటికి బావురుమంది విశాల. "నేనే అడుగుదామనుకుని ఇందాకటి నుంచీ తటపటాయిస్తున్నానమ్మా! ఏమలా కట్టెలా తయారయ్యావ్ తల్లీ!" వాత్సల్యం కట్టలు తెగి పొంగుకొస్తోంది. వెంకట్రామయ్యగారు. కూతురు తలమీద చెయ్యివేసి నిమిరారు.


"నేనిక్కడ వుండలేను నాన్నా...!" కళ్ళనీళ్ళు తుడుచుకుంది విశాల. వస్తున్న వెక్కిళ్ళు ఆపుకొంటూ సంగతులన్నీ వివరించింది తండ్రికి.

# కను విప్పు

"ఆ త్రాష్టుడు నీమీద చెయ్యి చేసుకుంటాడా? తల్లి చెప్పిన దొంగ మాటలు విని..." లోక త్రొక్కిన త్రాచులా లేచారు వెంకట్రామయ్యగారు రానీ ఆఇద్దర్నీ చంపేస్తాను! నువ్వు నాతో వచ్చెయ్యమ్మా! ఈ రాక్షసుల కొంపలో ఉండాల్సిన ఖర్మ నీ కేమిటమ్మా? బంగారు ఇటుకలతో యిల్లు కట్టించి...సకల భోగాలతో తులతూగేట్లు చేస్తాను తల్లీ! నీకు" అంటూ వాపోయారు

"హుఁ!" నిట్టూర్చింది విశాల "ఏదో బాధ దాచుకోలేక అన్నానుగానీ నాన్నా! నేను నీతో వచ్చేసినా...నీచేత ఆయన్ను ఆమెను తిట్టించినా...పుట్టింటి గౌరవం మంటగలిపినఖ్యాతి నాకే వస్తుంది నాన్నా! అందుకని దయచేసి ఊరుకోండి. మీ కూతురు జాతకంలో ఇంతే సుఖంరాసి పెట్టిఉందని గ్రహించండి!! అంతే!"

"అంటే నువ్వు యిక్కడ కుమిలిపోతుంటే నేనూ మీఅమ్మా అక్కడ కృశించిపోమా తల్లీ" వెంకట్రామయ్యగారు గుండెనెవరో పిడికిలిబట్టి పిసికేస్తున్నట్లయింది



"అంతగాక మీ రెంత చేసినా నా కాపురం కూలుతుందేగాని నిలబడదు నాన్నా! అపైన మీ యిష్టం!" నిస్పృహ నాట్యంచేస్తోం దామె మాటలలో.

"ఆడపిల్లను గన్నందుకు ఎంతఅశక్తుడ్నయి పోయాను తల్లీ!" మౌనంగా రోదించింది వెంకట్రామయ్యగారి మనసు.

తిరిగి వచ్చేసింది నరసమ్మ. వస్తూనే... "మాటలు మధ్యలో వెళ్ళి పోయాను ఏమీ అనుకోలేదుగదా మీరు..." చిరునవ్వు నవ్వింది వెంకట్రామయగార్ని చూసి.

"ఇంకా అనుకొనేందుకు ఏం మిగిలివుంది లెండి...!" నిట్టూరుస్తూ చెప్పుల్లో కాళ్ళు దూర్చి "వస్తానమ్మ విశాలా! నువ్వు సు...ఖం...గా ఉన్నావని మీ అమ్మతో చెపుతాలే!" ముఖానికి కండువా అడ్డం పెట్టుకుని వెళ్ళిపోయారు వెంకట్రామయ్యగారు.

"ఇదిగో! చూడు! ఏదో మీ నాన్న చెవులు కొరికినట్లున్నావు! ఏదన్నా యాగీ జరిగిందా, నీ కాపురంలో నిప్పులు పోస్తాను! గుర్తుంచుకో!" బెదిరించింది నరసమ్మ... వెంకట్రామయ్యగారు వెళ్ళినవేపే చూస్తున్న విశాలను. కన్నీళ్ళు సుళ్ళు తిరుగుతుండగా... అక్కడినుంచి లోపలికి వెళ్ళిపోయింది విశాల.

ఏదో కొన్నాళ్ళు ఒకమాదిరిగా జరిగిపోయినా ఏదో సందర్భంలో ఏదోరూపంలో సాదిస్తూనే ఉంది నరసమ్మ విశాలను. సాంబమూర్తి కేవలం భార్య శరీరాన్ని అవసరానికి వాడుకునే భర్తగా మాత్రమే మిగిలిపోయాడు. మిగతా విషయాల్లో తల్లిపక్షమే! అటు అత్తగారి సాధింపు... ఇటు భర్తగారి బాదింపులతో అడకత్తెరలో పోకచెక్కలా నలిగిపోసాగింది విశాల. ఆమె కన్నీళ్ళకో అర్థమంటూ కనిపించటమే లేదు. నోరు ప్రదర్శనార్థం ... రాజులు ఖైదీని సింహంతో పోరాడమని బోనులోకి ప్రవేశపెట్టినట్లుగా... తనను తన్నించాలని సరదా పుట్టినప్పుడల్లా "నన్ను మళ్ళీ కొట్టించిదిరా మీ ఆవిడ!" అంటూ నటన మొదలుపెట్టసాగింది నరసమ్మ. ఫలితం వెంటనే సాంబమూర్తి భార్యమీద చేయిచేసుకోటము— విశాల మూలుగుతూ మంచంమీద పడుకోవటం...!!

ఓరోజు... నరసమ్మ మాటలమీద ... తారాజువ్వలా రేగి పశువులా పొట్టలో చేతో గుద్దాడు సాంబమూర్తి. అప్పటికి నాలుగో


(42వ పేజీ చూడండి)

# డిపీస్ - పసందైన విందుకోసం

పిల్లల విందు! బోలెడు తమాషా...నవ్వులు కోకొల్లలు... ఆటలు...కేరింతాలు! ఇన్ని తర్వాత పిల్లల ఆకలిని కూడా తీర్చాలి మరి.

ఏమంటారోయ్! సాయంత్రం వేళ పిల్లలు మజా మజాగా విందులో పాల్గొనేందుకు, పిల్లలకు నిజంగా పసందైన విందు చేయాలన్న సదుద్దేశం తల్లులైన మీకుందని డిపీస్‌కు తెలుసు. మీ బడ్జెట్‌ను బట్టి సిద్ధం చేసేందుకు తోడ్పడుతుంది!





సీసాలో బిగింపబడ్డ పానీయాలకు బదులుగా డిపీస్ స్క్వాష్ యివ్వండి, వాటి రుచే వేరు మరి. లేకపోతే, మంచి రుచిగలవీ, సేద తీర్చేవీ అయిన డిపీస్ స్క్వాషెస్, క్రషెస్, పిల్లలను అలరించే ఆరు రుచులు గలవి—యివ్వండి. 25 చిన్న గ్లాసుల నిండా పానీయం— సీసాలో బిగింపబడ్డ పానీయాలకన్నా బోలెడు చౌకగా—పిల్లలు వాటి రుచిని మెచ్చుకుంటారు కూడా!



బంగాళా దుంపల వేఫర్స్, స్యాండ్‌విచెస్, సాల్టీస్—అన్నీ కూడా డిపీస్ టొమాటో కెచప్ లేక సాస్‌తో మరింత రుచిగా తయారవుతాయి. పిల్లలు టొమాటో కెచప్ బలేగా వుంది అంటారు. అందుకే బోలెడు పెట్టవచ్చు. అది వారి ఆరోగ్యానికి కూడా మంచిది. ఎందుకంటే డిపీస్ టొమాటో కెచప్ ఎర్రని ముగ్గిన టొమాటోలతో తయారవుతుంది గనక.



రుచిలో మంచి తేడాగా ఉండే కేక్ తయారు చెయ్యండి! రెండు స్పాంజ్ కేక్స్ తీసుకోండి. డిపీస్ జామ్ వేసి వాటిని స్యాండ్‌విచ్‌లా చేయండి. రుచికరమైన 8 రకాల జామ్స్ దొరుకుతాయి మరి. పైభాగంలోనూ, పక్కనా కొంచెం ఐస్ వేయండి పైభాగాన్ని అందంగా రూపొందించండి. ఇక దానిని పిల్లలకు పెట్టండి. వాళ్ళు ఎంత మజాగా చప్పరిస్తూ తింటారో చూడండి!

నిజానికి ప్రతివారూ ఐస్ క్రీమ్స్ కప్పులలో యిస్తారు. మీరు కొంచెం తేడా చూపించండి. ఐస్ క్రీమ్ పైన వేసిన డిపీస్ జెల్లీ క్రిస్టల్స్ పిల్లలకు పెట్టండి. వాళ్ళు ఎలా ఎగిరి గంతు వేస్తారో చూడండి.




Interpub HL/12/75 Tel

Dipy's LIVE-HAPPY FOODS

**డిపీస్ సమకూర్చే రకరకాల ఆహారపదార్థాలను వాడండి— వాని రుచిని మర్చిపోలేరింక!**

# హైదరాబాద్ నోట్ బుక్

## దేశోద్ధారక స్మారకోపన్యాసం

దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు గారి సంస్మరణతోను వాఙ్మయాన్ని వృద్ధి పొందించడానికి ఆంధ్రపత్రిక సంపాదకులు శ్రీ శివలెంక రాధాకృష్ణ 1975 నుంచి ప్రారంభించిన దేశోద్ధారక స్మారకోపన్యాస పరంపరలో రెండవ ఉపన్యాసం ఏప్రిల్ 26వ తేదీన ఆంధ్ర పత్రిక కార్యాలయంలో జరిగింది. సుప్రసిద్ధ కవి తల్లజాలు, విమర్శకులు డాక్టర్ సి. నారాయణరెడ్డి "కవిత్వం-చైతన్యం' అనే విషయమై గంటకుపైగా ప్రసంగించి శ్రోతలను తన్మయతతో ఆంధ్ర కవితోద్యానంలో విహరింపజేశారు. ఆవేశాన్ని ఒక తూకంలో పెట్టడమే కవిత అని, ఏమి చెప్పాలి అనడంతో పాటు ఎలా చెప్పాలి అనడం కూడ కవితలో ముఖ్యమని అంటూ డాక్టర్ నారాయణరెడ్డి, వాల్మీకి శోకావేశం శ్లోకమయినది మొదలు నేటివరకు కవితా చైతన్య ఎన్ని ముఖాలలో ప్రవహించిందీ సహజ మధుర గంభీర వాక్ఝరితో వివరించి శ్రోతలను విజ్ఞానానంద సాగరంలో ముంచివేశారు. నాగేశ్వరరావుగారు ఆంధ్రజాతికి అ ఆలు దిద్దారని (అమృతాంజనం, ఆంధ్ర పత్రిక) డాక్టర్ రెడ్డి చమత్కరించారు. ప్రారంభంలో శ్రీ శివలెంక రాధాకృష్ణ స్వాగతం చెబుతూ, వర్ధంత్యుత్సవం ఉద్దేశాన్ని వివరించారు. అధ్యక్షత వహించిన డాక్టర్ దివాకర్ల వెంకటావధాని నాగేశ్వరరావుగారి బహుముఖ ప్రజ్ఞాసేవలను వివరిస్తూ, ఆయనకున్న దేశోద్ధారక, కళా ప్రపూర్ణ, విశ్వదాత బిరుదాలు సార్థకమైనవని అన్నారు. ఆంధ్రపత్రిక ప్రధాన విలేఖకులు శ్రీ పి. వి. ఆర్. శర్మ వందన సమర్పణ చేశారు. సభకు ఉత్తరప్రదేశ్ రాజ్యపాలకులు డాక్టర్ చెన్నారెడ్డి, రాష్ట్ర మంత్రి శ్రీ కె. వి. కేశవులు, న్యాయమూర్తి శ్రీ గొల్లపూడి వేంకటరామశాస్త్రి మొదలయినవారు వచ్చారు.

## శ్రీ హెచ్. వి. రామగోపాల్


చిత్రకారుడుగా, శిల్పిగా, రచయితగా మిత్రులు శ్రీ హెచ్. వి. రామగోపాల్ మూడు దశాబ్దాలుగా సాధించిన విజయాలను చూస్తున్నాను, చిత్ర శిల్పాలకు ఆయన వ్యాఖ్యలను వింటున్నాను, నయనానంద, శ్రవణానందాలతో తన్మయుణ్ణయి పోతున్నాను. ఇటీవల ఆయన కళాకారుని బాధ్యతను గురించి చేసిన ప్రసంగం ఆయన ఆలోచనా గంభీరతకు తార్కాణం "రూపతత్త్వం ఆకళించుకొని, నా అనుభవాన్ని రంగులతో చూడానికి ప్రయత్నిస్తాను. ఈ రచనాక్రమంలో నూతన కళాదృష్టి, నూతన కళా సంప్రదాయం, ప్రస్తుతం మనకు సుపరిచితమైన వాటికన్నా భిన్నమైనవి రూపు గొనే అవకాశం ఉంది. అంటాడు రామగోపాల్. అతని ప్రకృతి పరిశీలన, కవితా హృదయం సూక్ష్మక్షతి సూక్ష్మంగా సత్యాంశాన్ని రచించే శ్రద్ధ ఆధునిక భారతంలో ఆయనకు విశిష్టస్థానమిచ్చాయి. ఆయనకు స్వదేశపు ఆధునాతన రీతులేగాక, అన్యదేశాల అత్యాధునిక రీతులూ తెలుసు. మానవుని అంతరంగాన్ని, స్వభావాన్ని, ప్రకృతి హృదయాన్ని ప్రకటించినప్పుడు కళకు పతనం ప్రారంభమవుతుందని అతని నమ్మకం. రూపకళ అయినా, వివిక్త (నైరూప్య) కళ అయినా, ప్రేక్షకుడు శుద్ధ మనస్సుతో చూచినప్పుడు, కళాకారుణ్ణి ప్రేరేపించిన భావానుభూతి ప్రేక్షకునికి కలుగాలి. ఆదే అన్ని కళలలోను కళాకారునికి, ప్రేక్షకునికి ఉండవలసిన అనుషంగం- అంటారు రామగోపాల్. ప్రాక్ పశ్చిమ రీతుల సమ్మేళనం ఆయన అభిమతం. శ్రీరామగోపాల్ 1921 లో తూర్పు గోదావరిజిల్లా పెద్దాపురంలో జన్మించారు. మెట్రిక్యులేషన్ తర్వాత రాజమండ్రిలో రామారావు ఆర్ట్ సొసైటీలో వరదా వెంకటరత్నంగారివద్ద కళాభ్యాసం ప్రారంభించి, 1941 లో మద్రాసులో ప్రభుత్వ లలిత కళాశాలలోచేరి దేవీ ప్రసాదరాయ్ చౌధురి వద్ద శిల్ప చిత్రకళలు ఐదు సంవత్సరాలపాటు నేర్చి, పట్టభద్రులయ్యారు. ఆంగ్ల స్వతంత్ర లోను, తర్వాత లలిత కళాశాలలోను పనిచేసి, ఇటీవలే వైస్ ప్రిన్సిపాలుగా రిటైరయ్యారు. మంచి హాస్యప్రియులు. వర్ణ చిత్రంలో కావ్య సిద్ధి సాధించాలనే సాధకులు. అలాటిది ఒక్కటి గీచినా చాలంటారు. తెలుగు గ్రామీణ జీవితాన్ని వందలకొలది చిత్రాలలో చిత్రించారు. భారతి, ఉగాది సంచిక, మోడర్న్‌రివ్యూ మొదలయిన పత్రికలలో అసంఖ్యాకంగా వ్యాసాలు వ్రాశారు. కవితలు చెప్పారు. మహా నాయకుల విగ్రహాలు అసంఖ్యాకంగా మలిచారు. పెక్కు వ్యష్టి, సమష్టి చిత్ర ప్రదర్శనలలో బంగారు పతకాలు పొందారు. పెక్కు విశ్వవిద్యాలయాలలో పరీక్షకులు, పెక్కు ప్రభుత్వ సంఘాలలో సభ్యులుగా ఉన్నారు. రామగోపాల్ అపార అనుభవాన్ని ప్రభుత్వాలు, ముఖ్యంగా ఆంధ్ర ప్రభుత్వం, ప్రజలు సంపూర్ణంగా వినియోగించుకోవాలి. చైతన్యం తొణికిసలాడే మిత్రులు రామగోపాల్ ఇక అర్ధ శతాబ్ది కళా రంగానికి సేవచేయాలి.

## ఉపశ్రుతి:

'ఈ సభకు విచ్చేసిన పండితులకు, పామరులకు మా ధన్యవాదాలు' అని ధన్యవాదాలు చెప్పారు చివరన ఒక వర్ధంతి సభ నిర్వాహకులు. అది విన్న మిత్రులు శ్రీ టి. యస్. ఆర్. కృష్ణ అన్నారు గదా "ఈ ధన్యవాదాలు నాకే సుమండీ !" అని. మద్రాసు అమెరికా సమాచార కేంద్రంలో పెద్ద అధికారి అయిన ఆయనే పామరుడైనప్పుడు నేనెందుకు కాకూడదనిపించింది. "నాకేనండి ఆ ధన్యవాదాలు" అన్నాను. ప్రక్కన ఉన్న పెద్ద మనిషి "ఇద్దరూ పరమానందయ్య శిష్యుల్లా ఉన్నారే !" అన్నారు.

— తిరుమల రామచంద్ర

### రాష్ట్రపతి ట్రోఫీని అందుకుంటున్న జగపతి అధినేత



ఏప్రిల్ 18న మదరాసు గిండీ రేసుకోర్సులో భారత రాష్ట్రపతి గౌరవార్థం ఏర్పాటు చేయబడిన గుర్రపు పందెంలో జగపతి అధినేత శ్రీ వి. బి. రాజేంద్ర ప్రసాద్, ఎస్. రంగరాజన్ గార్లకి చెందిన 'ఫేస్ ది ఫ్యాక్ట్స్' అన్న ప్రథమశ్రేణి అశ్వం చూపరులకి ఆశ్చర్యానందాలు కల్గించే రీతిలో విజయాన్ని సాధించింది. ఆనాడు భారత రాష్ట్రపతితోపాటు, బేగం అబిదా అహమ్మద్, తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా కూడా పందాన్ని తిలకించడం విశేషం. రు. 6 వేలు విలువగల ట్రోఫీతోపాటు రు. 30 వేల బహుమతి మొత్తం విజేతలకి లభించింది.

## పీఠాధిపత్యం — ధర్మపథం — బులుసు వేంకట రమణయ్య


నిరీహులూ, శుద్ధసత్త్వులు అగు మహాయోగులు కోటికొక్కరు కూడా ఉండడం అరుదు. దేశక్షేమం, ప్రజాక్షేమం, ప్రాచీన సంప్రదాయాల పరిరక్షణ వారికి పరమ ధ్యేయాలు. శరీరధారణకోసం స్వల్పంగా సాత్త్వికమైన ఆహారాన్ని స్వీకరిస్తారు. అట్టి మహనీయులు పీఠాదిపతులైనవారు కూడా ఉంటారు.

ఈ పీఠాలకు చరాస్తులూ, చిరాస్తులూ ఉంటాయి. వాటిని చూడడానికి ఉద్యోగులు కూడా నియమింపబడి ఉంటారు. పీఠాదిపతులకు సింహాసనం, కిరీటం ఉంటుంది. ఎప్పుడోగాని వాటిని ఉపయోగించకపోయినా, పీఠాదిపత్యం రాజ్యాదిపత్యంతో సమానం. మహారాజుల్ని గౌరవించే హిజ్ హైనెస్ బిరుదంవలె వీరికి హిజ్ హోలీనెస్, అనే బిరుదం వాడబడుతూ ఉండేది. మహారాజులు పన్నులు వసూలుచేసినట్లు వీరు పాదపూజకు ఇంత, భిక్షకు ఇంత అని నిర్ణీతమైన ద్రవ్యాన్ని వసూలు చేస్తారు.

ఈ పద్ధతి కొందరికి సందేహం కలిగించవచ్చును. నిరీహులై, శరీరధారణకు మాత్రం స్వల్పాహారం తీసుకుంటూ వున్న ఈ యోగులకు ఈ పీఠాధిపత్యం ఎందుకు? ఈ ఆర్భాటమెందుకు? అని.

అట్టి మహనీయులకు స్వంతానికి ఏమీ అక్కర్లేదు. కాని, ఆ యా మత సిద్ధాంతాలను ప్రచారం చెయ్యడం కోసం, ప్రజలలో ఆస్తికబుద్ధిని కల్గించడం కోసం, వేద శాస్త్రాది వాఙ్మయాన్ని ఖిలంకాకుండా నిలపడంకోసం ఇది చాలా అవసరం. ఆది శంకరులే దేశం నలుదిక్కులలోను అద్వైత మత ప్రచారంకోసం మఠాలు స్థాపించారు. శ్రీమద్రామానుజులున్నూ మాధ్వస్వాములున్నూ విశిష్టాద్వైత, ద్వైతమత ప్రచారానికి మఠాలు ఏర్పరిచారు. దూరప్రాంతాల నుండి స్వామి దర్శనానికి వచ్చేవారికీ, అన్నార్తులకూ భోజనసౌకర్యం ఏర్పడాలి. దానికి ఎంతో డబ్బు కావలసిఉంటుంది. శాస్త్ర చర్చలలో పాల్గొనే విద్వాంసులను సత్కరించవలసి ఉంటుంది. క్రమక్రమంగా క్షీణించి పోతున్న వివిధ వేదశాఖల అధ్యయనాన్ని నిలపడానికి అధ్యాపకులకూ, ఉద్యేతలకూ ప్రతినెలా వేతనాలు ఇవ్వాలి. ఈ విషయంలో కంచి కామకోటి పీఠాధిపతులు చేస్తున్న సేవ అపారమైనది. ఖిలమైపోతున్న వేదశాఖలను నిల్పడానికీ, వేదాధ్యయనానికీ వారు ఎంతో ధనం వ్యయంచేస్తున్నారు. అట్లే శ్రీమన్నారాయణ రామానుజజియ్యర్ స్వాములవారు క్రతువులమూలంగా ధర్మప్రచారానికి నిరంతరమైన కృషి చేస్తున్నారు.

నవీన వాతావరణానికి అలవాటుపడి సనాతన ధర్మంపట్ల ఆదరం లేనివారు కూడా మహనీయుల నిస్స్వార్థ జీవితం వలన నిస్స్వార్థం, ఔదార్యం మున్నగువాటిని అలవరచుకోగలరని ఆశించవచ్చును


గోద్రెజ్ నుంచి
క్రొత్త బట్టల సబ్బు
Godrej®
WASHING SOAP
అయినా తక్కువ వెల
ఇప్పుడు
55 పైసలే*
* పన్నులు అదనం
మళ్ళీ మరోసారి మంచి లాభం!
చక్కని ఉతుకు
సుగంధపూరితమైన ఉతుకు
గోద్రెజ్
బట్టల సబ్బు
CMGS 82,234 TL

"నాకుకిట్టినకరీదే అదీ యింకెళ్లు"రొట్టె యిచ్చి అన్నాడు దుకాణం కుర్రాడు

"నీకు దండం బాబూ! నువ్వు సానా మంచోడివి!" దీవించి చెట్టు కిందకి వెళ్లేడు రామన్న

రొట్టెని పట్టుకొని వాసన చూసేడు సింహాద్రి దానిమీద ఎన్నో పేరులున్నాయి. "అయ్యా! ఇదింటికొట్టుకెళ్ళి అమ్మ కిద్దామే!" అమ్మ ముఖంలోని ఆనందం తలచుకొనే సరికి సింహాద్రి ఆకలి తగ్గి పోయింది. ఇంతమంచి రొట్టె ఒక్కడూ సగం తినడానికి మనసొప్పలేదు.

"అట్టాగే నేరా!" అంటూ రామన్న కాగితం చింపి రొట్టెని మూడుభాగాలు చేసి, ఒకభాగం సింహాద్రికిచ్చి, తను ఒకభాగం ఉంచుకొని, మూడోది తలపాగాలో మూట కట్టేడు పాగా మళ్లీ తలకి చుట్టుకున్నాడు. సింహాద్రి రొట్టెని వాసనచూస్తూ, చిన్న చిన్న ముక్కలని చిదిమితింటూ, తినేస్తున్నానే అని బాధపడ్డాడు. తినీసేక మరి సరదా ఉండదు, తినకపోయినా సరదా ఉండదు. గట్టిచిక్కే ఎంత వేగం తగ్గించినా, రొట్టెలు తినడం వేగంగా అయిపోయింది. తరవాత నీళ్లకోసం నూతిదగ్గరికి వెళ్లేరు. సూర్యుడు నెత్తిమీదకొచ్చినా అక్కడి బిందెల సంఖ్యా, స్త్రీల సంఖ్యా తగ్గలేదు.

"ఏటి కావాల?" ఒక అప్పలమ్మ వీళ్లని చూసి, మాటలాడింది.

"కాసిని నీల్లు పొయ్యి తల్లీ! దాగ మేస్తుంది" రామన్న అర్థించేడు.

"ఏ వూరు మంది?" అని అడిగింది నీళ్లతోడి రామన్న దోసిట్లోపోస్తూ. "కూమూరమ్మా!" ఏ కులం, అని అడగ నందుకు సంతోషించేడు. సింహాద్రి కూడా తాగేడు. ముఖాలు కడుక్కున్నారు. "ఒస్తానమ్మా!" "మంచిదయ్యా!" ...

"తొంగుంటావేట్రా?" కొడుకుని అడిగేడు. దొరలంతా కూడు తిన్నాక పగలే తొంగుంటారు. రాత్రేళ ఆళ్లకి నిద్దర తక్కువ. తవలాటోడికి పగలు నిముసమన్నా తీరుబాటుండదు. పెందలకాడే నాగలొట్టుక పొలంపనికి పోతే, సీకటిపడ్డాకే తిరిగి రావడం. "పడుకోను" అన్నట్టు తల ఊపేడు సింహాద్రి.

సింహాద్రికి ఆకలి తగ్గింది. దూరంగా ఉన్న పెద్ద రోడ్డుమీది బస్సుల రాకపోకలు

# కాటుపు

## మంత్రి వెంకట రమణారావు


*[గత సంచిక తరువాయి]*

సంతోషంగా చూస్తూ కూర్చున్నాడు. ఏ బస్సునడైనా అది 'సికాకులం' బస్సే అనుకుని రామన్న ఉలికిపడి నిల్చుంటున్నాడు. ఎన్నో బస్సులు వచ్చేయి .. పోయేయి ... కాని తాసిల్దారు దొర జాడలేదు ...

చల్లగాలి తగుల్తూవుంటే కొద్ది కునుకు పట్టింది రామన్నకి. కూర్చొ కునికిపాట్లు పడుతూవుండగా ఒక సరికొత్త లేలెండ్ బస్సు వచ్చి రహదారి బంగళా ముంద ఆగడమూ, "దొరొచ్చేడు! దొరొచ్చేడు!" అని అరుస్తూ చౌకీదారు గేటు తీసి పరుగ తియ్యడమూ, తన్నబడిన కాలు బంతిల రామన్న ఎగిరి నిల్చోడమూ ఒకేసారి జరిగేయి

బస్సులోంచి నలభై అయిదేళ్ల మధ వయస్కుడూ, అతడి వెనుక ఒక ఫైల పట్టుకొని ఒక డవాలా బంట్రోతూ దిగేరు "సెలవు బాబూ!" అని నమస్కరించి డ్రయివర్ బస్సు గేరు మార్చి లాగించేడు.

"దండాలు దొరా .. దండాలు దొరా!" అని చేతులు నులుపుకుంటూ చౌకీదార స్వాగతం చెప్పేడు.



దొరగారు అంత పొడుగరి కాదు జుత్తంతా పూర్తిగా నెరిసింది. కొందరికది నైజం అన్నారు అతని భక్తబృందం మాపుకోర్చే ముదరరంగు బుష్‌కోటూ వదులు పంట్లామూ, వలంపటి ఎడమల తోలుజోడుకి జోడుగా కనిపించి అతడి రూపురేఖలని తీర్చిదిద్దుతున్నాయి జోడంత నల్లగా చర్మం లేకపోయినా, ముదర గోధుమరంగు అని మాత్రం అనిపించుకోదు జుత్తుకి రంగువేస్తే నా పరువు నిలబడుతుంది అని అతని సతీమణి అనుకోవచ్చునుకాని అతనికా ఆలోచన యెపుడూ రాలేదు పండుజుత్తు వుండడంవల్ల దానికితగ్గ హోదాకూడా వుండీ, పిన్నలనించీ పెద్దలనించీ రావలసిన గౌరవంకన్న ఎక్కువ గౌరమే సంపాదించ వచ్చన్న మాత్రం అతడికి తెలుసు పండుజుత్తు లేకుండా మధ్యవయస్సూ, హోదా, మీదపడితే జుత్తుకి రంగు వేస్తున్నాడు ఒసికుడు, అన్న అప బిరుదు నెత్తిన పడుతుంది పండుజుత్తూ, బట్ట బుర్రా ఒక వయసు తరవాత వరాలలాగ పనిచేస్తాయి అవి లేనివాడికి కావాలన్నా రావుకదా? మీ ఆఫీసరు బట్టబుర్రవాడయి, మీరూ ఆ కోవకి చెందుతే మీకు ప్రొమోషను ఖాయం మీ ఆఫీసరుకి పండు జుత్తుండి, మీకూ ఆ భాగ్యం కలుగుతే అతడి అనుగ్రహం మీమీద పడడం తధ్యం అతడి ఎత్తూ, మీ ఎత్తూ 'పొట్టి' అయితే మీరు మీదికి వెళ్లడం నిఖరం నిచ్చనలని ఎక్కడానికీ అందానికీ పొత్తు కుదరదు, అన్న సిద్ధాంతం గ్రహించేడు తాసిల్దారు దొరయిన నూకరాజు. టెంపరరీ గుమాస్తాగా పద్దెనిమిదోఏట చేరి, యీనాటికి తాసిల్దారవడం, పద్నాలుగోయేడే పండడం ఆరంభించి, ముప్ఫయ్యో యేటికి పూర్తయిన తన జుత్తుయొక్క తెల్లరంగే కారణం అని అతని నమ్మకం

నూకరాజు ఇటు అటు చూడకుండా రీవిగా నడుస్తూ బంగళా గదిలోకి వెళ్లిపోయేడు ప్రభుత్వ భారాన్ని ఫైలురూపంలో మోస్తూ, తలపాగా, మాసిన పంచా కమీజూ ధరించిన బిళ్లబంట్రోతు దొరగారి వెనక అలానే రీవిగా వెళ్లేడు వాడి బట్టల మాపుని, వాడి డవాలా కప్పిపుచ్చింది దేవుడు అందరిలోనూ వున్నాట్ట అధికారం యొక్క శక్తి ప్రభుత్వంలోని అతి చిన్న జీవిలోకూడా అతి చిన్న పాలులోనన్నా వుండి రేడియమ్‌లా ప్రకాశిస్తుంది అదే శక్తి డబ్బున్నవాడిలో కూడా వుంటుంది. కాని డబ్బున్నవాడు మాసిన బట్టలు వేసుకుంటే శక్తి కనిపించదు వాడి అధికారం బట్టల ఖరీదులోనూ, కారు కొత్తదనంలోనూ, ఇళ్ల ఎత్తులోనూ, చీకటిలో దాగున్న ప్రామిసరీ కాగితాలలోనూ, బంగారం బరువులోనూ ప్రకాశిత మౌతుంది

రామన్న వణికిపోతూ నిల్చున్నాడు, తనలో సగం ఎత్తూ, పావుబలంలేని అర్భకుడి రాకను చూసి, ఆ శక్తి తగలడానికి తీగెలు అక్కర్లేదు సింహాద్రి, పులి కనిపిస్తుందనుకుంటే, పిల్లి కనిపించినట్టు నిరాశ పొందేడు "అయ్య బాబు పడితే, అయ్యకన్న ఎంతో ఎత్తున్నోడౌతాడను కున్నాను! ఇదేటి, దొర ఇట్టాగున్నాడు? యీ బాబుని సూసి అయ్యలాటోడు యెందుకలా ఒణికి పోతున్నాడు?" అనుకున్నాడు.

దొరగారు వచ్చి నిముషమన్నా కాలేదు అంత వరకూ, రైళ్ల రాకపోకలులేని పల్లెటూరి ప్లాట్ ఫారమ్‌లా వున్న బంగళా వరండా జీవం పుంజుకుంది రిక్షాలమీద, సైకిళ్లమీదా, కాలి నడకనీ, ఆటోల లోనూ మనుష్యులు వచ్చి వరండామీదకి చేరసాగేరు పళ్ల సంచులు, మిఠాయిపొట్లాలు గుమిగూడ సాగేయి చీపురుపల్లె రెవిన్యూ ఇన్స్పెక్టరు ఉరకలూ, పరుగులూ, దాట్లు వేసుకుంటూ పెద్ద కాఫీ ఫ్లాస్కూ, వివిధ సైజులలోనూ, ఆకారాల లోనూ వున్న పొట్లాలని పట్టించుకొనివచ్చి, దొరగారి గదిలోకి ఒక గెంతువేసేడు

పెళ్లికి వచ్చిన ఆడపెళ్లివారి అతిథుల్లా అందరూ వున్నారు పెళ్లి చూడడానికి వచ్చినా, వాళ్లకి ఆత్రుత, పనీ, సేవాభాగ్యం తప్పవు గాలిలోంచి కుర్చీలు వచ్చిచేరాయి ఆకాశంలోంచి టేబిలు, దానిమీద ఒక తెల్లటిగుడ్డ, ఫ్లవర్లతో వేజూ వూడిపడ్డాయి ఆ టేబిల్‌మీద ఎర్రతాడుతో కట్టిన ఫైలు పెట్టేడు డవాలా బంట్రోతు వెంకన్న మనుష్యులు వస్తూనే ఉన్నారు తెల్లని క్యాలికో మిల్లు పంచలు, సిల్కు కమీజులు, నల్లటి మీసాలూ, పట్టబుర్రలూ, సెంటు వాసనా, పూల సౌరభం, ఉంగరాల చేతులు, బ్యాంక్ బేలెన్స్ మెదడులూ, డబ్బు ఇచ్చే పరపతీ, అన్నీ ఆ వరండా మీదికి వచ్చి వాలుతూనే ఉన్నాయి వరండాని ఆశ్ర యించుకొని ఉన్న కాలవ కంపుని ఒక కట్ట ఊదొత్తులు వెలిగించి తరిమేరు ఈగలు, దోమలూ, ఊదొత్తుల దుర్గంధాన్ని భరించలేక, రామన్న దగ్గరి చెమట సౌరభం దగ్గరకి దౌడు తీసేయి.

వచ్చిన దొరలు తమ తమ తాహతునుబట్టి ముందు కుర్చీలలోనూ, వెనుక కుర్చీలలోనూ, కూర్చొని ఉన్నారు దొరతనం తక్కువయినవారు వరండామీద నిల్చున్నారు దొరలు కానివారు, వరండా క్రిందని, ఎండలో, నేలమీద నిల్చొని చెమ టలు కారుస్తున్నారు వీరంతా ఆ పండు జుత్తు, నల్లటి పొట్టివాడిలో ఏ అందాలు చూసి మోహించి వచ్చేరు? దానికొక సూత్రం ఉంది. అధికారమూ, హోదా రాజు, సభకి ధరించే కిరీటమూ, బట్టలూ వంటివి వాటిని ధరించిన మనిషి కొండముచ్చయినా కామధేనువులా కనిపిస్తాడు వాటిని తీసేగానే, కామధేనువయినా కొండముచ్చులాకనిపిస్తాడు'మనిషి

కాని సింహాద్రి మనస్సు కొండముచ్చులో కామధేనువుని చూడలేకపోతోంది వాడెప్పుడూ అధికారాన్నీ, హోదానీ, చూసి ఎరుగడు వాడికా అవుసరం పడలేదు వాటిని బురఖాలా తగుల్చుకొని లేని యోగ్యతలనీ, పెర్సనాలిటీనీ, గౌరవాన్నీ, అందాన్నీ కొట్టేద్దామని ఎవడన్నా అనుకుంటే,

> ***జరిగిన కథ I:*** **తాత** తండ్రుల కాలం నుంచి తమ పొలం సాగుచేస్తున్న రామయ్యను పొలం విడిచిపెట్టమంటాడు బుగత బుగత ఫిర్యాదుపై తాసిల్దారు నుంచి పిలుపు రాగా కొడుకు సింహాద్రితో బయల్దేరు తాడు రామయ్య తమ కులంవాళ్లని అందరూ ఎందుకిలా చిన్నచూపు చూస్తారో అర్థం చేసుకోలేకపోతుంది సింహాద్రి చిన్న వయసు.

సింహాద్రి మనస్సు గుర్తించలేకపోతోంది కాని, నాగరికత అనే బురదగుంటలో చిక్కుకున్న అక్కడ మూగిన ఈగలకి ఆ అధికారి బెల్లంముక్కలా, పటిక పంచదారలా, తేనెపట్టులా కనిపిస్తున్నాడు పట్టులోని తేనెటీగలు వాళ్లని కుట్టవు తేనెని తీసుకోనిస్తాయి బెల్లంచుట్టూ ఉన్న కండచీమలు కరవవు బెల్లాన్ని నోట్లో వేసుకోనిస్తాయి. వారి దగ్గర పరికరాలున్నాయి

అందరూ దొరగారి కోసం ఆత్రంగా ఎదురు చూడసాగేరు బంట్రోతు వెంకన్నతో కొందరు గుస గుస లాడుతున్నారు వాడికేదో ముట్టజెప్పగా వాడు లోనికి వెళ్లివచ్చి, వీళ్లని లోనికి తోడ్చుకపోయి దొరగారి సముఖంలో హాజరు పరుస్తున్నాడు ఒక గంట కాలం అలా సద్వినియోగం అయింది ఈ గంట కాలం, కదలకుండా చింతచెట్టు కింద నిల్చొనే ఉన్నాడు రామన్న బంట్రోతు కివ్వడానికి తనదగ్గర ఏమీలేదు రూపాయికి తక్కువ వాడు పుచ్చుకోడు ఇక్కడికి హాజరు కమ్మని కాగితం తెచ్చినవాడికి, సంవత్సరమల్లా ఖర్చుకుంచుకున్న సొమ్ములోది, ఒక రూపాయి ఇచ్చేడు ఎప్పుడు పిలుస్తాడో దొర!

ఇంతలో తాసిల్దారు నూకరాజు బైటకు వచ్చేడు దేవుడు వచ్చినట్టు, అందరూ లేచి నిల్చొని దండాలు పెట్టేరు, బస్సులో నుంచి దిగినప్పటికన్న ఇప్పుడు బాగా కనిపిస్తున్నాడాయన అప్పుడు, సూర్యుడుని చిన్న మబ్బు కప్పినట్టు చెమట, ప్రయాణం బడలిక (దూరం పాతిక మైళ్లలోపే అయినా) అతడి ముఖంలోని కాంతిని తగ్గించింది ఇప్పుడు మబ్బు తొలిగిపోయింది ముఖం, సబ్బుతో తోముకుని, కాస్త పౌడరు పులుముకున్నాక (ఇవన్నీ బాత్ రూమ్‌లోకి, చెయ్యి ఊపగానే వచ్చేయి) కాంతి పుంజుకుంది.

అధికార కాంతితో మెరిసిపోతున్న సూర్యుడ్ని, ఎండని లక్ష్యపెట్టకుండా, అక్కడ మూగిన జనం తిలకించేరు డవాలా బంట్రోతు ఫైలుకున్న ఎర్ర తాడు విప్పేడు కాని దొరగారు ఫైలులోని కాగితాల కేసి దృష్టి సారించలేదు తనని చూసేందుకు వచ్చిన అభిమానులతో పిచ్చాపాటీలో పడ్డారు స్వీట్లు ప్లేట్లలో తీపీ, కారం పిండి వంటకాలు వచ్చేయి టేబిలుమీదికి. కూల్‌డ్రింక్సు వచ్చేయి కాఫీ తాగేవారికి కాఫీ వచ్చింది, ఒక అదృశ్య శక్తి కనపడని చేతితో వీటిని తెచ్చిపెడుతున్నట్టు, దొరగారికీ, దొరగారికి దగ్గరగా ఉన్న అర్హులయిన, కుర్చీలలో కూర్చున్న, సహృదయులకీ లవి అందించబడ్డాయి అనర్హులయిన తక్కిన బృందం, ఆ ఆరగింపులు చూసి ఆనందించి, చిరునవ్వులు చిందుతూ "అహా! దొరగారూ... వారి అనుంగు మిత్రులూ ఎంత చక్కగా తింటూ, ఆ దృశ్యం కనులారా కాంచ నిచ్చి మమ్మల్ని ధన్యులని చేస్తున్నారు... మేం ధన్యులం!" అనుకున్నారు.

లటక్ లటక్‌మని గులాబిజామన్‌లూ, రసుగుల్లాలూ, జిలేబులూ వారి నోళ్లలోకి వెళ్లి పోతూ ఉంటే సింహాద్రి నోటంట చొంగ కారింది ఆకలి ఉధృతమయింది ఈ దొర ఉద్యోగం తమా చెయ్యాలి అనిపించింది

ఇదిలా ఉండగా ఒక ఆటో వచ్చి ఆగింది. అందులోనుండి దిగిన టెరిలిన్ బట్టలలోని ముప్ఫయి అయిదేళ్ల మనిషిని చూసి రామన్న అదిరి పడ్డాడు. అతడి కెదురుగా వెళ్లి కాళ్లకి మొక్కి వేడుకున్నాడు... "మీ కాళ్ళకి దండాలు సిన్నదొరా! తమరే రచ్చించాల సిన్నబుగతా! నేకపోతే నా కుటుంబానికి తిండి ఉండదు దొరా!" కన్నీరు కార్చేడు.

చిన్నబుగత నల్లగా ఉన్నాడు. ముఖంమీద స్ఫోటకం గుంటలున్నాయి. చేతిలో గోల్డ్‌ఫ్లేక్ సిగరెట్ టిన్నుంది. చేతివ్రేళ్లకి, నల్ల ఆకారంలో నక్షత్రాలలా పొళ్ల ఉంగరాలు మెరుస్తున్నాయి. బాగా పట్టించిన కేంథర్‌డీన్ నూనె నల్లటి జుత్తుకి మెరుగు పెడుతోంది. జుత్తు ఉంగరాలు తిరిగింది. పెదవులు దళసరిగా వెడల్పుగా ఉన్నాయి. ముఖానికి రాసుకున్న పౌడరు, ఇది ముఖం, ఇది జుత్తు అన్న భేదాన్ని చాటుతోంది. కళ్లు ఎర్రగా ఉండడంవల్ల ఎప్పుడూ కోపంగానే కనిపిస్తాయి. ఆ ముఖాన్ని చూసి అతడ్ని ప్రేమించిన సుకుమారులు లేకపోలేదు. అతడు ఉంచుకున్న ఇద్దరు చిగురుబోడులలోనూ ఒకామెకి ఆ పెదవులంటే ప్రేమ. రెండో బోడికి అతడి ఎర్రటివాడి చూపులంటే ఇష్టం. వారలా అనగా, అతడికి తన పురుషత్వంమీద ఎనలేని విశ్వాసం! "ఆడదానికి కావల్సింది మగాడిలో అందం కాదురా గురూ! దాని పోషకకీ, దాని అందానికీ, విసురుకీ, గీరకీ దెబ్బ రాకుండా కాపాడుకొనేవాడినే, మన్మధుడని నమ్ముతుంది..." అన్న శృంగారీయం చిన్నబుగత, ఓబులయ్యది. ఆ శృంగారీయం ఒంట బట్టినందువల్లే, అద్దంలో తన ముఖం చూసుకున్నప్పుడు ఒక్క క్షణం గుండె ఆగినా, వెంటనే ఆత్మ విశ్వాసంతో మళ్లా కొట్టుకుంటుంది. మగాడికి కావలసిన అందాలేమిటి? మస్తుగా డబ్బు... సంఘంలో ఒక పొజిషను... ఒక స్టేటస్సు... ఆడదానికి జవాబు చెప్పగల సరసత! ఇవే... ఇవే తప్ప వేరొండు లేదు... అని ఢంకా బజాయించి చెప్పుకుంటాడీ చిన్నదొర.



తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగిన త్యాగరాజు ఉత్సవాలలో అన్నమాచార్య కీర్తనలను నృత్యరూపంలో మూడు గంటలపాటు ప్రదర్శించిన కూచిపూడి వ్యక్తి కుమారి కళ్యాణి, ఆమెతోపాటు బేబీ డాలీ కూడా నృత్యం చేసింది.

అతడికి నల్లటి స్త్రీలంటే మక్కువ. తెల్లటి లలనలంటే ద్వేషం. ఎందుకుట? అతడి నమ్మకం. నలుపు నలుపుని ప్రేమిస్తుంది, తెలుపు నలుపుని ద్వేషిస్తుంది. ద్వేషించకపోయినా తెల్ల అక్కలకి తగని గర్వం! తన పురుషత్వంమీద తనకి నమ్మకమున్నా, తెల్లటి ఆడవాళ్లంటే అతడికి ద్వేషం... వారిమీద తన ఆధిక్యత నిరూపించుకుందుకి, తన ద్వేషాన్ని ఆచరణలో పెట్టడానికీ, గాలించి గాలించి ఒక తెల్లటి సుందరాంగిని చేపట్టేడు. ఆ పుత్తడి బొమ్మ మెడచుట్టూ తాడు బిగించి ముళ్లు వేసేడు. ఆనాటినించీ ఆమెను తనకి అన్నివిధాలా వ్యతిరేక వ్యక్తిగా నిలబెట్టుకొని, దేవుడు తనకు చేసిన అన్యాయానికీ, ఆమెకి కలిగించిన న్యాయానికీ, శారీరకంగా, మానసింగా ఆమెను హింసించి, క్షోభ పెట్టి, అమానుష చర్యలు ఆమెమీద జరిపి, తన కసిని విషంలా కక్కేడు. ఏడాది తిరక్కుండా ఆ పిల్ల, పసుపుతాడు తెంపి, మెడకి ఉరితాడు వేసుకుంది.

"ఆయమ్మ పోనాది, ఆ యింట నచ్చిమీ పోనాది. ఆయమ్మ పోయిందనే పెద్దబుగత బెంగతో గుండెపోటొచ్చి పోనాడు!" అంటుంది రామన్న భార్య పైడమ్మ. ఓబులయ్య కనిపిస్తే, పసుపు పచ్చని ఆ 'నచ్చిందేవి' కళ్లకు కడుతుంది రామన్నకి. ఒంటిమీద బంగారం ఆమె రంగులో కలిసిపోయేది. జడలో నాగరం, నడుముకు వడ్డాణం, నుదుట కుంకుమ, కాళ్లకు పారాణితో పండగరోజుల్లో 'నచ్చిందేవి' కనిపిస్తే దూరంనించే ఆమె కాళ్లకు మొక్కి తను తెచ్చిన కూరగాయలు సమర్పించుకొనే వాడు. "బాగున్నావా రామన్నా" అని పలకరించేది. పిండివంటలు, అన్నం, కూరలు, పెట్టి యింటికి తీసుకెళ్లమనేది. "మా దొడ్డతల్లి!" అనుకుంటాడు రామన్న ఆమె గుర్తుకొచ్చినప్పుడు.

ముసలి బుగత పోయేక ఆస్తి పంపకం అయిపోయింది. చిన్న బుగత భాగానికొచ్చిన భూమి దున్నడం రామన్న వంతయింది. చిన్న బుగత 'సికాకులం' పోయేడు. అక్కడొక మంచి యిల్లు కట్టుకొని, మరొక తెల్ల పిల్లని పెళ్లాడేడు. కాని యీ పిల్ల మెట్రిక్ ప్యాసయి, కాలేజీలో చేరి, పెళ్లి కుదిరి చదువు మానిన వనిత. లోకంపోకడ తెలిసినది. తప్పతాగివచ్చి, తన గదిలో పెట్టి, శారీరకంగా హింసించబోయే స్థితి రాగానే తిరగబడింది. వెంటపెట్టి కొట్టేడు. మర్నాడే పుట్టింటికి (ఆ ఊరులోనే) వెళ్లిపోయింది ... కాలేజీలో మళ్లా చేరిపోయింది. బి. ఏ. ప్యాసయి, బి. ఇడి. పూర్తిచేసి అ ఊళ్లోనే పంతులమ్మగా చేరింది. "నా పెళ్లాన్ని నా దగ్గరికి పంపండి" అని మామని అడుగుతే, "నా అడ్డేముంది, తీసుకుపో" అని అతడన్నాడు. ఆమెకి మంచిమాటలు చెప్పి, తను మారిపోయేనని నమ్మిద్దామని చూసేడు. పులి బుర్రకి మేక బురఖా తొడుక్కొని మేక అరుపులు అరిచేడు. రావణ ముఖానికి రామ ముఖం 'మాస్కు' తగుల్చుకొని ప్రేమ డైలాగులు చెప్పేడు. అమె మోసపోలేదు. పులి బంగారుకంకణం చూపింది... అందుకుందుకి ఆమె వెళ్లలేదు. గోళ్లు లేవంది. నువ్వు ఎరువు తెచ్చుకుంటావంది యీామె. ఒకసారి మనిషి రక్తం రుచిమాసిన పులివి ... నువ్వెప్పుడూ

## కొలువు

సన్యాసివి అవవు అని వక్కాణించింది. బలవంతం చెయ్యబోతే పోలీసు రిపోర్టిచ్చింది. దాంతో కోర్టుకెక్కేడు భార్యతో సంపర్కపు హక్కులు కావాలని. అతడు తనని పెట్టిన బాధలకి నిదర్శనాలయిన మచ్చలనీ, వాతలనీ కోర్టువారికి చూపింది...విడాకులిస్తానన్నాడు. ఆమె ఒప్పుకోలేదు – మరో ఆడది నిన్ను పెళ్లాడి బలి అవడానికి వీలులేదంది.

ఇంట్లో తనకి గులాముగా ఒక తెల్లపిల్ల లేకపోయేసరికి అతడి అహంకారం దెబ్బతిన్నది. వెతికి వెతికి ఒక పిల్ల తండ్రిని బుట్టలో వేసేడు. ఒక తెల్లపిల్లకి గుడిలో పుస్తె కట్టేడు. పెళ్లి ఆడతానని మగాడు అనాలేకాని, వాడి కెందరు పెళ్లా లున్నారని కూడా అడక్కుండా, కూతుళ్ల బరువుని వదుల్చుకుందామని ఎగబడే తండ్రులు క్యూకట్టుకు వున్నంతవరకూ, ఓబులయ్యలు భయపడనల్సిందేముంది, మన వ్యవస్థలో? ఆమెను తెచ్చుకొని నెల అయింది. కట్టిన తాడు బిగిసేసరికి ఏడాధి అయినా పడుతుంది. అప్పుడు పులి పంజా చూపుతుంది.

కాళ్లముందు పీడ్డ రామన్నని క్రీగంట చూసి, కోపంగా ముఖం పెట్టబోయి, ఎదురుగా వరండాలోని దొర తనని గమనించడం గమనించి, ఒక చిరునవ్వుతో, "నా కాడెందుకు...? దొరకాడ ఏడు!" అని ముందుకు సాగేడు ఓబులయ్య. అంత ఎత్తున్న, అంత బలమున్న అయ్యవెళ్లి చిన్నదొర కాళ్లమీద పడడం సరైన పని అనిపించలేదు సింహాద్రికి. ఎప్పుడూ ఏ తప్పు చెయ్యని 'అయ్య' కెందుకు భయం? "లేరయ్యా! యెందుకే అట్టాగేడుస్తావ్? నాకూ ఏడుపొస్తుందే!" అంటూ లేపేడు.

రామన్న లేచి, కళ్లు ఒత్తుకుని అడిగేడు... "బుగత కాళ్లమీద ఏలరా పడనేదు? ఆల్లంతా దొరలు! ఆల్ల దయుంటేనే మనం బతగ్గలం! దొర కాళ్లమీద పడుమీ?" అని హెచ్చరించేడు. సింహాద్రి జవాబివ్వలేదు. చింతచెట్టు నీడ ఇప్పుడు చల్లగా లేదు వాడికి. దోమలూ, ఈగలూ దొరనీ, చిన్న దొరనీ చూసి భయపడి చింతచెట్టు కిందకి వచ్చేసేయి. ఈ పట్టంకూడా వాడికిప్పుడు బాగు లేదు... "దొరలొచ్చినకాడ్నుండి అంతా మారిపోనాది..."

ఓబులయ్యని, నూకరాజు చిరునవ్వుతో పలకరించి ఉచితాసనం చూపడం సింహాద్రి చూసేడు. ఆ చెట్టుకింద తనూ అయ్యా ఉదయనించి పడున్నా ఎవడూ తమని గమనించలేదు. దొర, అయ్యకేసి చూడనైనాలేదు. వేగం పనైపోతే, వేగం అమ్మ దగ్గరికి వెళ్లిపోవాలనిపించింది. ఇక్కడ ఊపిరాడడం లేదు.

"ఓహో! ఓబులయ్యగారా! రండ్రండండి!" అంటూ నూకరాజు, ఓబులయ్యని ఆహ్వానించడంలో ఆరంభమైన తంతు ఇంకా ఆరంభంలోనే ఉంది.

"మీరు వస్తున్నట్టు కబురందగానే నిన్న సాయంత్రమే వచ్చి రాత్రి కుండిపోయేను. ఇక్కడ మా బంధువులున్నారు. అన్ని సదుపాయాలూ

జరిగేయికదా, వెంకన్నా! మరో రౌండు కాఫీ అందరికీ ఇయ్యి!'' అంటూ ఈ సదుపాయాలలో తన వంతు ఉన్నట్టు హింటిచ్చేడు ఓబులయ్య.

నూకరాజు కళ్లు తేరమోడ్చి, చిరునవ్వు నవ్వేడు. దాని అర్థం ఇది. ''తెలుసున్లేవోయి నీ సంగతి! ఇక్కడ నీవాళ్లేవీధిలో ఉన్నారో... రాత్రి ఎక్కడున్నావో అన్నీ నాచారులవల్ల నాకు తెలుస్తూనే ఉన్నాయి.'' నవ్వగానే, ముందు పన్నొకటి ఊడిందని తెలుస్తోంది. పోయిన పన్నుకి మారుగా ఒక బంగారు పన్ను వచ్చి వెలిసింది. ఆ పన్ను పోయిన వైనం గుర్తించి, చిత్రవిచిత్రమైన కథలు ప్రచారంలో ఉన్నాయి. కొరగానివాడికి ముఖ్యమైన అంగాల కొరత ఏర్పడ్డా ఎవరూ గమనించరు... కాని మేల్దొరలకి తుమ్ము వచ్చినా ఊరల్లా గమనిస్తుంది. అతడి దుఃఖం ఊరందరికీ దుఃఖమే. అతడు కోప గిస్తే ఊరల్లా వణుకుతుంది. పన్ను గురించి ప్రచారంలో ఉన్న కథలు రెండూ శృంగారపర మైనవే. పెద్దల గాథలు రసవత్తరంగానే చెప్పు కోడం పిన్నలకి ఆనందం. నీకు పవరూ, పరపతీ, పైసా ఉంటే ఉండొచ్చుగాక — కాని ఆడదాని ముందు నువ్వు లొటలొటే, అనుకొని ఒక సమా నత్వాన్ని సాధించగలుగుతాడు మానసికంగా.

మొదటి కథ: బంట్రోతు వెంకన్న పెళ్లాం రంగికీ, దొరకీ లంకె ఉంది. వెంకన్న, నెలకి రెండు వారాలు ఆఫీసులో కాపలాగా పడుకుందుకి రాత్రుళ్లు పోగా, అతడి స్థానాన్ని ఇంటిదగ్గర దొర ఆక్ర మిస్తాడు. ఇంటిదగ్గర ఏదో సాకు చెప్తాడు. వెంకడి కది తెలుసు. ఆడారి మొగుడు, ముసలి సరసుడితోనూ విసుగెత్తిన రంగి ఒక వస్తాదుని పట్టింది. వాడికి అదంటే మక్కువ. ఇంకో పైవాడిని అది చూస్తే అసూయ. ఒకనాటి రాత్రి అనుకోకుండా ఊడిపడి తలుపు కొట్టేడు. తెరవకపోతే ఒక తాపుతన్ని ఊడగొట్టేడు. మంచి రసపట్టులో వున్న దొర సగం బట్టలతో పెరట్లోంచి దవుడు తీసేడు. వస్తాదు యిద్దరినీ ఉతికేసేడని వినికిడి (ఆ చీకట్లో). వాడే ఆ పన్ను ఊడకొట్టేడుట. కాదు, పెరట్లో పడి ఊడకొట్టుకున్నాడంటారు కొందరు.

రెండో కథ: పెళ్లాం అంటే దొరకి అమిత భయం. ఒకప్పుడామె ఒక వెలుగు వెలిగించినా, ఇప్పుడామెకి మొగుడు ఖరీదైన స్వంత వస్తువు. వస్తాదుకి బదులు ఆమే వచ్చి తలుపు కొట్టిందిట. ఆమె గొంతు వినగానే నూకరాజు చీకట్లోకి పరుగు తియ్యగా ఆమె అతడిని వెంటపెట్టింది. ఇంటికి చేరుకున్నాక పెద్ద రసాభాసా జరిగింది. ఆమే ఆ పన్ను ఊడకొట్టిందిట.

ఈ రెండు కథలలోనూ మొదటి కథే శ్రోతల కిష్టం. రంగి సరసత గురించి చెప్పుకుందుకి ఎంతో మసాలా వుందందులో. దొరగారి రసికత ఓబులయ్యకి తెలీనిదికాదు. అందుకే నర్మగర్భంగా అన్నాడు ... ''అయ్యా! రాత్రికి మీరు యిక్కడ వుండిపోవాలి! ... తప్పదు! మంచి సినిమా నడుస్తోంది!''

దొరల పలుకులలో ఛెళుకులు చూసే అనుభవం లేని కుర్ర ఆర్. ఐ. ''అవును సార్! పిక్చరు చాలా మంచిది. శతదినోత్సవం జరుపుకుంటుంది!'' అని వంతపాడేడు.

''హీరోయిన్ ఎవరు?'' నూకరాజు ప్రశ్నించగా, దానికీ రెండర్థాలున్నాయని తెలియని ఆర్. ఐ. ''వాణిశ్రీ సార్!'' అన్నాడు. నూకరాజు పెదవి విరవడం గమనించి, ''చాలా చక్కగా నటించింది సార్!'' అన్నాడు. ''కొత్తముఖాలు రావాలయ్యా!'' అని దొర ఓబులయ్యవేపు చూడగా...

''రాకేమండి! సైడ్ హీరోయిన్‌గా అంటే సైడ్ హీరోకి జంటగా, ఒక అమ్మాయి వేసింది బాబూ! ఒక ఊపు ఊపేసిందనుకోండి! ఏం ఏక్షనేం ఏక్షను! ఆ కళ్లలోనే వుంది సార్ కులుకంతా!''

ఆర్. ఐ. కి ఆ సైడ్ హీరోయిన్ నటన సుతరామూ యిష్టంలేకపోయింది. వెకిలిచేష్టలూ ఆదీనీ. నటనలో వైవిధ్యం లేదు. ఈ ఓబులయ్య దొరని ఎందుకనో వుంచుదామని చూస్తున్నాడు, ఇతగాడు రాత్రి ఇక్కడ మకాంవేస్తే తన చేతిది ఒక పచ్చనోటు ఆరిపోతుంది. ఈ ఓబులయ్య బుడ్డి ఖరీదు అరవైయ్యా పెట్టుకుంటే, డిన్నరుకి సరంజామా తనేదో తంటాలుపడతాడు. రేపు ఉదయం బ్రేక్‌ఫాస్టు! తను దొరగారి ఉపవాసాన్ని విరిచేసరికి తన నడుం విరుగుతుంది. జపాన్ నైలక్స్ చీరకోసం పెళ్లాని కిద్దామనుకున్న డబ్బు యీయనగారి రాత్రి సరదాకి ఆరిపోయేటట్టుంది. ''ఏమో ఏం చేస్తారో నాకు తెలీదు. నాకు కావల్సింది ఫారిన్ చీర!'' అంది ఇరవైయేళ్ళ నిండని టీనేజ్డ్ భార్య. ఆ ఆజ్ఞని ఉల్లంఘించడం ఎవరి తరం? కాని దొరగారి దయవల్ల తప్పేటట్టు లేదు.

''అయితే మీరు వుంటారన్నమాటేనా?'' ఓబులయ్య ఆశగా చూసేడు.

''చెప్పలేనయ్యా! మా ఆవిడ తాలూకా బంధువులు రేపు ముఖలింగాన్ని దర్శిస్తామంటు న్నారు ... నే వెళ్లకపోతే గృహలక్ష్మి, కనకదుర్గ అవుతుంది!'' అని జోక్ వెయ్యగా అందరూ పగలబడి నవ్వేరు.

ప్రభుత్వం తనకిచ్చిన కాలాన్ని యీవిధంగా సద్వినియోగపరుస్తూ, ప్రజా కార్యాచరణ చేస్తూ, మధ్య మధ్య ఫైలు తిరగేసి ఆర్. ఐ. ని ఏదో ప్రశ్నలువేస్తూ కాగితంమీద రాసుకుంటూ కచేరీ జరుపసాగారు నూకరాజుగారు. ఆ కాగితాలమీద నున్న ఆర్. ఐ. రిపోర్టుమీద దొరగారు సంతకం పెట్టగానే అది ఆర్డరయిపోతుంది.

కాగితంమీద సంతకం పెట్టగానే తత్సంబంధ మైన ఈగ, బెల్లం పట్టుక ఎగిరిపోతుంది. ఆ మనిషి ఉన్నా, మరి తన జోకులకి నవ్వడు. తన ముఖం మరి అందంగా అగుపడదు. అందువల్ల ఏ కాగితం మీద ఏ సమయంలో సంతకం పెట్టాలో నూకరాజుకి తెలుసు. ఒక టాపిక్‌లోంచి మరో టాపిక్‌లోకి కుప్పిగెంతులు వేస్తూ చదరంగంలోని పావులని తన కంట్రోల్‌లో ఉంచుకుంటున్నాడు. రాత్రికి ఇక్కడుంటే రేపు బస్సులో కూర్చున్నాక, సభికులందరూ చుట్టూ ఉండగా, ప్రజలు చోద్యాన్ని చూస్తూ ఉండగా సంతకాలు పెట్టి, ''పోనీవోయ్!'' అని అతడు అనడమేమిటి బస్సు వేగాన్ని పుంజుకుం టుంది. తన చుట్టూ ఉన్న ఈగలకి ఎవరి కెంత బెల్లం ఇవ్వడమో, లేదా ఖారంపులమడమో మనస్సులో అతడు ఒక 'నిర్ణయా'నికి వస్తాడు. ఈ క్షణమున్న అనుగ్రహం మరుక్షణం ఆగ్రహంగా మారవచ్చు, సంభాషణాక్రమంలో, అది ఆ ఈగల ప్రవర్తనబట్టి ఉంటుంది.


పాతికేళ్ల ఉద్యోగానుభవంలో నూకరాజు ఎన్నో సత్యాలని తెలుసుకున్నాడు. వాటిలో కొన్ని మచ్చుకి ఇక్కడ చెప్పొచ్చు అతడు మనస్సులో అనుకున్న భావాలే.

1. వీరంతా నా చుట్టూ నాట్యం చేస్తూ ప్రేమచూపులు చూస్తూ, తీపి కబుర్లు చెప్తున్నది నా అందం చూసికాదు. నా దగ్గర వారికి పనికొచ్చే పవరుంది కాబట్టి మూగేరు... అలా ప్రవ ర్తిస్తున్నారు.

2. ఈ దరఖాస్తులలో వీళ్లు రాసినవి అన్నీ పచ్చి అబద్ధాలు. ఎవడూ నిజాన్ని కాగితంమీద సిరాతో రాయడు. నా సంతకం చేయించి నల్లటి అబద్ధాలని, స్వచ్ఛమైన నిజాలుగా మార్చుకుందుకి వీరంతా నా అడుగులకి మడుగు లొత్తుతున్నారు.

3. వీరు ఇప్పుడు చెప్పే ప్రతి మాటకీ, వారు మనస్సులో అనుకున్నది వ్యతిరేకమైన మాట.

(29వ పేజీ చూడండి)





'ఓ మనిషీ తిరిగి చూడు'లో
మురళీమోహన్, ఈశ్వరరావు, మోహన్‌బాబు

# శోభన్‌బాబు విచిత్ర వేషధారణ !

[25వ పేజీలో బొమ్మ చూడండి]

శ్రీ లక్ష్మి ప్రొడక్షన్స్ నిర్మించిన "రాజు వెడలె" వర్ణ చిత్రంలో శోభన్‌బాబు విచిత్ర వేషధారణ గావించారు. గమ్మత్తయిన గెటప్‌లో కనిపించి, ప్రేక్షకులను నవ్వుల నదిలో ముంచెత్తుతారు.

లోక కళ్యాణార్థం శ్రీమన్నారాయణుడు దశావతారాలు ఎత్తినట్టే, దుష్ట శిక్షణార్థం శోభన్‌బాబు విచిత్ర వేషం ధరించారు.

ఇంతవరకు శోభన్ ధరించని వింత పాత్రను "రాజు వెడలె" చిత్రంలో పోషించారు.

రాజు వెడలె రథసకు అంటూ పూరుమీద దండెత్తి, ఆ వూర్లో జరిగే అన్యాయాన్ని అరికట్టే ప్రయత్నంలో మారువేషం ధరించారు, హీ-మాన్ చిత్రంలో అర్ధభాగం వింత వేషాన్ని ధరించి, చిలిపి చేష్టలతో, మాయమంత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటారు, శోభన్.

"రాజు వెడలె" చిత్రంలో శృంగారానికి జయసుధ, కరుణకు జయప్రద ప్రాతినిధ్యం వహించారు. నవ్వుల విభాగాన్ని రాజబాబు, దుష్ట విభాగాన్ని సత్యనారాయణ నిర్వహించారు.

## నేపాల్‌లో పాటలు ?

నేపాల్‌లో పాటల చిత్రీకరణ అనుకున్నారు గాని, ప్రభుత్వం అనుమతి యివ్వనందున, అరకులోయ, విశాఖపట్నం మున్నగుచోట్ల చేశారు. గోదావరిలో ఒక పాటను చిత్రీకరించారు.

మహదేవన్ సంగీతం ఎంత సారస్యంగా వుంటుందో, సత్యానంద్ సంభాషణలు అంత స్వీటుగా వున్నాయి అని ప్రేక్షకులు ఒప్పుకుంటారు.

## అభిమానులకు కృతజ్ఞత

"మంచిమారాజు"ను "రాజు వెడలె"గా మార్చినందుకు, వందలాది ప్రేక్షకులు హర్షాన్ని వెలిబుచ్చినందుకు, వారందరికీ నిర్మాత పూర్ణచంద్రరావుగారు, దర్శకుడు తాతినేని రామారావుగారు పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు. "రాజు వెడలె" చిత్రంలోని పాటలను ఆదరిస్తున్న శ్రోతలకు అభినందనలు తెలుపుతున్నారు.

## జూన్ విడుదల !

చిత్రం విడుదల తేది గూర్చి రోజూ ఎంద వుత్తరాలు వస్తున్నాయి. జూన్ మొదటి వారంలో "రాజు వెడలె" చిత్రం లక్ష్మి ఫిలింస్ ద్వారా విడుదల అవుతుందన్న వార్తను పూర్ణచంద్రరావు తెలిపారు.

## మంచి బాబాయ్ !

"ఖయిదీ బాబాయ్" చిత్రాన్ని నిర్మించి, ఆ రోజుల్లో రికార్డ్ కలెక్షన్సను చవిచూచిన శ్రీ బాలాజీ చిత్ర అధినేతలు బాబుల్‌నాథ్, జె. లక్ష్మణరావుగార్లు యీతూరి "మంచి బాబాయ్" చిత్రాన్ని నిర్మించ బూనుకున్నారు.

"మంచి బాబాయ్" చిత్రం షూటింగు ఆంధ్రదేశంలోని అందమైన గ్రామాలలో జరగగలదని, దర్శకుడు టి కృష్ణ చెప్పారు.

కథను విన్న కథానాయకుడు శోభన్‌బాబు "సూపర్బ్" అని ప్రశంసించారు.

"అక్టోబరు నవంబర్ డిశంబర్" మాసాల్లో "మంచి బాబాయ్" షూటింగు జరిపేందుకు వీలుగా శోభన్ కాల్‌షీట్లు యిచ్చారు.

గ్రామంలో తలలో నాల్కగా వుంటూ, అందరి మన్ననలు పొందే వుత్తముడుగా శోభన్ "మంచి బాబాయ్" చిత్రంలో కనిపిస్తారు.

ఈ చిత్రానికి సత్యానంద్ సంభాషణలను, మహదేవన్ సంగీతాన్ని సమకూర్చగలరని నిర్మాత బాబుల్‌నాథ్ చెప్పారు.

## ఆలస్యం ఎందుకని ?

గత మూడు సంవత్సరాలుగా మళ్లీ చిత్రాన్ని నిర్మించకపోవడానికి కారణం ఏమిటని బాబుల్‌నాథ్ గారిని అడిగాను.

"సరయిన కథ దొరక్క, బిజీగా వున్న కథానాయకుడ్ని విసిగించడం యిష్టంలేక" అన్నారాయన.

## మొనగాడు పాటలన్నీ

"హిట్" అవుతాయి "సోగ్గాడు" చిత్రంలోని అన్ని పాటలు హిట్ అయినట్టే, "మొనగాడు" పాటలన్నీ బెస్టు అనిపించుకుంటాయి.

విజయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ నిర్మిస్తున్న "మొనగాడు" వర్ణ చిత్రం షూటింగు ఏప్రిల్‌లో పూర్తయింది. చిత్రంలోని పాటలను విన్నాను. అన్నీ "తేనె" వలె వున్న నిజాన్ని పాఠకులకు తెలుపుతున్నాను. "మహదేవన్ బాబు సుశీల" గార్ల సమిష్టి కృషి ఫలితంగా ఆచార్య ఆత్రేయ డాక్టర్ నారాయణరెడ్డి గార్ల కవితకు పరిమళం అబ్బింది.

రాబోయే చిత్రాలలో "మొనగాడు" బంపర్ కాగల యోగ్యతను బడసియున్నది.

'హీ-మాన్' ద్విపాత్రాభినయం, మంజుల ...





జయసుధల అందాల సోయగం, ఊటీ సుందర దృశ్యం, కొత్తరకం సాహసం "మొనగాడు" చిత్రంలోని పేయింగ్ పాయింట్స్

"ఖయిదీ బాబాయ్" చిత్రాన్ని చక్కగా చిత్రించిన టి కృష్ణ "మొనగాడు" చిత్రాన్ని మరింత ఆసక్తికరంగా రూపొందించారు

"మొనగాడు" చిత్రానికి జి కె రాము ఛాయాగ్రహణాన్ని, మహదేవన్ సంగీతాన్ని, కుదరవల్లి కళను, సత్యానంద్ సంభాషణలను నిర్వహించారు

ఈ చిత్రంలో శోభన్, మంజుల, జయసుధ, రోజారమణి, అంజలీదేవి, రాజబాబు, రావుగోపాలరావు, ప్రభాకరరెడ్డి, కాంతారావు, శ్రీధర్, అల్లురామలింగయ్య, సాక్షిరంగారావు, కె వి చలం, శ్రీదేవి ముఖ్య పాత్రలను పోషించారు

జనావళిని ఆకర్షించే "మొనగాడు" వర్ణ చిత్రాన్ని త్రివిక్రమరావు నిర్మించ, లక్ష్మి ఫిలింస్ విడుదల చేస్తారు.

## సంవత్సరానికి ఒక చిత్రం

శోభన్‌బాబుగారు కాల్‌షీట్లు యివ్వగలిగితె, సంవత్సరానికి ఒక చిత్రం నిర్మించే ఉద్దేశ్యం విజయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ అధినేత త్రివిక్రమరావుకు వుంది

సంవత్సరానికి ఒక చిత్రం చెయ్యాలన్న అభిప్రాయం శోభన్‌బాబుకు వుంది.

## ఓ మనిషి తిరిగిచూడు

"స్టార్ డైరెక్టర్" దాసరి దర్శకత్వంలో రూపొందుతున్న మరొక సంచలన చిత్రమే "ఓ మనిషీ, తిరిగిచూడు" ఈ చిత్రానికి కథ, మాటలు చిత్రానువాదం నారాయణరావు సమకూర్చారు

పట్న జీవితంకన్న పల్లె జీవితం ఆనందాన్ని, ఆరోగ్యాన్ని యిస్తుంది అనెడి అంశంపై, ప్రధాని గారి ఇరవై అంశాల కనుగుణంగా "ఓ మనిషీ, తిరిగిమాడు" కథ అల్లబడింది





'రాజు వెడలె'లో శోభన్‌బాబు

## ముగ్గురు పాలేర్లు

"ఓ మనిషీ, తిరిగిచూడు" చిత్రంలో ముగ్గురు పాలేర్లుగా మురళీమోహన్, ఈశ్వరరావు, మోహన్‌బాబు నటిస్తున్నారు ఆ ముగ్గురినీ కన్న తల్లిగా నిర్మల నటిస్తుంది సహాయ పాత్రలను గోకిన రామారావు, జి ఎస్ మూర్తి (స్టేజి నటుడు) పోషిస్తున్నారు

భాగ్యనగరంలో నిర్మింపబడుతున్న నేటి తరం చిత్రం "ఓ మనిషీ, తిరిగిచూడు" దిడ్డి శ్రీహరి రావుకు కీర్తిని, కాంతాన్ని యివ్వగలదు

## యువకుల్లారా ! లేవండి !

హిట్ చిత్రాల దర్శకుడు, ప్రజలకు ఇష్టుడు అగు దాసరి కలం రాసిన మరొక అపురూపమైన కథ "యువకుల్లారా ! లేవండి "

ఈ కథకు మాటలను రాసి, చిత్రానువాదం సమకూర్చి, దర్శకత్వం నిర్వహిస్తున్నారు నారాయణరావు

## గాయత్రి ఆర్ట్ ప్రొడక్షన్స్ !

అధినేత గుప్త ప్రభాకరరావు పై కథను చలనచిత్రంగా నిర్మిస్తున్నారు జూన్ నుండి షూటింగు ప్రారంభం

పూర్ణా పిక్చర్స్‌లో ముఖ్య వ్యక్తిగా వుంటూ, ఆఫీసు యొక్క గౌరవ మర్యాదలను కాపాడుతూ 'మంచివాడు' అనిపించుకుంటున్న హరగోపాల్ ఈ చిత్రానికి సమర్పకుడు

"యువకుల్లారా ! లేవండి" చిత్రానికి ప్రముఖ గాయకుడు బాలు సంగీత దర్శకునిగా పదవీస్వీకారం చెయ్యడం ముదావహం అగ్ర దర్శకుని వద్ద అగ్ర గాయకుడు కొత్త పదవిలో అద్వితీయుడు అనిపించుకోవాలి

## ఇదెక్కడి న్యాయం !

శ్రీ లలితా మూవీస్ నిర్మిస్తున్న చిత్రానికి దర్శకుడు దాసరి యిడిన బలే చక్కనిపేరు యిది ఈ చిత్రాన్ని జగదీష్‌చంద్రప్రసాద్ నిర్మిస్తున్నారు

అన్నపూర్ణా స్టుడియోస్‌లో "ఇదెక్కడి న్యాయం" షూటింగు జరపాలని, నిర్మాత ప్రసాద్ ప్రయత్నిస్తున్నారు

సమాజంలో పురుషులకు ఒక న్యాయం స్త్రీలకు వేరొక న్యాయంగా వుండడం అన్యాయమని నిరూపించే ఒక స్త్రీమూర్తి జీవిత కథే "ఇదెక్కడి న్యాయం ?"

ఈ చిత్రానికి దాసరి అన్నీను సంగీతానికి రాజేశ్వరరావు, ఛాయాగ్రహణానికి కె. ఎస్ మణి అధిపతులు

మురళీమోహన్ ద్విపాత్రాభినయం ప్రత్యేకత నటించిన కొద్ది చిత్రాలలో జయాన్ని చవిచూచిన వర్ధమాన నటి తల్లీ కుమార్తెగా నటించగలదు



సంగీతదర్శకుడైన యస్. పి. బాలసుబ్రహ్మణ్యం 'దాసరి'తో ముచ్చటిస్తుంటే చూస్తున్న నిర్మాత.

## దాసరి సృష్టి మరో కురుక్షేత్రం

"కురుక్షేత్రం" అనగానే భారతం గుర్తుకొస్తుంది కానీ, దాసరి "మరో కురుక్షేత్రం" పేరిట ఒక సంచలన చిత్రాన్ని వడ్డే రమేష్‌గారికి డైరెక్ట్ చేస్తున్నారు.

"నేటి సంఘంలో యువతరం ఎలా ఉన్నారు, ఎలా వుండాలి, ఎందుకిలా అయ్యారు ఇలా కావడానికి కారకులెవరు" అనెడి నిత్యజీవిత సంఘటనలపై కథ నల్లారు, నారాయణరావు.

"విభిన్న మనసత్వాలు, వైరుధ్య స్వభావాలు గొప్ప అయిదురబ్బాయిలు, అయిదుగురమ్మాయిలు యీ చిత్రంలోని పాత్రధారులు

జులై నుంచి "మరో కురుక్షేత్రం" షూటింగు ప్రారంభమవుతుంది

"పాడవోయి భారతీయుడా" చిత్రంలో వడ్డే రమేష్ పార్టనర్ అన్న నిజం పాఠకులకు తెలుసు



'మన్మథ లీలలు'లో జయప్రద

## సినిమా

### జయప్రద మన్మథలీలలు

''యవ్వనం కాటేసింది'' చిత్రాన్ని నిర్మి[illegible] శ్యాంప్రసాద్ ఆర్ట్స్ పిక్చర్స్ వారు యి[illegible]రి ''మన్మథ లీలలు'' కలర్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు

మొదటి చిత్రాన్ని తెలుగులో అగ్ర దర్శకుడు రూపొందించారు రెండవ చిత్రాన్ని తమిళ చిత్ర రంగంలో అగ్ర దర్శకుడు బాలచందర్ డైరెక్ట్ చేస్తున్నారు

''అంతులేని కథ'' ఫేమ్ జయప్రద ముఖ్య పాత్రను పోషిస్తున్న ''మన్మథలీలలు'' వర్ణ చిత్రం యువతరాన్ని ఉత్తేజపరచగల కథాంశం గొని యున్నది

''మన్మథలీలలు'' చిత్రాన్ని ''విజయ'' బాపినీడు నిర్మిస్తున్నారు

### ఛాయాగ్రాహకుని చిత్ర నిర్మాణం

[illegible] యిరవైమూడున ఒక శుభ [illegible] జరిగింది ఇంతదనుక ప్రముఖ ఛాయాగ్రాహకునిగా వున్న ఒక వ్యక్తి నిర్మాత అయ్యారు అందరికీ అయినవాడు, కొందరికి ఆత్మీయుడు అయిన ఆ వ్యక్తి పేరు రామకృష్ణ

ఆరుమాసాల క్రితంనాటి మాట అన్నపూర్ణా స్టుడియో అధినేత రామకృష్ణను 'నిర్మాతగా మారు' అని ఆశీర్వదించారు

అక్కినేని ఆశీర్వాద బలంతో ఆవిర్భవించిన సంస్థకు సూర్యశ్రీ పిక్చర్స్ అని పేరు పెట్టారు

లోకానికి వెలుగునిచ్చేవాడు సూర్యుడయితే, లోకంలో గౌరవాన్ని తెచ్చేది ధనం అన్న నిజాన్ని ఎవరూ కాదనలేరు తన సంస్థలో రెండు దివ్య శక్తులను ఇమిడ్చారు, నిర్మాత కె ఎస్ రామకృష్ణ

హైద్రాబాద్ అన్నపూర్ణా స్టుడియోస్‌లో సూర్యశ్రీ పిక్చర్స్ వారి షూటింగు మే ఇరవైన ప్రారంభమై, వరుసగా ఇరవైఒక్క రోజులు జరుగ గలదన్న వార్తను, నిర్మాత రామకృష్ణ చెప్పారు

### రామకృష్ణ జయప్రద !

ప్రధాన జంటగా నటిస్తున్న సూర్యశ్రీ పిక్చర్స్‌లో సత్యనారాయణ, రాజబాబు ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు ఈ చిత్రానికి విక్టరీ మధుసూదనరావు దర్శకుడు మాటలను సత్యానంద్, సంగీతాన్ని మహదేవన్ సమకూర్చ, కళను జి వి సుబ్బారావు, కూర్పును జి జి కృష్ణారావు ఆదుర్తి హరనాథ్ నిర్వహిస్తారు

తనకు అన్నివిధాలా సలహాలను, సహాయాన్ని అందిస్తూ, తన్నొక నిర్మాత చెయ్యడానికి అనుకూలించిన అక్కినేనిగారిని ''మనుషుల్లో దేవుడు''. అంటారు రామకృష్ణ

### కురుక్షేత్రం మహాయజ్ఞం

మాధవీ పద్మాలయా కంబైన్స్ (సినిమా స్కోప్) ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న ''కురుక్షేత్రం'' చిత్ర నిర్మాణం మహాయజ్ఞం లాంటిది

హీరో కృష్ణ, ఆయన సోదరులు కార్య సాధకులు అయ్యుండ, చిత్రనిర్మాణం నిర్విఘ్నంగా సాగక ఏం చేస్తుంది ?

''కురుక్షేత్రం'' చిత్రాన్ని ''నభూతో నభవిష్యతి''గా రూపొందించడానికి కమలాకర కామేశ్వరరావు, సముద్రాల, రవికాంత్, ఆదినారాయణరావు తీవ్ర కృషి చెయ్యడంలో జయాన్ని చవిచూడగల ప్రజ్ఞావంతులే !

కృష్ణుడుగా తనకొక ప్రత్యేకతను ప్రేక్షకుల్లో నచ్చేందుకు, శోభన్‌బాబు తపస్సు చెయ్యనున్నారు అర్జునుడుగా కృష్ణ కచ్చితంగా సరిపోగలరు.

పాంచాలి పాత్రకు జమునను ఎంపికచెయ్యడం ఎంతేని శుభావహం ద్రుపదరాజ పుత్రిగా జమున స్థానంలో మరొకర్ని వూహించలేము

వెండితెర అతిరథ, మహారథ, అర్ధరథులు ''కురుక్షేత్రం'' చిత్రంలో పాల్గొంటున్నారు. కర్ణుడుగా రామకృష్ణ, దుర్యోధనుడుగా సత్యనారాయణ, రుక్మిణిగా చంద్రకళ, సుభద్రగా విజయనిర్మల, ఉత్తరగా జయప్రద, కుంతిగా అంజలీదేవి నటిస్తున్నట్టు, మాధవీప్రసాద్ చెప్పారు

జూన్‌లో షూటింగు ప్రారంభమై, నవంబరు కల్లా పూర్తిచేసి, సంక్రాంతి కానుకగా ''కురుక్షేత్రం'' వర్ణ చిత్రాన్ని అందివ్వాలనుకుంటున్న నిర్మాతల కోర్కె సఫలీకృతమై, ధన వర్షాన్ని, కీర్తి వర్షాన్ని కురిపించుగాక !

మాధవీ ... పద్మాలయా కంబైన్స్ వారి యీ నహత్తర ప్రయత్నాన్ని, మంచిమనసున్న ప్రేక్షకులు దీవించడం తథ్యం



'మగాడు'లో రామకృష్ణ, అంజలి

OBM/5800 TL

"మా చిన్న పిల్ల చలాకీగా, ఆరోగ్యంగా, చురుగ్గా పెరగాలని నాకోరిక. అందుకే నేను రోజూ ఆమెకు బోర్న్‌విటా ఇస్తాను."



"ఇప్పుడు ఆమెకు తగ్గట్టుగా ఉండేందుకు నాకూ బోర్న్‌విటా అవసరం"

"...మా మొత్తం కుటుంబం రోజూ రెండు పూటలా బోర్న్‌విటా త్రాగుతుంది. నాభర్త అదే కావాలంటారు. ఎందువలనంటే, దానిలో మాల్టు, పాలు, గ్లూకోస్ మరియు పంచదారతోపాటు బోర్న్‌విటా సమృద్ధమైన కోకో కలిగియున్నది. ఆయన అంటారు అత్యంత శక్తిభరితమై దొరుకునట్టి ఆహారాలలో కోకో ఒకటి అని, మరియు బోర్న్‌విటా ఏ ఇతర మాల్టుకలిగిన ఆహార పానీయంకన్నా అధికంగా కోకో కలిగియున్నది. బోర్న్‌విటాలోని కోకో దాన్ని మరింత రుచికరం చేస్తుంది. మా చిన్న పిల్లకి అదంటే ఎంతో ఇష్టం—నాకు తెలుసు అది ఆమె యొక్క కండరాలు, ఎముకలు మరియు మెదడు పెరుగుదలకు అవసరమై, అమూల్యమైన పోషకత్వమంతా ఆమెకు చేకూరుస్తుందని. ఇంతేకాక బోర్న్‌విటా ఏ ఇతర ఆహార పానీయములకన్నా ఎంతో పొదుపైనది గూడా. నేను కప్పుకు రెండు చెంచాలు వేస్తాను. (మిగతా ఆహార పానీయాలలోలాగా) కాని నా బోర్న్‌విటా డబ్బా చాలా ఎక్కువ రోజులు వస్తుంది. వాడి చూడండి మీకే తెలుస్తుంది."




క్యాడ్‌బరీస్

# బోర్న్‌విటా

**శక్తి ఉత్సాహం మరియు రుచికోసం ఆదర్శమైన ఆహార పానీయం.**

ప్రతి డబ్బాకు అధికమైన కప్పులు,
ప్రతి కప్పులో అధికమైన రుచి !



'పొగరుబోతు'లో వాణిశ్రీ, శోభన్

## సినిమా

### అనంతలక్ష్మి తర్వాతి చిత్రం

అనంతలక్ష్మి కంబైన్స్ నిర్మించిన ''ఈకాలపు పిల్లలు'' చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించారు మంచి చిత్రాన్ని నిర్మించినందుకు, నిర్మాత భాస్కరరావును అభినందించారు

మంచి మాటలు రాసిన సత్యానంద్‌ను, మంచిగా నటించిన రామకృష్ణను ప్రేక్షకులు పదే పదే ప్రశంసించారు

''విజేత'' దగ్గుపాటి భాస్కరరావు తన తర్వాతి చిత్రాన్ని జులైలో ప్రారంభించడానికి నిర్ణయించారు

నిర్మాత రాసిన కధకు సత్యానంద్ మాటలను సమకూర్చగలరు

అనంతలక్ష్మి కంబైన్స్ తలపెట్టిన తర్వాతి చిత్రంలో హీరోగా రామకృష్ణ నటించగలరని, లక్ష్మీదీపక్ దర్శకత్వం నిర్వహించగలరని, భాస్కర రావు చెప్పారు



'ఒక దీపం వెలిగింది'లో ఒక దృశ్యం

### మంచికి మరో పేరు

శ్రీరామకృష్ణ చిత్ర ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న ''మంచికి మరో పేరు'' చిత్రం ''మే'' షెడ్యూలు పూర్తయ్యేసరికి, ఆరు రీళ్లు తయారయిందన్న వార్తను, నిర్మాణ నిర్వాహకుడు విజయా జగన్నాథ్ చెప్పారు

### అన్నదమ్ములుగా ఎన్టీఆర్, రాజు

''మంచికి మరో పేరు'' చిత్రంలో అన్నదమ్ములుగా ఎన్టీఆర్, కృష్ణంరాజు నటిస్తున్నారు తల్లిగా జి వరలక్ష్మి నటిస్తున్న యీ చిత్రంలో నాగభూషణం, సత్యనారాయణ, ప్రభాకర రెడ్డి, అల్లురామలింగయ్య, ముక్కామల, జయమాలిని సహ పాత్రధారులు చిత్రంలో నాయికలిద్దరు వాటిని ప్రభ, పద్మప్రియ పోషిస్తున్నారు

రామకృష్ణ పాత్రలో ప్రత్యేకత వుంది

''నటరత్న'' పాత్రను ప్రేక్షకులు మరువలేరు పాపులర్ స్టార్ ఎన్టీఆర్‌కు యీ చిత్రంలోని పాత్ర మరింత పేరు నార్జించిపెడుతుంది

''మంచికి మరో పేరు'' చిత్రానికి కథ, మాటలు, కొన్ని పాటలు ఆరుద్ర వ్రాశారు సంగీతానికి రాజేశ్వరరావు, ఛాయాగ్రహణానికి ఇషాన్‌ఆర్య ఆధిపత్యం వహిస్తున్నారు సి ఎస్ రావ్‌గారి దర్శకత్వంలో ''మంచిక మరో పేరు'' అందాల బొమ్మగా తయారవుతూంది.

అందరు మెచ్చే అందమైన చిత్రాన్ని అందిస్తున్న నిర్మాత ఎస్. మనోహర్‌గారికి ఆర్థిక విజయం తథ్యము.

### దొంగల దోపిడి

త్రిమూర్తి ప్రొడక్షన్స్ రంగుల్లో నిర్మిస్తున్న యాక్షన్ చిత్రానికి ''దొంగల దోపిడి'' అని పేరు పెట్టారు

''ఆంధ్రా జేమ్స్‌బాండ్''గా వినుతికెక్కిన కృష్ణ యొక్క డాషింగ్, డేరింగ్ నటన్ను యీ చిత్రంలో చూడొచ్చు ''గ్లామర్ క్వీన్'' మంజులను చూచి మూర్ఛపోగలరు

యాక్షన్ చిత్రాలను తీయడంలో అద్వితీయుడు, అని అందరిచేతా అనిపించుకున్న కె ఎస్. ఆర్ దాస్ ''దొంగల దోపిడి'' చిత్రాన్ని బాక్సాఫీస్ హిట్ చెయ్యడానికి పూనుకున్నారు

ఈ చిత్రానికి భమిడిపాటి మాటలు, సత్యం సంగీతం, పుష్పాల ఛాయాగ్రహణం నిర్వహిస్తున్నారు సహాయ పాత్రలను నాగభూషణం, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, పద్మనాభం పోషిస్తున్నారు

### మాస్ చిత్రం!

''దొంగల దోపిడి'' చిత్రంలో మాస్ అప్పీల్ అంశాలు విరివిగా వున్నాయి. శృంగార, హాస్య, వీర రసాలు వున్న యీ చిత్రాన్ని అందరూ ఆనందించగలరు మానసోల్లాసాన్ని కలిగించే ''దొంగల దోపిడి'' చిత్రానికి నిర్మాతలు సాంబశివరావు బాబ్జి గారలు

— శ్రీనివాస్

# డాక్టర్ సలహాలు

— డా॥ కె. వెంకటేశ్వరరావు

టి ఎస్ ఆర్ — గుత్తి

ఆరు నెలల క్రిందట మావారికి మెడక్రింద కోభిలాంటి మచ్చలు బూడిదరంగులో మొదలయినవి క్రమంగా అవి మెడ అంతా అల్లుకుపోతున్నాయి ఇవి వళ్లంతా వస్తాయేమోనని భయముగా వున్నది దీనికి ఏమిచెయ్యాలి ?

★ ఇలా తెల్లటి మచ్చలకి ఆయుర్వేద శాస్త్ర రీత్యా, కేంద్రీయ జాతీయ — వైద్య విధానాల అనుసంధాన సంస్థ (సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ రిసెర్చ్ ఇన్ ఇండియన్ మెడిసిన్ — న్యూఢిల్లీ) వారిచే దేశంలో కొన్ని కేంద్రాలలో నమ్మతగిన మందుని వాడుతున్నారు ఫలితాలుకూడ నేను స్వయాన చూశాను గనుక నమ్మకంగా బాగున్నవనే చెప్పాలి

మద్రాసులో పై సంస్థ నిర్వాహకంలో వున్న కేంద్రం పేరు — విలాసం

డా లక్ష్మీపతి యూనిట్, (ఫర్ రిసెర్చ్ ఇన్ ఇండియన్ మెడిసిన్, సి సి ఆర్ ఇ ఎం హెచ్ )

ది వాలంటరీ హెల్త్ సర్వీసెస్, మెడికల్ సెంటర్, అడయారు, మద్రాసు 600020

ఈ కేంద్రం పనిచేసే కాలం—ఉదయం 10గం నుంచి సాయంత్రం 5 గం ల వరకు ఆదివారాలు, కేంద్ర ప్రభుత్వ శెలవురోజులు మినహా పైవిధంగా తెల్లని శోభిమచ్చలు నిరంతరంగా వున్నవారికి — ఇదే సమాధానం అని, దీనిని గురించి యిక ఉత్తరాలు వ్రాయవద్దని, ప్రతి ఒక్కరికీ వ్రాయలేనందుకు క్షమించమనీ విన్నవించుకొంటున్నాను

డి ఎల్ — విశాఖపట్నం

నాకు 4 సం ల క్రితం నుండి రోజూ గట్టిగా నాలుగుసార్లు విరేచనము అవుతుంది కొద్దిగా కంగారు, భయమూవేస్తే వెంటనే రెండు మూడు సార్లు విరేచనాలు అవుతాయి 4 ఏళ్ల క్రితం ''బేరియం మీల్ ఎక్సరే'' తీయించుకున్నాను ఏమీ లేదన్నారు

★ ''ఇంటస్టైనల్ హర్రీ'' అనే దానివలన గాని, ''అనొరెక్సియా నెర్వోసా'' అనే ''రోగం'' వల్ల గాని, థైరాయిడ్ గ్రంధి ఎక్కువగా పని చేయటంవల్ల గాని (థైరోటాక్సికోసిస్) యిలా ఎలుమార్లు మలవిసర్జన జరుగవచ్చును భయానక కారణాలవల్ల ఏర్పడేదానికి పైన వ్రాసిన మొదట రెండూ ముఖ్య కారణాలు దాదాపు ఇవి మానసిక ఆందోళనను తెలియచేస్తాయి జీర్ణకోశంలో ఏమీ మార్పు లేకపోవడం ఈ రెండు రోగాలకీ ప్రత్యేకమే! ఆహారంలో కారం, పులుపు తగ్గించండి క్రమ క్రమంగా స్వయంకృషితో పలుమార్లు మలవిసర్జన చేయటాన్ని, త్రోసిపుచ్చటానికి ప్రయత్నిస్తే మంచిది,

పి ఎమ్ - విడుపులపాడు

కొంతమందికి కొన్ని ఇంజక్షన్లు చేస్తే చేసినచోట గడ్డలు కడతాయి ఎందువల్ల ? లోపం మందుదా ? రోగి శరీర తత్వమా ? లేక మందు యివ్వబడిన విధంలో తేడావల్లనా ?

★ ఇంజక్షన్లు చేసినచోట గడ్డలు గా ఏర్పడటం - వాడబడిన మందుమీద ముఖ్యంగా ఆధారపడి వుంటుంది కాని మీరే వ్రాసినట్లుగా మిగతా రెండు కారణాలు కూడా కొంతవరకు కారణాలవటం సహజంగా జరిగేదే కాని ఒక విషయం ముందుగా గుర్తుంచుకోవాలి ఎవరూ కూడా కావాలని క్రొత్తగా యేదో రోగాన్ని తీసుకు వస్తారని అనుకోవటం పొరపాటు ఇంజక్షన్లు యివ్వగానే ఆచోట బాగా రుద్దటం, వాపు ఏర్పడితే వెనువెంటనే వేడినీళ్ల కాపుపెట్టడం చాలా అవసరం

ఎస్ ఎస్ ఆర్ -- కర్నూలు

'బోన్ కాన్సర్' అంటే ఏమిటి ? అది ఎలా వస్తుంది ? దాని లక్షణాలు ఏమిటి ? వ్యాధి ప్రథమ దశలోనే వున్నచో పూర్తిగా నివారణ చెయ్యవచ్చునా ?

★ సాధారణంగా ''కేన్సర్'' అంటే పుట్టకురుపు అని అర్థంకాబట్టి ఎముకలలో ఈ కురుపు ఏర్పడటం - మీరు వ్రాసిన బోన్ కేన్సర్ అవుతుంది ఎముకలు మొదలయిన కొన్ని శరీర భాగాలలో ఏర్పడే కేన్సర్‌ని ''సార్కోమా'' అని వైద్య శాస్త్రంలో వ్యవహరింపబడుతుంది వాపు, నెప్పి, నెత్తురు కారటం, నడవలేకపోవటం లేక పని చేయలేకపోవటం (బాధింపబడిన భాగాన్నిబట్టి) యీ ఎముకలకి వచ్చే ''సార్కోమా'' లక్షణాలు

ఏ విధమైన కేన్సర్ అయినా, ఎంత త్వరగా కనుగొని వైద్యం చేయటం జరిగితే అంత ఎక్కువ కాలం జీవించడం జరుగుతుంది ఒకవేళ వైద్యం చేయడంవల్ల అంగలోపం (తీసివేయటంవల్ల) ఏర్పడినా, మిగిలిన భాగాలని, ఉపయోగపరచుకో గలగటం వల్ల ఉపయోగకరంగా జీవనం గడపగలుగుతారు పూర్తిగా నివారణ జరుగుతుందని, నిశ్చయంగా చెప్పటం, ప్రస్తుత విజ్ఞానందృష్ట్యా చాలా కష్టం

---

4 రేపు నేను ఈ సీటు వదిలిపెడితే, ''అయ్యో ! నూకరాజుగారూ, కులాసానా ?'' అనన్నా ఎవడూ అడగడు

5 ఇక్కడ బంధువులూ, మిత్రులూ, ఇతరులూ అన్న బేధాలు ఉండవు అందరూ ఒకటే ఈ పదవు ఉన్నంత కాలం అందరూ ఏదో ఒక స్వలాభం కోసమే చుట్టూ చేరతారు

6 రేపు ఎవడన్నా ఒక చిన్న రాయి నామీద విసిరినట్టయినా, నేను సాధువులా ఉండిపోయినట్టయినా, అందరూ బండరాళ్లే విసురుతారు

7 నా మంచీ, నా ఉద్యోగపు భద్రతా, నా పురోభివృద్ధీ మొదట చూసుకున్నాకనే మరెవడి కన్నా మేలు చేసేది

ఈ మూల సూత్రాలని నూకరాజు ఆకళింపు జేసుకున్నాడు ఏ ఎండకా గొడుగు పట్టగలడు వరతనాట్యం చేస్తూ దశావతారాలు ఎత్తగలడు అందుకే గుమస్తాగా చేరినా, ఈ పొజిషన్‌కి రాగలిగేడు

సూర్యుడు ఏనాడయో పెరటివేపు దిగి, ''ఇంక ఇంటికి పోతాను శెలవా పిల్లలూ ?'' అని అడుగుతున్నాడు చూడకు చూడకు, అని మబ్బులు అడ్డొస్తున్నాయి మేం చూస్తాం అని కాకులు తక్కిన మిత్రులని పిలుచుకవచ్చి కిందని ఏమన్నా పొరపాటున రాల్చరా అన్న ఆశతో చింతచెట్టుమీద మూగేయి

# కొలువు

(23వ పేజీ తరువాయి)

''ఎవడోయి యీ రాజయ్య ? రాజుకి అయ్య అయినాకూడా యితడికి వచ్చిన ఆపదేమిటి ?'' అని ఒక విట్టు విట్టేరు దొరగారు ఆ విట్టు ఎన్నో చిన్నసైజు బాంబుల్లా పేలింది పకపకల శబ్దం తగ్గేక వెంకన్న వెళ్లి ఒక గావుకేక వేసేడు ''రాజయ్యా !''

ఆ పిలుపు వినడమేమిటి రాజయ్య అనబడే వ్యక్తి క్రిందనున్న లఖరి వర్గంలోంచి ముందుకు వచ్చి ''దండాలు బాబు ! నేనే రాజయ్యని !'' అని నమస్కారం చేసేడు వాడు నేలమీద సాష్టాంగ పడలేదు ధైర్యంగా నిలబడ్డాడు

''నీదే వూరు ?'' దొరగా రడిగేరు ''ముకలింగం బాబూ !'' ''ముఖలింగమా ? రేపు మేం అక్కడికి వెళ్లబోతున్నాం ఈశ్వర దర్శనానికి !'' ''దయచేయండి దొరా ! ఎంతేళ కొస్తారో సెప్తే తమ సేవ జేసుకుంటాను !'' దొరగారు ప్రసన్నులై ''ఏమిటి నీ కష్టం ?'' అనడిగేరు

రాజయ్య చెప్పేడు తన పొలాన్ని పెద్ద రైతు ఎలా కాజేద్దామని చూస్తున్నాడో, రాజయ్య తండ్రికి అప్పు యిచ్చిన డబ్బుకి చెల్లుకింద అసలు తన అయ్యా ఏ అప్పూ ఎప్పుడూ చెయ్యలేదు రాజయ్య చెప్తున్నాడేకాని దొరగారి దృష్టి ఇటు లేదు దొరగారు ఒక సిగరెట్టు ముట్టించి పొగ వదుల్తూ ప్రక్కనున్న వారితో చిరునవ్వుతో సంభాషిస్తున్నారు రాజయ్య చెప్పడం పూర్తయింది ''ఏమంటావయ్యా ఆర్ ఐ ?'' అని చూసేరు తాసిల్దారుగారు

''గ్రామ కరణం రికార్డునుబట్టి ఆ భూమిని రాజయ్య తండ్రి, తిమ్మయ్యకి తణకా పెట్టినట్టు తెలుస్తోందండి రాజయ్య తండ్రి వెయ్యిరూపాయలు అప్పు తీసుకున్నట్టు తిమ్మయ్య కాగితాలు చూపుతున్నాడు వేలిముద్రే ననుకోండి దాని మీద నడ్డీతో కలిసి ఐదెకరాల ఖరీదుకి సరిపోతుంది ఆ రోజులలో వెయ్యి యీ రోజులలో ఐదు వేలంటాడు తిమ్మయ్య, పొలం ఖరీ దెక్కువయిందండీ ''

''ఆ వేలిముద్ర నా అయ్యదికాదు దొరా !'' రాజయ్య అడ్డొచ్చేడు

''నీ అయ్య వేలిముద్ర వకలు నీదగ్గరుందా ?''

''నేదు దొరా ! నా మనస్సే సాచ్చికం ! ఆకాశం, బూమీ సాచ్చికం ఆ బూమి నాది అబద్దం సాచ్చికం పుట్టించి తిమ్మయ్యా భూమి తేసుకోవాలని సూత్తున్నాడు తమరే కాపాడాల !'' యీసారి రాజయ్య ధైర్యం పూర్తిగా సడలగా, నిటారుగా వున్నవాడు కుంగిపోయి, ముందుకి వెళ్లి దొర కాళ్లమీద పడ్డాడు [ ఇంకా వుంది ]

ఈమధ్య నే వోసారి తమిళ నటుడు శివాజీ ది గ్రేట్ బెజవాడ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ సభ్యుల ను ఉబ్బేసి– "నేను సోపేస్తున్నాను అనుకోకండి.. యిది నా మైండులో మాట" అన్నాడు. సోపెయ్యడం అంటే .."సోపు" వేయడం అనిట . అంటే 'కాకా' పట్టడమని అర్థంట! ఈమధ్య ఎన్నో పదార్థాల యదార్థాలుపోయి అర్థాలే వేరులే అన్నట్టు వేరే అర్థాలు వాడుకలోకి వస్తున్నాయి సినిమా సాహిత్యకారులు, అదే కోవలో వుంటున్న మహా ప్రసిద్ధులైన రచయితలు కొందఱు– యీ పదాల ఔచిత్యానౌచిత్యాల ప్రసక్తి లేకుండా– కథల్లోకి ఎక్కిం వేస్తున్నారు కూడా . కొంతకాలం క్రితం హిందీ బయస్కోపులు చూస్తూ–అందులో 'బాస్టర్డ్' 'హరావ్ జాదా' అన్న మాటలు విరివిగా రాసేస్తున్నారు. "మ్యోరో" అని గోలెట్టి రెవ్యూల్లో మెలికలు తిప్పి నుడికారాలు నూరి రాసినవాళ్లల్లోనే నేనూ వున్నాను ..కాని యీ మధ్య మన బయస్కోపుల్లోకి యువర్ ఫాదర్, యువర్ మదర్‌లు విరివిగా దిగి పాపులర్ అయిపోవడమే కాకుండా అదేదో ఘనకార్యం సాధించామనుకొంటున్నారు అటు నిర్మాతలు యిటు సెన్సారువారు కూడా [అనుకోటంలేదా? మరి ఎలా ఈ మాటలను పూతపదాలుగా వదిలేసి నట్టు ] అదంతా వేరే సణుగుడు - దాన్నలా వుంచండి పదార్థాల యదార్థాలుగాక వేరర్థాలతో ప్రాచుర్యం పొందిన మాటలు కొన్ని చూద్దాం...

కాకా : అంటే సోపు' వేయడం అంటే "తోమడం" అంటే తెలిసిపోయిందిగ.

మందు : అంటె మెడిసిన్ కాదు విస్కీ బ్రాందీ, బీరు యిత్యాది

అనుపానం : సదరు మందులోకి శాఖాహారులు మాంసాహారులుకూడా తినే" ముక్కా చెక్కా మరియు మిరపకాయబజ్జీలు."

మందుకొట్టడం : అంటే పై పదార్థాలు సేవించడమట. మందు తాగాడంటే మెడిసిన్ సేవించారనిట! అమాయకంగా 'యీమధ్య!మందు పుచ్చుకుంటున్నాన'ని ఎవరేనా అన్నా ఎదుటివాడు యింత మొహం వెలిగించుకుని నవ్వేస్తున్నాడు వోహో అలాగా అంటూ. .

యమ · యమధర్మరాజు కాదు 'చాలా' అని అర్థం ఎమర్జంట్ లోని యమ

# సామాన్యుని సణుగుడు

## అర్థాలె వేరులే...

యిప్పుడు యమ జోరుగా వుంది గురూ యమ బాగుంది,లేదా యమా'గా వుంది లోకి మారిపోయింది 'యమా'తోపాటు వచ్చే మరో నుడికారపు రంగులిక

గురూ: అంటేస్నేహితుడు– చనువున్న తోటి ప్రయాణీకుడు, మురానాయకుడు, సహచరుడు యిత్యాది

బాస్ : గురూకన్న పై హోదా, గలవాడు మానసికంగానో భౌతికంగానో యువతలివాడి మీద ఆజ్మాయిషీ గలవాడన్నా.

బోరు : వినుగు బోరుకొట్టటం · విసిగించటం...

పిట్ట : వయసులోగల అమ్మాయి ... వ్యభిచార గృహాలకు ఎత్తుకుపోబడిన దురదృష్టవంతురాలుకూడా యీమధ్య పిట్ట, సీతాకోక చిలుక అన్నవి అవుటాఫ్‌డేట్ అయిపోయి కొందరు అభ్యుదయ రచయితల ధర్మమాని యింకా కొన్ని పత్రికలు వెయ్యడానికి యిష్టపడని 'మాట' విరివిగా వాడేస్తున్నారు ·

భజన : పబ్లిక్‌గా స్తోత్రం చేయడం అంటే బహిరంగ దధ్ప్రయోగం అన్నమాట.

క్లాసు: "క్లాసుగా వుందిగురూ;" "యమక్లాసుగా వుంది గురూ !" "మరీ అంత క్లాసుపిక్చర్ మాస్ చూడరుగురూ" "అంతా 'క్లాసు' వాడుమాతో రాదు" – యీ ఉదాహరణలతో 'క్లాసు' నానార్థాలు తెలిసే వుండాలి మరి.

మాసు : "'మాస్' అంటే ప్రజానీకం" ప్రేక్షకజనం వోటర్‌లు, పౌరకులు

ప్యాసింజెరు: యిదివరకే విపులంగా యీ శీర్షికలో దీన్ని గురించి చెప్పుకున్నాం.

కంపెనీ ఇంత యదార్థ వ్యతిరేకమైన పదార్థం సంతరించుకున్న మాట మరొకటి లేదు.. కంపెనీ అంటే ఆధునిక వ్యభిచార గృహం బ్రోతల్ అన్న మాటకి యిది 'క్లాసు' మాటట!

మామూల్ : లంచం, పారితోషికం, యిందులో శ్రీరామనవమి దసరాలాంటి పండుగ మామూళ్లు మాత్రమేగాదు అన్ని రకాల లంచాలు–అయితే ఒక ఫిక్స్‌డ్ రేటున్నదైతేనే మామూలు ఒకపనికి యింత అని అలాకాకుండా అడపాతడపా అందజేసే దక్షిణ అయితే దాన్ని 'మేత' అనాలిట!

డిగ్రీ · గ్రేడు. క్లాసు అన్న మాటకి పర్యాయపదాలు.

షంటడం : అంటే సతాయించడం. లాగించడం: అంటే మంచిభోజన ప్రియత్వం గలవాడు తినడం. కొన్ని సందర్భంలో 'వెళ్లిపోడం' కూడా ఎందుకంటే లారీలు, వ్యాగన్‌లు అవీ లాగిస్తారుగా, అలా గా యీ 'ఉనువును'కూడా లాగిస్తాంటన్నమాట పాడు ప్రాణంచేత మనం వెళ్లిపోడానికి [ పూర్వం విద్యార్థులు మట్టేస్తానుగురూ అనేవారు అంటే వెళ్లిపోతానని అర్థం ] లవ్వాడటం ప్రేమించడం మొదలు అమ్మాయిని టీజ్ చేయడం దాకా యీ మాటలకి విస్తృతార్థాలున్నాయి. తెరమీద హీరో హీరోయిన్‌ల 'రొమాన్స్'ను వర్ణించటానికి యిదేమాట వాడుతారు

ఇంకా కొన్నిమాటలు గంధస్థంకానివి, అసలు ఎలా ఉద్భవించాయో! దేనికి తత్సమాలో దేనినుంచి 'తద్భవాలో' తెలీనవి వున్నాయి దూడెయ్యడం (దూడ వెయ్యడం) సభల్లోను నాటకాలలోను ఆడబడటం, స్పూనరిజం వగైరా లకి పొరపాటు చేశాడు అండానికి యిలా అనడం కద్దు 'చెయ్యివ్వడం' అంటే యిస్తాననో వస్తాననో చెప్పి ఎగనేయడం అన్నమాట యిలాంటివి యింకా ద్వితీయ శ్రేణి ప్రాచుర్యంలోనే వున్నవి చాలా వున్నాయి. సరే యిదేనా తెనుగు ? పార్యగ్రంథాలు, బోధన భాష తెనుగుగ చేసియిచ్చే పరీక్ష పత్రాలు చూస్తే మరోరకం తెనుగు మనకి కనపడుతుంది ప్రతి తెనుగు ప్రశ్నకీ పైన యిచ్చిన యింగ్లీషు అసలు ప్రశ్న చదివితేతప్ప ప్రశ్న భావమేమిటో హరిబ్రహ్మాదులకి కూడా అర్థంకాదూ . అదంతా కదిపితే కందిరీగల పుట్ట

/ వీరాజీ /

**పెద్ద సీరియల్**

# బాంధవ్యాలు

**త్వరలో**


ఎం.ఎస్. శ్రీరామ్ సమర్పించు
సూర్యచిత్ర కంబైన్స్
దర్శకుడు, సంగీత దర్శకుడు
ఎం.ఎస్. శ్రీరామ్
నిర్మాతలు
ఎం. సత్యవతీదేవి
బి. రామకోటేశ్వరరావు
సహనిర్మాతలు
కె. వెంకటరత్నం
కె. అరుణ
ఆంధ్ర: సువర్ణా ఫిలింస్
KalaMandir

# కనుక క్షమించండి!

పాలడుగు వెంకటేశ్వరరావు



మోహన్రావు నన్ను కలవటమే ఈ కధకు కారణం. నేను ఒక సాయంత్రం బజారుకు వెళ్తావుంటే వెనుకనించి ఎవరో పేరు పెట్టి పిలిచారు తిరిగిచూసి అశ్చర్యపోయాను మోహనావు ఆదరాబాదరాగా వచ్చి నన్ను కలిసాడు అతను ఈ వూరొచ్చి పది రోజులయిందట బెజవాడ నుంచి అతనికి ఈ వూరు ట్రాన్స్ఫరయిందిట! కాసేపు మాట్లాడాక–

'సెటిల'యేటప్పటికి ఇన్నాళ్ళు పట్టింది మిమ్మల్ని కలుసుకోవాలని అనుకుంటు వున్నాను. మీ ఎడ్రసు నాకు తెలీదు ఇంతకీ మీరు ఎక్కడ వుంటున్నారు? చెప్పండి' అన్నాడు ఆప్యాయంగా చెప్పాను.

'నేను ఇంటికొచ్చి కలుస్తాను. మాట్లాడుకుందాము వస్తా' అని చెప్పి వెళ్ళిపోయాడు

మోహనరావు బెజవాడలో వుంటువున్నప్పుడు ఒక మిత్రుడి ద్వారా అతనో సరిచయమయింది అప్పుడు అతను వర్తమాన రచయిత ఎంతో వుషారుగా, ఆప్యాయంగా ఎన్నో కబుర్లు చెప్పాడు; సాహిత్యానికి సంబంధించిన కొన్ని విషయాలు మాట్లాడుకున్నాము. మేము ఆ తర్వాత ఒకసారి రచయితల సభలో మరోసారి కలుసుకున్నాము. ఆ రెండు రోజులు అతను నన్ను వదలిపెట్టలేదు. 'గురూగారూ! గురూగారూ!' అంటూ నా వెనకాల్నే తిరిగాడు అప్పుడే నేను వర్తమాన సాహిత్యపు తీరు తెన్నుల గురించి పేపరు చదివాను. అది విని మోహనరావు నన్ను ఎంతో మెచ్చుకున్నాడు. 'గొప్పగా గుద్దారు సార్' అంటు మెరుస్తు వున్న కళ్ళతో తెగ పొగడాడు. అప్పుడు నేను చదివినదాని సారాంశం ఇది.

'సాహిత్యము ఒక కళ. అది సమాజాన్ని ప్రతిబింబించాలి. సాంఘిక సమస్యలకి అద్దం పట్టి చూపి పరిష్కార మార్గాన్ని సూచించాలి. అన్యాయాన్ని వేలెత్తి ఖండించాలి. దరిద్రుల, బాధాతప్తుల, కన్నీళ్ళు తుడిచి ఓదార్చాలి. అలాకాక నేలవిడిచి అది వూహాలోకాల్లో, గగనవీధుల్లో విహరించినట్లయితే అది సమాజానికి ఒక మత్తు మందులాగ అవుతుందేగాని అది తన ధ్యేయాన్ని ఏ మాత్రం నెరవేర్చదు. ఆ విధంగా అది నిరుపయోగమే అవుతుంది. నిజమే.

అయితే కళ అన్నది ఒక శక్తిమంతమయిన సాధనం. దానికి కొన్ని వుండవల్సిన విలువలు వుంటాయి. ఆ విలువల్ని నిలుపుకున్నప్పుడే అది కళగా రాణిస్తుంది-బలంగా తన ప్రభావాన్ని చూపించుతుంది. అప్పుడే అది తన కర్తవ్యాన్ని నిర్వర్తించగల అవకాశం వుంటుంది మానవ శ్రేయస్సే ఆ కర్తవ్యం.

సాహిత్యానికి ధ్యేయాలు వుండాలి–సామాజిక శ్రేయస్సుని గురించిన లక్ష్యాలు వుండాలి.

ఈ సమాజమూ, దాని సమస్యలూ అనాదిగా వుంటూనే వున్నాయి. అయితే, కాలంతో పాటు సమాజపు తీరు తెన్నులు అనేకమయిన మార్పులు చేర్పులకి గురవుతూ వస్తున్నాయి. వివిధమయిన పరిణామాలు చెందుతువున్నాయి. అందువేతే ఒకనాడు ఈ సమాజము ఎదుర్కొన్న సమస్యలు ఈనాడు లేవు. ఈనాడున్నవి రేపుంటాయని నమ్మకం లేదు. అందుచేత ఈ సామాజిక శ్రేయస్సునుగురించి ఒక కళ నెరవేర్చదల్చుకున్న బాధ్యతలు ఒక కాలానికి నిర్దేశింపబడటానికి వీలులేదు. అలాగ జరిగితే ఆ ప్రయోజనం కేవలం తాత్కాలికమయినట్టిదే. అందుచేత శాశ్వతమయిన విలువల్ని గురించిన ఆలోచన అవసరం.

తన విలువల్ని విస్మరించి కేవలం ప్రచారానికి మాత్రమే ప్రాధాన్యం ఇచ్చిన రోజున ఏ కళయినా తన అస్తిత్వాన్ని కోల్పోవడం తధ్యం. అప్పుడు అది తన లక్ష్యాన్ని నెరవేర్చ

జాలని నీరసస్థితిని అందుకుంటుంది; కేవలం ప్రచారంగానే వుంటుంది.

ఇజాలు తాత్కాలికమయినవి. నిజాలే కళకి ప్రాతిపదిక లవాలి. కనుక ఇజానిజాల్లో ముడిపడిన తాత్కాలికమయిన లక్ష్యాలనేగాక శాశ్వతమయిన గమ్యానుద్దేశించిన మానవ శ్రేయస్సు కోసమే మన సాహిత్య కృషి జరగటం, ఆ సాహిత్యం తన విలువల్ని నిలుపుకొనటం చాలా ముఖ్యం...'

ఈ ప్రతిపాదనని కొంతమంది హర్షించారు. అయితే - కేవలం ఇజాల్నే అంటిపెట్టుకున్న చాలామంది మొహం అదోకలాగ పెట్టుకొన్నారు.

నేను నా వుద్దేశాల్ని అలాగ వెల్లడించడం వలన నేను చాలామంది మిత్రులనుంచి దూర

## ....కనుక క్షమించండి!

మయినానని ఆ తర్వాత నాకు అర్థమయింది.

ఇది గత విషయం.

మర్నాడు సాయంత్రం అనుకున్నట్టుగానే మోహనరావు వచ్చాడు.

అప్పటికి వెంకటకవి, కృష్ణమూర్తి, రంగాచారి అక్కడ్నే వున్నారు. వాళ్ళు నా మిత్రులు. మా వెంకట కవి కొన్ని కావ్యాలు రాసేడు. కృష్ణమూర్తి కథకుడు. అతని కథలు పుంఖాను పుంఖాలుగా పత్రికల్లో వస్తున్నాయి. రంగాచారి నవలా రచయిత. అందర్నీ మోహనరావుకి పరిచయం చేసాను. అయిదుగురం టీ త్రాగి చాలాసేపు మాట్లాడుకున్నాం. అనేక విషయాలు చర్చించుకున్నాము. అప్పుడే మోహనరావుకి ఒక ఆలోచన వచ్చింది – 'స్నేహ సాహితి' అన్న చిన్న సంఘం నెలకొల్పుకున్నాము. వీలయినంత తరచుగా కలుసుకుని 'సాహిత్యాన్ని గురించి చర్చించుకోవటం, పరస్పరావగాహన' ఆ సంఘం లక్ష్యాలుగా ఏర్పరచుకున్నాము. తరచు కలుసుకోవటం మొదలుపెట్టాము. ఆ తర్వాత మా సంఘంలో ఔత్సాహికులయిన రచయితలు మరికొందరు చేరారు.

వాళ్ళల్లో 'రాత్రశ్రీ' ఒకరు.

'రాత్రశ్రీ'ని మోహనరావు తీసుకొచ్చాడు. అతను కొన్ని 'ఆకలి కవిత'లు రాసాడట. చాలా వుత్సాహంగా ప్రారంభించబడిన, మా సంఘంలో ఆ తర్వాత తర్వాత ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. కాలం గడిచిన కొద్దీ అవి మరింత పెరిగేయి.

రాత్రశ్రీకి వెంకటకవికి వాదనలు ప్రారంభమయి చివరికి అవి తగూలాటలుగా మారాయి. పరసం అరసమయింది చివరికి. మా గొడవకి టౌను హాలు దద్దరిల్లేది!

వెంకటకవి, రంగాచారి, కృష్ణమూర్తి ఒకవైపూ—వాళ్ళవైపున కొందరు.

మోహన్రావు, రాత్రశ్రీ మరొకవైపూ—వీళ్ళ వయిపున కొందరు.

నేను అటూ ఇటూ సర్దటానికి తంటాలు పడేవాణ్ని. ఒకసారి—

'నీ బూజు కవిత్వం ఎవడు చదుతాడు?' అన్నాడు రాత్రశ్రీ దురుసుగా.

'నీ ఆకలి రాతలు ఎవడిక్కావాలి?' అంత దూకుడుగాను అన్నాడు వెంకటకవి.

కొనండి


# ఎవరెడి జీవన్-సాథీ

ఇత్తడి టార్చి

## యుగ యుగం వెలిగేది యుగ యుగం మన్నేది

**జీవన్-సాథీయొక్క సుందరమైన దేహం:**

దళసరైన ఇత్తడి గొట్టము, దానిపై క్రోమియం పాలిష్. దానియొక్క మన్నికను గూర్చి చెప్పనవసరం లేదు. ప్రతిక్షణం నిమిషం మీ చేతులలో మెరిసేది.




**జీవన్-సాథీ రిఫ్లెక్టర్**

స్వచ్ఛమైన ఇత్తడిది—తెల్లగా తళతళలాడేది—కొంచెం కూడ —ఎప్పుడూ నల్లబడనిది. అందుకే ఫోకస్‌లో వివిధమైన మచ్చలు నీడలు ఉండవు— మరియు కాంతిని కూడా చాలా ప్రకాశవంతంగా వెదజలుతుంది.

**జీవన్-సాథీ స్విచ్:**

ఇతర టార్చిల స్విచ్‌ల కంటె మూడింతలుగా మేలైనది మరియు మన్నికైనది. ఎన్నిసార్లు కావాలన్నా నొక్కి వదలండి అయినాకూడ చెక్కుచెదరనిది.






నం. 950

## ఎవరెడి జీవన్-సాథీ

లోపల, బయట—అతి దిట్టమైనది

OBM-4714A TEL

## ....కనుక క్షమించండి!

'అలా అనకు. దేని విలువ దానిదే. 'అన్నీ కావాల్సిందే' అన్నాను.

'చెప్పావులేవయ్యా. నీ ఫార్ములా కథలూ నువ్వూ' విరుచుకుపడ్డాడు రాత్రశ్రీ.

'అయితే నీ పేదరపులే కథలా ?!' అరిచాడు రంగాచారి.

'నీ నల్ల మందు నవలలూ నవలలేనా ?' 'అయితే వినండయ్యా, రాత్రశ్రీగారి రాతలున్నూ, మోహనరావుగారి గిలుకులున్నూ మాత్రమే అచ్చుమయిన సాహిత్యం. ఎందుకంటే వాటిల్లో స్లోగన్సు ఎక్కువ. వినండి. తరించండి.' వెంకటకవి ఎత్తిపొడిచాడు.

వెంకటకవీ, రాత్రశ్రీ జుట్లు పట్టుకున్నారు. మిగతావాళ్లు వుద్రేకపడ్డారు.

వెంకటకవి పంచె వూడిపోయింది. రాత్రశ్రీ చొక్కా చిరిగిపోయింది' అలిసిపోయి ఇద్దరూ బూతులు కూసుకున్నారు. గోల గోలగా అయింది.

వాతావరణం భీభత్సంగా మారిపోయింది.

అంతలో –

'ఆగండి' అన్న మధురస్వరం వినపడింది.

అందరూ తల ఎత్తి చూసారు. ప్రశాంతత లలముకుంది. గంభీరత చోటు చేసుకుంది. పంతొమ్మిదేళ్ల నవలామణి గుమ్మంలో నవ్వుతూ నిలబడి వుంది

'అందరికీ నమస్కారం, నా పేరు నాగేశ్వరి. ఈ వూళ్లో 'స్నేహ సాహితి' అన్న సంస్థ వుందనీ అందులో పలు రకాల రచయితలుసాహిత్యాన్ని వండుతూ వడ్డిస్తూ వున్నారనీ తెలిసి వచ్చాను. నా అదృష్టంకొద్దీ ఇక్కడ టౌనుహాల్లో' అందరి దర్శనం అయింది...'

'చాల సంతోషం. దయచేయండి'—వెంకటకవి పంచ సర్దుకుని ఆహ్వానించాడు.

నాగేశ్వరి వచ్చి కూర్చుంది.

'బహుశా మీకు తెలుసనుకుంటాను. నా నవల్సు రంగశ్రీ, భజశ్రీ, కాకాశ్రీ మొదలైన పత్రికలన్నింట్లోను ఏక కాలంలో ధారావాహికంగా వస్తున్నాయి.'

'అవునవును!' మోహనరావు మెరిసే కళ్లతో అన్నాడు. జెలసీ వలన రంగాచారి మొహం మాడిపోయింది. కృష్ణమూర్తిలో వుత్సాహం పొంగింది.

'మరో మూడు నవల్సు సినిమావాళ్ళు కొనుక్కున్నారు. మరో నాలుగు రాతలో వున్నాయి. ఇంకోమూడు పత్రికల వాళ్ళ దగ్గర రెడీగావుండి ప్రింటయి దేశంమీద పడటాన్కి సిద్ధంగా వున్నాయి.' అంది నాగేశ్వరి.

'అబ్బ!' నోరు వెళ్లబెట్టాడు మోహనరావు.

'అపర శారదాదేవి!' గొణిగాడు వెంకటకవి

'మీ అందర్నీ కలుసుకొని, భావాల్ను వడపోసుకుని స్నేహమాధురిని పంచి మిమ్మల్ని అర్థం చేసుకోవాలని ఆశపడి వచ్చాను. నాకు చాలా ఆనందంగా వుంది.'

'నిజం. నిజం!' మాకూ ఆనందంగా వుంది శ్రీమతి నాగేశ్వరీగారూ...'

'శ్రీమతి కాదు కుమారి...' అంటు నవ్వింది నాగేశ్వరి. అందరు ఆరాధన పూర్వకంగా నవ్వారు. అంతలో వాతావరణం అంతగా మారిపోయింది!

నిముషాల్లో బిస్కట్లూ, టీ వచ్చాయి. కాలం తెలీకుండానే గడిచిపోయింది. కుమారి నాగేశ్వరి చెప్పింది. తనకి కలలో సరస్వతీదేవి కనపడి చెప్పిందట. సంఘం చాలా దీనమయిన స్థితిలో వుందట. ఆ సంఘాన్నుద్ధరించటాన్కి తను నడుం కట్టుకోవాలందట 'అందుకనెకష్టపడి నవల్సు రాసేస్తున్నానండి. నా నవల్సులో అన్నీ భార్యాభర్తల సమస్యలు, కుటుంబ నియంత్రణ సమస్యలు, యువతీ యువకుల ఆంతర్యాలు, ఆదర్శాలు త్యాగాలు ఇలాటివన్నీ గుచ్చి చొప్పిస్తున్నాను. అడపా దడపా ఇంపాలా కార్లు, పెద్ద పెద్ద మేడలు దాసదాసీలు, జమీందార్లు ఇవన్నీ వుంటాయి. అబ్బ. ఎంత రాసినా ఎన్ని నవల్సు రాసినా తృప్తి లేదండి. నాకే కాదు. పాఠకులకి, పత్రికలకీ, పబ్లిషర్సుకీ ఎవరికీ తృప్తిలేదండి. సప్లయిచేస్తున్న కొద్దీ డిమాండు తెగ పెరిగిపోతూవుంది! అంటూ నీర్సంగా మొహం పెట్టింది. పెట్టి కాసేపాగి 'ఫూల్సండి' అంది.

'ఎవరు ?' అన్నాడు కృష్ణమూర్తి విచారంగా. రాత్రశ్రీ ఆత్రంగా చూసాడు.

'అబ్బ. వాళ్లేనండి. ఆ మాత్రం తెలియదూ ?' అని విసుక్కుంది నాగేశ్వరి.

కొందరిలో అప్పటికి కొత్త పతిపాదనలు చోటు చేసుకున్నాయి. మోహనరావు బయటపడ్డాడు, చివరికి.

'రెండురోజులుంటారా?' – ప్రశ్నించాడు మోహనరావు.

'వుండండి. ప్లీజ్.' – అభ్యర్థన. వెంకటకవిది.

'లేదు. లేదు. అర్జంటుగా వెళ్లిపోవాలి. మా తాతకి వంట్లో బాగోకపోతే చూసిపోదామని వచ్చాను. నేను వచ్చేసరికి ఆయన్ని మద్రాసు తీసుకుపోయారని తెల్సింది. చెప్పాగదా. నాల్గు నవల్సు రాతలో వున్నాయి. అవి త్వరగా పూర్తిచేయకపోతే చంపుకుతింటారు.'

'అదిగాదండి'

'ఏదిగాదు' తీవ్రంగా చూసింది నాగేశ్వరి. మోహనావు కొద్దిగా జంకాడు.

'రేపు పెద్దసభ జరిపి మీకు సన్మానం చెయ్యాలనుకుంటున్నాం. దయచేసి రెండు రోజులు మా కోసం...'

టైము పెన్సుగూర్చి నిష్ఠూరంగా మాట్లాడి చివరికి ఒప్పుకుంది,ఆమె.


ఆమెను హోటల్లో దించే – ఏర్పాట్లు చూడటాన్కి వెళ్లాడు మోహనరావు, ఆమె వెనుకనే.

'ఇక తదుపరి కార్యక్రమంగూర్చి ఆలోచించాలి' అన్నాడు రాత్రశ్రీ.

'ఏమిటది ?'

## యువతరం

విజయవాడ కె. బి. ఎన్. కళాశాలలో బి. ఎ. చదువుకుంటున్న వై. పి. రాధాకృష్ణరాజు విరామం దొరికినప్పుడల్లా లైబ్రరీకి వెళ్తుంటాడు. నా లెడ్జ్ కోసం తత్ సంబంధమైన ఇంగ్లీషు పుస్తకాలు చదువుతాడు.



ఈతనికి సినీ తారల్ని చూడాలని లేదు. "మన జాతీయ క్రీడ క్రికెట్" అనే ఈ విద్యార్థికి దానిగురించి పేపర్లలో చదవడమేగాని ఎక్కువగా తెలియదు. ఫుట్‌బాల్, టేబిల్ టెన్నిస్ ఆటలు ఆడతానని చెప్పాడు. అమ్మాయిల్ని ఏడిపించే అలవాటులేదు. సినిమాలు చూడడం, స్నేహితులతో కాలక్షేపం చేయటం ఈతని హాబీలు. పెద్ద చదువులు చదివి మంచి వుద్యోగం సంపాదించాలన్నదే ఈతని ముఖ్య ఆశయం.

'అదే. ఫండ్సు'. యాంత్రికంగా తల లూపారు చాలామంది.

అందరూ వుత్సాహంగా రంగంలోకి దిగారు. నిముషాలమీద కొంత డబ్బు పోగయింది. మిగలాది వూరిమీదపడి పోగు చేయటాన్కి 'బాచ్' తయారయింది.

వాళ్ళు అటువెళ్ళాక వెంకటకవి నిట్టూర్చాడు బరువుగా.

'ఏమిటి బాబు. తాపమా ?' అన్నాడు రంగాచారి.

'తాపంగాదు, నా మొహం. ఇదంతా చూస్తే నా వళ్ళు మండుతోంది.'

'ఎందుకు ?'

వెంకటకవి విషయ వివరణ చేశాడు గద్గద స్వరంతో.

ఆమధ్యన వెంకటకవి రాసిన ఒక కావ్యానికి బహుమతి వచ్చింది. ఒకసారి రంగాచారి రాసిన నవలొకటి ప్రైజు తెచ్చుకుంది. కృష్ణమూర్తి రాసిన ఒక కథ దీపావళి పోటీలో ఎన్నికయింది. ఇవన్నీ వారికి కొన్ని సంస్థలవారు ప్రదానం చేసారు.

ఆ సందర్భాలన్నింట్లోనూ నేను ఒక ప్రతిపాదన చేసాను. కాని విపరీతమయిన అపోజిషన్ ఎదురయి ఆ ప్రతిపాదనలు నీరుగారి పోయాయి, అప్పుడు. రాతశ్రీ తీవ్రంగా అడ్డుకున్నాడు. వెంకటకవి ఏం రాశాడు? పాత చింతకాయ పచ్చడీ—ఆముదమున్నూ.

రంగాచారి నవలవలన ఎవరికి ప్రయోజనం నల్లమందువంటి ఫార్ములా నవల.

## …. కనుక క్షమించండి !

కృష్ణమూర్తి రాసింది ఏం కథ? డొక్కు సెంటిమెంటలిజం. ప్చ్. ఇవన్నీ 'కాకా'లవల్ల వచ్చాయి. అంటు ఆ విమర్శలు చాలా తీవ్రంగా వచ్చాయి. మెజార్టీ అపోజిషన్ వచ్చింది, సభ్యుల్నుంచి.

'అప్పుడు అంత ఇదిగా పోరాడిన ఘనులు ఏ కారణంచేత ఇపుడు నాగేశ్వరికి సన్మానం చేస్తామని ఎగుర్తున్నారు?' రాతశ్రీకి, మోహన్రావుకి బుద్ధి వుందా అని?'

'ఈ నాగేశ్వరి నవల్సు సమాజాన్ని ఉద్ధరిస్తున్నాయా?'

'నాకు తెల్సు. అవి అన్నీ స్టీరియోటైపు. అయినా అన్నీ చలామణీ అవుతున్నాయి· అది మన ఖర్మ.'

'అవును. వాటికే డిమాండు వుంది.'

'ఏం డిమాండు? నా బొంద. ఆడది రాసింది గనుక గ్లామర్!'

'అవునయ్యా. వాళ్ళే రాస్తున్నారు. చదివేదీ వాళ్ళే. సప్లయి అండ్ డిమాండ్. ఆ ముగ్గురికీ సర్ది చెప్పటం నాకు కష్టమయింది ఇపుడు 'స్నేహసాహితి'లో మెజార్టీ వాళ్ళదే. పదవులు వాళ్ళవే. మనం వద్దని మడిగట్టుక్కూర్చున్నా వాళ్ళు ఆగరు. పోనీండి. జన ప్రవాహంతోపాటు మనమూ డెమాక్రసీ — అన్నాను.

'అయితే అంతేనంటావా?' అన్నారు కోపంగా.




'కాక మరేమిటో చెప్పండి.' అన్నానని నావయిపు చురచురా చూసి చివరికి మొహాలు చిన్నవిగా పెట్టుకుని బిక్కమొహం వేశారు వాళ్ళు.

ఆ మర్నాడు 'స్నేహసాహితి' తరఫున కుమారి నాగేశ్వరి సన్మానసభ వైభవోపేతంగా జరిగింది. చేర్మనుగారు అధ్యక్షులు. రాతశ్రీ, మోహనరావులు అంతా తమ బుజాన వేసుకుని కార్యక్రమం నడిపించారు.

పట్టుచీర, పెట్టుబడి, పూలహారం, సమర్పణా, ప్రశంసోపన్యాసాల పరంపరలమధ్య కార్యక్రమం వైభవంగా జరిగింది.

కొద్ది రోజుల్లోనే ఆ కార్యక్రమ విశేషాలు ఫోటోలు పత్రికల్లో వచ్చాయి. ఆసందర్భంలో అపుడు జరిగిన స్నేహసాహితి సమావేశంలో పెద్ద ఘర్షణే జరిగింది.

చివరికి వెంకటకవి, కృష్ణమూర్తి, రంగాచారి కళ్ళుతుడుచుకుని స్నేహసాహితి సభ్యత్వానికి రాజీనామా ఇవ్వటాన్కి సిద్ధపడ్డారు. బతిమాలి వాళ్ళని ఆ ప్రయత్నం నుంచి విరమింపచేసేటప్పటికి నాకు నీరసం వచ్చింది.

అప్పుడే పోస్టుమాను వచ్చి ఒక బరువైన కవరు మరో వుత్తరం తెచ్చి రాతశ్రీకి ఇచ్చి సంతకం పెట్టించుకుని వెళ్ళాడు. ఉత్తరం చించి చదువుకున్న రాతశ్రీ నీరసపడిపోయి దాన్ని మోహన్రావుకి అందించేడు. ఆది చదువుకొని గాభరాగా నాకు తెచ్చి చూపించాడు మోహన్రావు.


అది రిజిష్టరు నోటీసు·

కుమారి నాగేశ్వరి అన్న ప్రఖ్యాత రచయిత్రి మా 'స్నేహసాహితి'కి ఇచ్చిన పరువు నష్టం దావాకి సంబంధించిన నోటీసు. హైదరాబాదు నించి వచ్చింది.

కుమారి నాగేశ్వరి అన్న పేరుగల అసలు సిసలు ప్రఖ్యాత నవలా రచయిత్రి అయిన తను వుండగా, తన పేరు ప్రతిష్ఠల్ని వుపయోగించుకొని మరొక నాగేశ్వరి అన్న దొంగ రచయిత్రికి సన్మానంచేసి పేపర్లోవేసి తనకి మానసికమయిన, ఆర్థికపరమయిన నష్టాన్ని కలిగించినందుకుగాను, డామేజెస్ రావాలని కోరుతూ మా స్నేహసాహితి మీద వేసిన దావాకి సంబంధించిన నోటీసు అది! ఏమిటి అంటు నా దగ్గరకి వచ్చిన వెంకటకవికి అది అందించాను అది క్రమంగా అందరూ అందు

# టినోపాల్* ఇప్పుడు ఓ కొత్త పేరుతో


# రానిపాల్+



**రానిపాల్+**
నూలు దుస్తులకు




**రానిపాల్+-ఎస్**
సింథెటిక్ మరియు
మిశ్రమ దుస్తులకు




**ఉత్పాదన అదే, పనితనం అదే, కాని పేరుమాత్రం కొత్తది.**

## సర్వోత్తమ తెలుపు కోసం రానిపాల్+

**Suhrid Geigy** LIMITED

+ సుహృద్-గైగి లిమిటెడ్ వారి ట్రేడ్ మార్క్ * ఇంతకు పూర్వం సిబా-గైగి లిమిటెడ్ వారి లైసెన్సు క్రింద అమ్మబడేది.

Shilpi SGT 6A/76 tel

# వారఫలం

మహేష్

21 5 1976 శుక్రవారం మొదలు
27-5-1976 గురువారం వరకు

**మేషం:—** మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తిలో ఆదాయం బాగుంటుంది. వారంమధ్యలో చికాకులు యేర్పడతాయి. వ్యాపారంలో ఎవరినీ విశేషంగా నమ్మడం తగదు. వారం ఆఖరులో మీ కార్యక్రమాల్లో అనుకూలత లభిస్తుంది. స్త్రీలకు- కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

**వృషభం:—** అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి సాటివారిలో గౌరవం లభిస్తుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి వారం ఆఖరులో శ్రమకలుగు తుంది. వ్యతిరేకమైన వార్తలను వింటారు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. బంధువులకు చికాకులు యేర్పడతాయి

**మిధునం:—** వృత్తివ్యాపారాలు బాగుంటాయి మిత్రులకు సహాయం చేస్తారు. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. స్త్రీలకు— బంధు మిత్రులను కల్సుకొంటారు. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

**కర్కాటకం:—** మీ తాలూకు మనుషులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. సంతోషకరమైన వార్తలను వింటారు

**సింహం:—** ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. మీ ఆలోచనలు ఫలిస్తాయి. వారం మధ్యలో ప్రయాస కలుగు తుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది ఆందోళనకు గురి కాగలరు వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి.

**కన్య:—** మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. వ్యాపారంలో పాటివారి పోటీ పెరుగుతుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. వారం ఆఖరులో మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి స్త్రీలకు- ఆరోగ్య బాగుంటుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

**తుల:—** వృత్తిలో మీ ప్రయత్నాల ఫలిస్తాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. ఇతరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు. అనవసరమైన సందేహాలు కలుగు తాయి. వారం ఆఖరులో ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం:—** ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొహమాటాలు తగవు ప్రయాణాలు ఫలిస్తాయి. విద్యా వైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమకలుగు తుంది. స్త్రీలకు- ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

**ధనుస్సు:—** వ్యాపారంలో సాటివారి పోటీ తగ్గుతుంది. అనుకూలమైన వార్తలను వింటారు. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. స్త్రీలకు— బంధు మిత్రులను కల్సుకొంటారు. పుణ్యకార్యాలు చేస్తారు.

**మకరం:—** మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. ప్రయాణాలు ఫలిస్తాయి. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. స్త్రీలకు- ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

**కుంభం:—** వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది, ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. స్త్రీలకు- కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు.

**మీనం:—** మీ తాలూకు వస్తువులు పోవచ్చును. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. స్త్రీలకు- ఆరోగ్యం బాగుండదు. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

## రాలిన ముత్యాలు

.......శ్రీ సోమసుందర్.......

త్రోలేవాడు భటాచోరని తెలిసినా
కిమ్మనకుండా బరువులులాగే ఎద్దులాగ
చంద్రుడు వట్టి మట్టిదిబ్బని తెలిసినా
గ్రహణంనాడు విడుపుస్నానం చేస్తుంది,
— సంప్రదాయం!

కుని విషయాన్ని అవగతం చేసుకున్నారు. ఇంతలో రాత్రశ్రీ ఆ రెండో వుత్తరాన్ని చదువుకుని సర్క్యులేటు చేసాడు. అది నాదాకా వచ్చాక చదివాను.

...స్నేహసాహితి సభ్యులందరికీ —

వందనాలు.

మీతో నేను తమాషాకి ఆడిన చిన్న నాటకం గొప్పగా రక్తి కట్టింది. కేవలం పరి[illegible]నేలఅయిన నేను రచయిత్రిని కాను అయితే నా పేరూ నాగేశ్వరే. నేను నటిని. నాటకాల దాన్ని, ఆ మధ్యన మీ వూళ్లో ఒక కిరాయి నాటకాన్ని ఆడటాన్కి వచ్చినపుడు ఒకాయన అన్నారు. అక్కడ స్నేహసాహితి అన్న

## ....కనుక క్షమించండి!

సంస్థ వుందనీ అందులో సభ్యులు ఎప్పుడూ పిచ్చ వాదనలు పెట్టుకొని కీచులాడుకుంటూ వుంటారనీ ఒకరికొకరికి ఏ మాత్రమూ పడదనీ — తమాషా అన్పించి చూద్దామని వచ్చాను. నిజంగా అలాగే వున్నారు మీరందరూ.

ఉత్తమ సాహిత్యాన్ని సృష్టించి సమాజానికి దారి చూపించవలసిన మీరు — సాహితీ పరులు—అటువంటి పరిస్థితిలో వుండటం విచారకరం. 'స్నేహసాహితి'లో స్నేహంలేదు సాహిత్యం అవగాహనాలేదు. ఇటువంటి మీనుంచి సమాజం ఏం ఆశించాలి?! ఆచరణ లేని అపభ్రంశరాతలు ఎవరికి కావాలి? ఆలోచించండి.

అదటాల్లా వుంచితే — నా వలన మీకు చాల ఇబ్బంది కలిగివుండాలి. నన్ను క్షమించమని అడగటం కనీస ధర్మంగా తలచి ఈ వుత్తరం రాస్తున్నాను. కనుక క్షమించండి.

ఇట్లు
నాగేశ్వరి.
చిరునామా — ఇవ్వలేదు.

అది చదివి తలెత్తి చూసాను.

అందరూ నిశ్శబ్దంగా నావంకే చూస్తున్నారు-నా స్నేహసాహితీ సహచరులు.

**ప్రభుత్వోద్యోగులకు ప్రజాసేవ లక్ష్యం కావాలి :**
**ప్రజలకు క్రమశిక్షణ అలవాటు కావాలి**

## కనువిప్పు

(14వ పేజీ తరువాయి).

నెల విశాలకు. "అమ్మో!" అంటూ కూలిపోయింది విశాల. కొన్ని నిముషాలవరకూ మాటా పలుకు లేకుండా అచేతనంగా పడిపోయింది. "చస్తుందేమో!! నేను తమమీదకు వస్తుందేమో!" నని కంగారుపడిపోయి ఆసుపత్రికి తీసుకెళ్ళారు తల్లీ కొడుకులు విశాలను ఎడ్ల బండిమీద. ఆసుపత్రిలో చేర్చిన రెండురోజులకు గర్భస్రావమయ్యింది. డాక్టరు ముందు మొసలికన్నీళ్ళు కార్చింది నరసమ్మ. "అయ్యో! తల్లీ! పండంటి కొడుకును కంటావనుకుంటే ఇలా ఈ అఘాయిత్యమయ్యిందేమిటే" అని. విశాల తల్లిదండ్రులు విషయంవిని ఓ కన్నీటి బొట్టు వదిలారు. అంతకన్నా వారేం చెయ్య గలరు? పరిస్థితంతా తెలిసుండీ! పండగలకు పబ్బాలకు కోడల్ని పుట్టింటికి పంపటం ఏదో వంకతో పూర్తిగా మానేసింది నరసమ్మ! విశాల అక్కడ తనను గురించి ఎవరికేం చెప్తుందో అని ఆమె భయం! అనుమానమూను! క్రమేణా అత్తగారి ములుకుల్లాంటి మాటలు.. భర్త పెట్టే హింసలు అలవాటయిపోయాయి విశాలకు. కాలగర్భంలో మరికొన్ని నెలలు కలిసేసరికి విశాలకింకా రెండు గర్భస్రావాలు జరిగాయి. జరక్కేం చేస్తాయి? మనసునిండా పుట్టెడు దిగులు! కడుపునిండా తిండి లేదు! హృదయానికి ఈ సూటిపోట్లు, అత్తగారివల్ల! శరీరానికి దెబ్బలు... కట్టుకున్నవాడివల్ల!

ఈ దెబ్బతో మంచి అవకాశం చిక్కింది నరసమ్మకు. ఒకరోజు కోడలు ముందుండగానే కొడుకు చెవులో ఊదిందు గట్టిగానే!!

"ఒరే అబ్బాయ్!"


"ఏం? అమ్మా!"

"ఎవరికన్నా గర్భస్రావం జరిగితే — ఒకసారి జరిగేను! వరుసగా మూడు సార్లు జరగటం ... ఎక్కడన్నా విన్నావా? ఇది విడ్డూరంగా లేదూ? " వాలు కుర్చీలో వెనక్కూ ముందుకూ ఊగుతూ అంది నరసమ్మ.

"అవునే!" అన్నాడు తాన అంటే తందాన అనే సాంబమూర్తి!

"అవునే... అని నెమ్మదిగా అంటావేమిట్రా? అబ్బాయ్! గట్టిగా అనాలిగాని!! కనుక దీన్నిబట్టి తేలేదేమిటంటే ... నీ భార్య జబ్బు మనిషిరా! జబ్బు మనిషి !"

"అట్లాగంటే అమ్మా!" బుర్రమీద



"నీ పిచ్చిగాని ఒరేయ్ జబ్బు మనిషికింకా పిల్లలు పుడతారంట్రా?"

"పుట్టరంటావంటే అమ్మా?"

"పుట్టరు! పుట్టరు! పుట్టరు! నీకింకేం సందేహమక్కరలేదు! ఏదో పెద్దదాన్ని నీ బాగు కోరి వలహా చెపుతున్నాను వినుకో! ఈసారికిమాడు–నీకో సుకుమనక్రమంగా పండులాంటి పిల్లాణ్ణి కన్నాడా నరసరి! లేదా...!"

"కనదనుకో...ఏం చెయ్యాలేమరి?"

"ఏం చేయటమేమిట్రా? పిచ్చిపుల్లాయ్! దాని ఖర్మకు దాన్నొదిలి వెయ్యటమే!" నగల బడి వచ్చింది.

"అంటే వదిలిపెట్టటమే నంటే!" ఆశ్చర్యంగా అడిగాడు సాంబమూర్తి.

"కాకనెత్తి నెక్కించుకుంటావట్రా! మన వంశం అంతరించిపోదట్రా."

"అవునేవ్! అవును" వంత పాడాడు సాంబమూర్తి.

"అవునని నాకు చెపితే ఏముందిరా? అదుగో దెయ్యంలా నిల్చుందే! అక్కడ! పో అడుగు! ఆవిడకు చెప్పు స్పష్టంగా!"

కీలుబొమ్మలాంటి కొడుకు గాజు బొమ్మలాంటి కోడలుతో చెప్పాడలాగే.

"అసండి ఈ దారుణం! నాదేం తప్పుందని నన్నన్యాయంగా వదిలిపెడతారు? నా అంగీకారం లేకుండా విడాకులెలా ఇస్తారు? ద్వితీయ వివాహమెలా చేసుకుంటారు?" అని ఎలుగెత్తి అరవాలనిపించింది విశాలకు. కాని అది అరణ్యరోదనమే అవుతుందని ఆమెకు తెలిసి కిక్కురుమనకుండా ఊరుకుంది!

కొట్టినా... విశాలంటే శాంబమూర్తి హృదయపు మారుమూలల్లో ఎక్కడో రవ్వంత ప్రేమ అభిమానం లేకపోలేదు. అవిగూడా ఏ అమావాస్యకో పౌర్ణమికో బయటికొస్తాయి. తల్లి మాటలు వాటికి బాకుల్లా అడ్డుపడకపోలేమ్మాత్రం... అవి కాసేపు నిద్రిస్తాయి... గెలుస్తాయి.

అలాంటి ఓ శుభ సందర్భంలో వరసమ్మ రిజిస్ట్రేషన్ పనులమీద వెళ్ళినప్పుడు భార్యను ఓ లేడీడాక్టరు దగ్గరకు తీసుకెళ్ళాడు "అసలు సంతానం కలుగుతుందా ... అమెకు... లేదా?" తెలుసుకోవాలని అతని తహ తహ! ఆడాక్టరు విశాలను పరీక్షించి స్త్రీగా సంతానోత్పత్తి కలగటానికి అమెకెలాంటి లోటూ లేదని.. మానసికమైన ఆందోళన లేకుండా

# క ను వి ప్పు

ఉండాలని... శారీరకమైన అధిక శ్రమవల్ల శరీరం అదరకుండా చూసుకోవాలని మంచి పుష్టికరమైన ఆహారం తీసుకోవాలని సలహాయిచ్చి ఏవో కొన్నిమందులు... టానిక్కులు రాసిచ్చింది.

"తనొచ్చేసరికి కొంపంతా గుండం చేయించింది కోడలు ముండ!" అంటూ నానా తిట్లు తిట్టింది నరసమ్మ అసలు విషయం తెలుసుకుని. "తననెక్కడ దులిపి పారేస్తుందో...!" అనుకున్న సాంబమూర్తి పిల్లిలా ఊరుకున్నాడు. అంతేగాకుండా తనూ ఇంకో రెండందించాడు తల్లికి విశాల కళ్ళల్లో నీళ్ళు తెప్పించుకోవటం మినహా ఏమీ చెయ్యలేక పోయింది. అక్కడ నిలవలేక దొడ్లోకి వెళ్ళిపోయింది కళ్ళు ఒత్తుకుంటూ.

* * *

దినదిన గండం నూరేళ్ళాయుష్షులా ... నెలనెలా ఆందోళన కలిగిస్తూ ... విశాలకు గర్భం నిలిచింది. దీనికో చిన్న రహస్యం లేక పోలేదు. రోజూ చచ్చేవాడికి ఎవడేడుస్తాడన్నట్లుగా ... రోజూ తిట్టే తిట్లకు ... తరచుగా కొట్టే దెబ్బలకు బాధపడినందువల్ల ప్రయోజన మేముందనుకున్న విశాల మానసికంగా మొండికెత్తింది. బాధే సౌఖ్యమనే భావన పెంపొందించుకుంది. సుఖదుఃఖాలకు అతీతంగా ఉండేసరికి గర్భచలనం గమ్మత్తుగా నివారింపబడింది.

ఓ శుభముహూర్తాన నరసమ్మ మొహం మీద పేడనీళ్ళు కొట్టినట్లుగా పండంటి కొడుకును కన్నది విశాల! తన రూపును పుణికి పుచ్చుకున్నట్లు పుట్టిన కొడుకును చూసి మురిసిపోయింది! కోడలంటే ఎంత రాకాసిలా ప్రవర్తించినా మనమణ్ణెత్తుకుని మాత్రం ముద్దు చేసింది నరసమ్మ. సాంబమూర్తికూడా పుత్రోత్సాహాన్ని ప్రకటించాడు.

పురిటిమంచం మీదుండగాగూడా సాధించటం మానలేదు నరసమ్మ! "నడికట్టు సరిగ్గా వేసుకుచావలే" దనో... "కుంకుడికాముదం సరిగ్గా పట్టవు వళ్ళు పొగరా!" అనో ... ఇలా.

రోజులొక్కలా ఉండవేమో ఎవరికైనా?! అలా ఉంటే విధి వైచిత్రికి అర్థమేముంటుంది అసలు ?!

( ఇంకా ఉంది )

## కిరణాలు

విజయవాడలోని యువకళాకారుల సమితి ఒకటి "స్నేహదీపిక" పేరిట కార్డులపై కవితల పోటీ నిర్వహించి అందులో ఎన్నికైన కొత్త యువక రచయితల కవితల నన్నింటినీ కిరణాలు అనే పేర సుమారొక ఎనభైదాకా వున్న సంకలనాన్ని త్రిగుణ్ వేసిన రంగుల ముఖచిత్రంతో వెలువరించింది. వెల రెండురూపాయలు రూపకల్పన కూరపాటి శంకరరావు చొక్కాపు వెంకటరమణ ప్రతులకు స్నేహదీపిక నండూరి వారి వీధి, విజయవాడ 520001

## రాగధార

ప్రముఖ రచయిత విమలా రామంగార్ల రచన "రాగధార" ఆంధ్ర సచిత్రవార పత్రికలో సీరియల్‌గా లోగడ వెలువడినది ఇప్పుడు నవలగా నవయుగా బుక్ సెంటర్ విజయవాడ వారు వెలువరించారు. 284 పేజీల యీ నవల వెల : రు. 10 లు ప్రతులకు పై ప్రచురణ సంస్థ వారికి వ్రాయవచ్చును.

## నన్నిలా వుండనియ్యండి

కవితా సంపుట రచన : శ్రీ ఎదిరె చెన్న కేశవులు 80 పేజీలు, వెల 3 రూపాయలు ప్రతులకు: శ్రీ సాయి పబ్లికేషన్స్, 4-2-739 రామ్‌కోట్, హైదరాబాదు.

## సిరిచుక్క మొగ్గ

శ్రీ తాడి వెంకటకృష్ణారావు రచనలలో బాలగేయాలను కూర్చివేసిన యీ సంపుటంవెల: నాలుగు రూపాయలు 60 గేయాలున్నాయి డాక్టరు సి. నారె, శ్రీయుతులు భీమన్నగారు ముందు మాటలున్నాయి. మంచి గెటప్ ప్రతులకు శశిశ్రీ పబ్లికేషన్స్ హుమాయూన్‌నగర్, హైదరాబాద్ 28.

# అవీ ఇవీ అన్నీ

## భవబంధాలు

208 పుటలు గల యీ నవలను ప్రముఖ రచయిత్రి శ్రీమతి యార్లగడ్డ సరోజినీదేవి రచించారు. బాలిముఖ చిత్రంతో వెలువడ్డ యీ నవల వెల రూ 6-50 ప్రతులకు నవయుగ బుక్ సెంటర్ ఏలూరురోడ్డు విజయవాడ-2

## మగువ మనసు

నవల రచన : శ్రీ ధనికొండ హనుమంతరావు, ప్రచురణ : ఎం. శేషాచలం అండ్ కంపెనీ, మచిలీపట్నం, సికింద్రాబాద్, మదరాసు. 320 పేజీలు, వెల 10 రూపాయలు, ప్రతులకు : ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాద్.

వూహించనిఒకే ఒక్క సంఘటన జీవితగమ్యాన్నే మార్చివేస్తుంది. తన సర్వస్వాన్ని ధారపోసి రాజారావుని పైకి తీసుకొనివచ్చిన అతనితల్లి, రచయితగా అతని స్థాయిని పెంచడానికి దోహదం చేసిన ప్రియబాంధవి లలిత అతనికి అందని దూరాలకి వెళ్ళిపోయినా అతని సంస్కారంపై వారి ప్రభావం చెక్కు చెదరదు. మగువ మనసుని అర్థం చేసుకోవడం ఎంత కష్టసాధ్యమో ఈ నవలలో రచయిత అద్భుతంగా చిత్రించారు. ఇంతకు పూర్వమే నాలుగుసార్లు ముద్రితమై పాఠకలోకాన్ని ఆకట్టుకున్న ఈ నవలకిది అయిదవ ముద్రణ. (ఎం.ఆర్.)

## ఆంధ్ర హోమియో రిపోర్టర్

ఇంగ్లీషు, తెలుగు, భాషలలో వెలువడే హోమియో వైద్య మాసపత్రిక ప్రారంభోత్సవ సంచిక సంపాదకుడు : డాక్టర్ పి. ఎస్. ఎస్ మూర్తి 60 పేజీలు, వెల రూపాయి సంవత్సర చందా 10 రూపాయలు. వివరాలకు : సర్క్యులేషన్ మానేజర్, ఆంధ్ర హోమియో రిపోర్టర్, 2 1 564-1-1, న్యాయనల్లకుంట, హైదరాబాద్





'సొగ్గాడు' శతదినోత్సవ సభలో కుమారి వాణిశ్రీద్వారా ఎన్.వి.కె.ఆర్. పబ్లిసిటీస్ తరఫున షీల్డు తీసుకొంటున్న శ్రీ నిమ్మగడ్డ రామప్రసాద్.

# ఇప్పుడు! చురుకైన జీవనంకోసం· శక్తినిచ్చే 'ఇంధనాన్ని' సేవించండి.




# బూస్ట్

## మాల్ట్ చాకొలెట మిల్క్ డ్రింకు

మీ కార్యక్రమాన్ని ప్రతి రోజు ఉత్సాహంగా ప్రారంభించడంకోసం మీకు కూడా, రైలు మాదిరిగా, ఇంధనం కావాలి. శక్తినిచ్చే ఇంధనం మిమ్మల్ని రోజంతా చురుకుగా వుంచి, ఎక్కువ పనులు చేసేటట్లు చేస్తుంది. అందుచేతనే ప్రతి ఉదయం మీకు బూస్ట్ కావాలి. ముఖ్యంగా చదివేందుకూ, ఆటలకూ అదనపు శక్తిని వినియోగించే మీ పిల్లలకి కావాలి. వారికి బూస్ట్ ఇస్తుంది. ఇది కొత్త మాల్ట్ చాకొలెట మిల్క్ డ్రింకు. పౌష్టికాహారం గురించి సంపూర్ణంగా తెలిసిన 'హార్లిక్స్' ఉత్పత్తిదారులు తయారు చేసినది. బూస్ట్‌ని పూర్తి మీగడ పాలు, గోధుమ, బార్లీ మాల్ట్, కోకోలతో తయారు చేసారు. ఇందులో సహజమైన విటమిన్లు, ఖనిజాలు వున్నాయి.

> బూస్ట్‌లో, ఇటువంటి మరే ఇతర చాకొలెట్ డ్రింకులోను లేనంత ఎక్కువగా పాలు వున్నాయి. బూస్ట్‌లో మరింత ఎక్కువగా పాలు వున్నాయంటే, మీ పిల్లలు పెరగడానికి మరింతగా పోషక పదార్థాలు, మరింతగా మాంసకృత్తులూ లభిస్తాయన్నమాట. బూస్ట్‌లో ఎక్కువగా పాలు వుండటంవల్ల ఎక్కువగా మీగడగా వుంటుంది. మీకు ఆ రుచి తెలుస్తుంది.

అంతేకాదు, బూస్ట్‌కి, మీ కుటుంబమంతా కూడా ఎంతో ఇష్టపడే మాల్ట్ చాకొలెట రుచి, సువాసన వున్నాయి. మీ రోజుని ప్రారంభించేందుకు ఇది ఆదర్శప్రాయమైన మార్గం — ప్రతి రోజూ.

రెండు సైజులలో లభిస్తుంది.

## 'హార్లిక్స్' ఉత్పత్తిదారులనుండి.

B-4133-Tel.


యువతి లాగే ఉండాలని
అభిలాషపడే యువతికి
చీరలు
DCM
TEXTILES
రుబియా మరియు ఫుల్ వాయిల్ చీరలు
ACIL-DCM-8-TEL